RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :120 శుక్రవారం , ఆగస్టు 15, 2025, పేజీలు -20 వెల :5/-

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి

సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఆగస్టు14: వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

- మిగతా2లో

## మూసీ వంతెనల నిర్మాణంలో నిర్లక్ష్యం




కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటీఆర్

హైదరాబాద్,ఆగస్టు14:

మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఎండగట్టారు.

- మిగతా2లో

## బేగంబజార్‌లో కుప్పకూలిన పురాతన భవనం




హైదరాబాద్,ఆగస్టు14:

హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ పురాతన భవనం కుప్పకూలింది. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొందని, దాన్ని కూల్చేయాలని గతంలోనే జీహెచ్ఎంసీ అధికారులు ఆ భవనం యజమానికి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు. బేగంబజార్‌లో ఇలాంటి పురాతన భవనాల్లోనే వ్యాపారులు ఇప్పటికీ దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండటంతో శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివాటిపై బల్దియా అధికారులు కేవలం నోటీ-సులు ఇచ్చి వదిలేయడమే కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ట్రంప్ సుంకాలకు కారణాలు అనేకం

-విశ్లేషకుల లోతైన అంచనా-

-కేవలం రష్యాతో చమురు బేరం మాత్రే కాదు-

2లో

## ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

-ఆధారాలు ఉంటే అఫిడవిట్ ద్వారా తెలియ చేయాలి-

-రాహుల్ విమర్శలకు ఇసి మరోమారు ఘాటు జవాబు-

2లో

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

-అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన-

-కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ -



## ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి

మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి

19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి

బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

న్యూఢిల్లీ,ఆగస్టు14

ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది.

- మిగతా2లో



## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు

పోలీస్ శాఖ,టూరిజంల మధ్య సమన్వయ సమావేశంలో డిజిపి

హైదరాబాద్,ఆగస్టు14:

తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు- రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ..

2లో

## గిరిజన రైతులకు మద్దతుగా నిలిస్తే అరెస్టులా

ఆర్ఎస్ ప్రవీణ్ తదితరుల అరెస్టుపై మండిపడ్డ కెటీఆర్



హైదరాబాద్,ఆగస్టు14:

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ.. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గరలోనే ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జోస్యం చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సహా ఇతర నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి..

- మిగతా2లో

## ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్

-రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా

-అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు

-అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు




హైదరాబాద్,ఆగస్టు14:

దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె-న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని..

- మిగతా2లో



## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38మంది మృత్యువాత

-భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు

-సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు

శ్రీనగర్,ఆగస్టు14:

జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ- గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటున్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదలతో 38 మంది మరణించారు.

- మిగతా2లో

## పెద్దమ్మ గుడి కూల్చివేతపై విచారణ

అమ్మవారి విగ్రహం భద్రపర్చండి

కూల్చివేత వివరాలు తెలపాలన్న హైకోర్టు

హైదరాబాద్,ఆగస్టు14:



బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా వేసింది. పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన న్యాయస్థానం విగ్రహాన్ని భద్రపరిచి.. కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు. ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

-మొదటిపేజీ తరువాయి

సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# మూసీ వంతెనల నిర్మాణంలో నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

మూసీ నదిపై వంతెనల నిర్మాణం హైదరాబాద్ వాసుల చిరకాల కల అన్నారు. ఆ కలను నిజం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 545 కోట్లు- మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించిందని కేటీఆర్ గుర్తు చేశారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం ద్వారా హైదరాబాద్ వాసుల రాకపోకలను సులభతరం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం జనవరి 2022లో రూ. 545 కోట్లతో 15 వంతెనల నిర్మాణానికి మంజూరు చేసింది. ఈ వంతెనల పొడవు సుమారు 150-200 మీటర్లు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. మూసీ నదిపై ఒక్క వంతెన కూడా ఇంకా పూర్తి కాలేదు. నిర్లక్ష్యం, అసమర్థత, చేతగానితనం.. ఇవన్నీ కాంగ్రెస్ పాలనకు నిదర్శనంగా మారాయి. ఇది పనికిమాలిన ప్రభుత్వం, పనికిమాలిన పాలన అని కేటీఆర్ విమర్శించారు.

# గిరిజన రైతులకుమద్దతుగా నిలిస్తే అరెస్టులా

-మొదటిపేజీ తరువాయి

వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమని కేటీఆర్ అభివర్ణించారు. పోడు రైతులను వేధించడం ఆపి.. వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

# కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38మంది మృత్యువాత

-మొదటిపేజీ తరువాయి

75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

# ట్రంప్ సుంకాలకు కారణాలు అనేకం

న్యూఢిల్లీ,ఆగస్ట్14: ట్రంప్ భారీ సుంకాల విధింపు వెనక అనేకానేక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. కేవలం రష్యా (నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపారనడానికి లేదంటున్నారు. ఇదొకకారణం మాత్రమేనని, అలాంటివి ఎన్నో ఇప్పుడు ఆన ముందుకేసుకుని ఉన్నారని అంటున్నారు. ట్రంప్ సుంకాల విధింపుపై భారత మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్- పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణలో ఎవరి ప్రమేయం లేదని న్యూఢిల్లీ పేర్కొనడంతోనే సుంకాలు విధించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో ట్రంప్ పదేపదే పెద్దన్న పాత్ర పోషించినట్లు ప్రకటించుకున్నారు. అయితే భారత్ దీనిని ఖండించింది. ఇది కూడా ట్రంప్ ఆగ్రహానికి కారణంగా ఆయన చూపాలరు. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపడానికి ప్రధానంగా రెండు కారణాలు కన్పిస్తున్నాయని తెలిపారు. బ్రిక్స్ కూటమిలో భారత్ కూడా సభ్యదేశంగా ఉంది. ఈ కూటమి అమెరికాకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు- డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని సృష్టించాలనే లక్ష్యంతో ఉందని ఆయన భావిస్తున్నారు. ఇది ఆయనకు నచ్చని అంశం. మరొకటి.. ఉద్రిక్తతల తర్వాత భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఇది తానే చేశానని ట్రంప్ పదే పదే ప్రచారం చేసుకున్నారు. అయితే, కాల్పుల విరమణ చర్చల్లో మూడో దేశ ప్రమేయం లేదని భారత్ వాదిస్తోంది. దీనిపై ట్రంప్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. పాక్ ట్రంప్ ప్రమేయాన్ని గుర్తించడంతో పాటు-.. నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ ప్రతిపాదనలు కూడా చేసింది. అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో భారత వైఖరిని కూడా పలువురు ప్రశంసించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై అమెరికా ఒత్తిళ్లకు లొంగకపోవడం సరైన చర్యేనని అంటున్నారు. ఇకపోతే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచారు. ఆ 25 శాతం అదనపు టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ గడువుకు ముందే యూఎస్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని న్యూఢిల్లీ చర్చలు జరుపుతోంది. అయితే ఇవేవీ నిలవవని, ఇది అమెరికాకు కూడా నష్టం కలిగించేదే అని అంటున్నారు.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

నాగపూర్,ఆగస్ట్14:

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పూర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

న్యూఢిల్లీ,ఆగస్ట్14:

దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి-ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు- చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుటేజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

-మొదటిపేజీ తరువాయి

ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

# టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

-మొదటిపేజీ తరువాయి

తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు- పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు- తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ -2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

# ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

-మొదటిపేజీ తరువాయి

బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు.బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

-జాతీయ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు సరైన సమయంలో, యూరియా అందుబాటులో లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో, గూడూరు మండల బిజెపి ప్రతినిధుల బృందం జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్



పార్టీ, అధికారుల నిర్లక్ష్యం వల్లనే, రైతులకు సరైన సమయం లో యూరియా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, పంట దిగుబడిరాదనే ఆవేదనలో రైతులు ఉన్నారని అన్నారు. గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్ లో యూరియా లేక రైతులు హరిగోసలు పడుతున్నారని, అయినా ప్రభుత్వం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కనీసం పట్టించుకోకుండా దున్నపోతు మీద వర్షం పడినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జాతీయ ఎస్టి కమిషన్ రైతుల పక్షాన నిలబడి, సంబంధిత అధికారులతో మాట్లాడి రైతు సమస్యలను తక్షణమే పరిష్కరించాని జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మాజీ మండల అధ్యక్షుడు, గూడూరు మాజీ సర్పంచ్ మోతిలాల్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బద్రు నాయక్, పడాల నాగరాజు, దేవేందర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో మండలం లోని గ్రామాల "జలదిగ్బంధం"

-వందల ఎకరాల పంట "నీటి" పాలు

వాంకిడి. ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):-

నైరుతి ఋతుపవనాల ప్రభావంతో వాంకిడి మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి.

మంగళవారం రాత్రి 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకు 12 గంటలు నిరంతరంగా కురిసిన వర్షానికి మండలం లోని చాలా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మండలంలో నేటికి చాలా గ్రామాల్లో మట్టి రోడ్లు ఉండటం తో మొత్తం బురద మయంగా మారాయి. తక్కువ స్థాయి వంతెనల పై నుంచి వరద నీళ్ళు వెళ్ళడంతో గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయి పూర్తిగా జన జీవనం స్తంభించింది. నార్లాపూర్ , నవేధరి , బంబార గణేష్ పూర్ చెరువులలో భారీగా వరద నీరు చేరడంతో చెరువులు నిండు కుండలుగ మారి మత్తడి





దుంకుతున్నాయి. చెరువులకు అనుసంధంగా ఉన్నా వాగులు, వంకలు, కాలువలు ఒర్రెలు చిక్కి వాగు ప్రమాద స్థాయిలో ఉప్పొంగడంతో వాటికి ఆనుకొని ఉన్నా చేన్లు, పంట పొలాలు నీట మునిగాయి. దాంతో మండల రైతుల వరి,పత్తి కంది,పెసర పంట మొక్కలు ధ్వంసమయ్యాయి అని రైతులు కన్నీరుమున్నీరయ్యారు. తమను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అదే విధంగా మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్, కె.బి.నగర్ కొత్త బస్టాండ్ సమీపంలో ఇండ్లలో నీరు చేరి కాలనీవాసులు ఇబ్బంది పడ్డారు. దాంతో సమాచారం తెలుసుకున్నా మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ అక్కడ చేరుకొని ,తన స్వంత పైకం తో కాలనీలో నిలువ ఉన్నా వరద నీటిని జే.సి.బి. సహాయం తో తొలగించారు. ఈ నెల 15 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో మండల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని మండలం లోని గ్రామాల్లో ఏమైనా ప్రాణ,ఆస్థి,పంట నష్టం సంభవిస్తే మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది కి తెలియజేయాలని మండల తహాశీల్దార్ డి.కవిత సూచించారు.

# చల్ల నారాయణరెడ్డి కి సన్మానం

-కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ గా ఎన్నికైన చల్ల నారాయణ రెడ్డిని, కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎన్నో ఏళ్ళుగా పార్టీ నమ్ముకొని కార్యకర్తలను కాపాడుకుంటూ, వారికి మనోధైర్యం కల్పిస్తూ.. పార్టీ జెండాను మోసిన కష్టపడ్డ కార్యకర్తకు ఒక గుర్తింపుగా ఉన్నతమైన పదవిని ఇచ్చి, ప్రజలకు నిరంతరం సేవ చేసే అవకాశాన్ని కల్పించిన, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క లకు, కోనాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కర్ర జనార్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కె. బిక్షపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లం ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బోయినేని ప్రశాంత్ రెడ్డి. పబ్బతి సాంబా రెడ్డి, సుభాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, సంతోష్, ఉపేందర్, మల్లయ్య, ఆడేల్లి రాజు, నరసింహ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన హనుమాన్ నగర్ వాసులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 14 :-

బోథ్ మండలం కు నూతనంగా వచ్చిన ఎస్సై శ్రీ సాయిని హనుమన్ నగర్ వాసులు గురువారం మర్యాదపూర్వక కలిసి శాలువ తో సన్మానించారు అనంతరం హనుమాన్ నగర్ వాసులు ఎస్సై శ్రీ సాయి తో మాట్లాడుతూ హనుమాన్ నగర్ కి ఒకసారి రావాలి అని




అలాగే త్వరలో హనుమాన్ నగర్ లో పర్యావరణ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడతాం అని కార్యక్రమము కు ముఖ్య అతిథిగా రావాలని ఎస్సై శ్రీ సాయికి తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో హనుమాన్ నగర్ యూత్ అధ్యక్షులు గజ్జు నాయక్ మరియు గ్రామ వాసులు చౌహాన్ ఉద్దల్ సింగ్ ఉన్నారు. మరియు వారితోపాటు మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ పాల్గొన్నారు

# సర్వేజనా సుఖినోభవంతు

-ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

-వేముల మహేందర్ గౌడ్

తెలంగాణ పత్రిక జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి):



జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటికి రావాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ప్రజలు ఎవ్వరు కూడా ఇనుప కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దని, వాగులు, వంకలు, చెరువులు, కుంటల వద్దకు అనవసరంగా సరదాల కోసం వెళ్లవద్దని, పాడుబడ్డ భవనాలు, శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదన్నారు. తెగిపడ్డ విద్యుత్ తీగలను గమనించినట్లయితే అధికారులకు వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలన్నారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఏం జరిగినా వెంటనే చర్యలు తీసుకొని ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి, సహాయ కార్యదర్శుల ఎన్నిక



వేములవాడ, ఆగస్టు, 14,తెలంగాణ పత్రిక.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం స్థాయి నూతన కార్యదర్శి, సహాయ కార్యదర్శుల ఎన్నిక బుధవారం రోజున స్థానిక పద్మశాలి సంఘంలో ఏర్పాటు చేశారు. వేములవాడ యూనియన్ అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. నూతన కార్యదర్శిగా నందగిరి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులుగా నిమ్మశెట్టి రాజు, మోటం సంజీవ్ లను సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కరుణాకర్ నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం ఎల్లవేళలా కష్టపడతామని, యూనియన్ కోసం అహర్నిశలు పాటుపడతామని తెలిపారు. అనంతరం అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ గతంలో కార్యదర్శి సహాయ కార్యదర్శి స్థానాలు ఖాళీగా ఉన్నందున వారి స్థానంలో ఈ ముగ్గురిని సభ్యుల ఎన్నిక సభ్యుల ఆమోదంతో ఎన్నుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బొప్ప బిక్షపతి, కొప్పుల ప్రసాద్, ఉపాధ్యక్షులు కవ్వల సురేందర్, అవధూత శ్రీధర్, ఏం ఏ రఫీ, సయ్యద్ షబ్బీర్, గొల్లపల్లి వేణు, కళ్యాడపు వెంకటమల్లు, షాహిద్, చిర్రం ప్రసాద్, ఎగుమంటి మూర్తి రెడ్డి, లాల చంద్రశేఖర్, కొమురవెల్లి మునిష్, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణం నిలిపి వేయాలని జీవన్ రెడ్డికి వినతి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 14

జగిత్యాల పట్టణంలోని 7 వ వార్డు లో ఇళ్ల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని,రేడియేషన్ ప్రభావంతో ఆరోగ్యం దెబ్బ తింటుందని,సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేసేలా కృషి చేయాలని కోరుతూ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి స్థానికులు వినతిపత్రం అందజేశారు.ట్రాయ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని జీవన్ రెడ్డి కి విన్నవించుకున్నారు. సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి ట్రాయ్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసే సెల్ టవర్ నిర్మాణం నిలిపి వేసేలా అధికారులకు లేఖ రాస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సెల్ టవర్ నిర్మాణం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేద హైస్కూల్ లో జాతీయ జెండాలు పంపిణి

-బిజెపి మండల అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 14.

కేంద్ర ప్రభుత్వం జాతీయ సమైక్యతను చాటి చెప్పేందుకు గాను ఏర్పాటు చేసిన హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. బిజెపి మండల అధ్యక్షులు ఎముల నవీన్ ఆధ్వర్యంలో కోటగిరి మండల కేంద్రంలో జాతీయ జెండాల పంపిణి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవేద హైస్కూల్లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు కులాలకు మతాలకు అతీతంగా స్వాతంత్ర దినోత్సవం రోజు ఇంటిపైన జాతీయ జెండాలను ఎగురవేయాలని ఆయన సూచించారు. జాతీయ సమైక్యత చాటేందుకు ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. దేశంలో జీవిస్తున్న ప్రతి వ్యక్తి జాతీయ భావాన్ని కలిగి ఉండాలని జాతీయ జెండా పట్ల దేశం పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని ఆయన సూచించారు. కోటగిరి మండలంలో ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను స్వచ్ఛందంగా ఎగురవేయాలని ఆయన కోరారు. జాతీయ జెండా ఎగురవేసి భారత దేశ ఐక్యతను సమైక్యత భావాన్ని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవేద హై స్కూల్ డైరెక్టర్ తెల్ల రవికుమార్ కరస్పాండెంట్ తెల్ల అక్షర ఉపాధ్యాయులు సాయినాథ్ సాయి పవన్ రేష్మ బేగం చంద్రకళ సంగీత నందిని సునీత సురేఖ సుప్రియ గంగాసాగరి రమ్య నిషిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

-మేజర్ గూడూరు మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో గత 50 సంవత్సరాలుగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతి నిరుపేద కుటుంబానికి చెందిన, . మహిబి, ఆమె కూతురు సుల్తానా బేగం లు వీరిరువులు వితంతువులు. వీరు నివసిస్తున్నా పూరిగుడిసె గోడ అకాల వర్షం కారణంగా కూలి పోయి, మరి కొన్ని రోజులలో పూర్తి గా కూలిపోయే ప్రమాదం ఉందని తెలుసుకొని,ఆ మహిళల పూరి గుడిసె దగ్గరకు వెళ్ళి పరిశీలించి, సంబందిత మండల అధికారులకు సమాచారం అందించి, ఆదుకోవాలని తెలియజేస్తూ... అనంతరం వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కొరకు కృషి చేస్తానని భరోసా కల్పిస్తున్నా, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వారితో పాటు మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, బండారి యుగంధర్, గొడుగు మునేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి 15,16 తేదీల్లో మాంసం దుకాణాలు బందు చేయాలి

సంగారెడ్డి ఆగస్టు 14 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.



సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఆగస్టు 15 న స్వతంత్ర దినోత్సవం సందర్భంగా, 16వ తేదీన శ్రీ కృష్ణాష్టమి పండుగలను పురస్కరించుకొని, సంగారెడ్డి పట్టణంలో మాంసం దుకాణాలను మూసివేయాలని సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించి దుకాణాలు తెరిచి ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దుకాణం దారుడైన రాత్రి పూట గాని దొంగ చాటున గాని అమ్మినట్లయితే వారికి దుకాణ లైసెన్స్ రద్దుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ఆదేశాలు బుధవారం పై అధికారుల నుండి విడుదల అయ్యాయని ఆయన తెలిపారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ సంతోషంగా గడపాలని అలాగే కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని అందరూ సంతోషంగా గడపాలని కమిషనర్ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

-గన్య చక్రుతంగా డీలర్ చీకటి కవిత కిరణ్ ల ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, గుండెంగ గ్రామం, గన్య సక్రుతండ గ్రామపంచాయతీ బుచ్చన తండలో, డీలర్ చీకటి కవిత కిరణ్ ల ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠత్మాకంగా చేపట్టిన అర్హులైన లబ్దిదారులకు, రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు అతిసామాన్య ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని గ్రామ పెద్దలు, తండ ఆడపడుచులు ఆనందం వ్యక్త చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ లకు, నిరుపేద కుటుంబాలకు ఇంత మంచి పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తేజవత్ గోర్య, బాల్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ బాలు నాయక్, గుండెంగ గ్రామ ప్రధాన కార్యదర్శి కందిక దామోదర్, సహాయక కార్యదర్శి దారావత్ రవి, సీనియర్ నాయకులు కందిక కృష్ణ , కందిక సురేష్, దారావత్ బిచ్చా , బోడ పూల్, బోడ నంద నాయక్, ఎండీ. రబ్బానీ, మోతిలాల్, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నమో మిషన్ వందే గోమాతరం సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీరామోజు సుమన్ కుమార్ నియామకం





NAMO MISSION VANDE GAUMATHRAM

APPOINTMENT LETTER

Dear Mr. Sriramoju Suman Kumar,

కరీంనగర్ టౌన్, రాపాక శంకర్, ఆగస్టు14(తెలంగాణ పత్రిక )

ఢిల్లీలో ప్రతిష్టాత్మకమైన నమో మిషన్ వందే గోమాతరం సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కరీంనగర్ కు చెందిన శ్రీరామోజు సుమన్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ అధ్యక్షులు వీర మద్విరాజ్ ఆచారి సిపెల్లీ బుధవారం నియామక పత్రం అందించి అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తమ సంస్థ ఢిల్లీ కేంద్రంగా విశేష సేవలు అందిస్తున్నదని అన్నారు. రామోజు సుమన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను ఇచ్చినందుకు సంతోషంగా ఉందని సంస్థ అభివృద్ధికి ,గోశాలల అభ్యున్నతికి కృషి చేస్తానని ప్రకటించారు.

## పేదల నాయకుడు జిపిఎం.స్వామి

-జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్14తెలంగాణ పత్రిక :



అట్టడుగు బడుగు బలహీన వర్గాల కోసం ఆహర్నిశలు కృషిచేసిన గొప్ప నాయకుడు జిపిఎం.స్వామి అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.జిపిఎం.స్వామి 42 వ వర్ధంతి కార్యక్రమం పురస్కరించుకుని బోయిన్ పల్లి ఒకటవ వార్డు చిన్నతోకట్ట సంజీవయ్య నగర్ లో ఆయన విగ్రహానికి జంపన ప్రతాప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ సంజీవయ్య నగర్ బస్తీ ఆయన వల్లే ఏర్పడిందని, బస్తీ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే వారని,బస్తీ వాసులు అతను చేసిన సేవలు గుర్తు చేసుకోవడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్,డి.ఎం.అశోక్ కుమార్,యాదవ రావు,హరి కృష్ణ, అచ్చయ్య,రవీందర్,వెంకటేష్,వరప్రసాద్, సాయిబాబా యాదవ్,బండి శ్రీనివాస్,కరణ్ సింగ్,టెంట్ రాజు, యాదగిరి తో పాటు బస్తీ వాసులు పాల్గొన్నారు..

## తిరంగా ర్యాలీ నిర్వహించిన భిక్నూర్ మండల బీజేపీ శాఖ



భిక్నూర్ టౌన్, ఆగస్ట్ 14 (తెలంగాణ పత్రిక)

భిక్కనూర్ మండల కేంద్ర0 లో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం, భిక్కనూర్ మండలంలోని ప్రతి గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరవేసి భారత దేశ ఐక్యతను చాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్ పొన్నాల రంజిత్ జిల్లా కార్యదర్శి బసవ రెడ్డి యాదగిరి గౌడ్ శ్రీనివాస్ రెడ్డి పిట్ల రాజయ్య విలాస్ రెడ్డి నర్సారెడ్డి మహేందర్ రెడ్డి అనిల్ గ్రామ అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 16వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు 5000 మంది భక్తులకు అనుమతితో జరిపించాలి

సంగారెడ్డి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..

ఈనెల 16వ తేదీన సంగారెడ్డి పట్టణంలోని గణేష్ నగర్ కాలనీలోని శ్రీకృష్ణ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, మరియు గౌరవ అధ్యక్షులు మిరియాల పాండురంగం తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుగుతాయని, సుమారు 5 000 మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడం మూలంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధ్యక్షులు ఆలయ కమిటీ గౌరవ



అధ్యక్షులు కూడా తెలపడం జరిగినది. ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంది ఎక్కువ రావడం మూలంగా ఏర్పాట్లు బాగుండాలని అలాంటప్పుడు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో శ్రీకృష్ణ



దేవాలయం అతిపెద్దది కనుక అందరూ అక్కడికే వస్తారని నమ్మకంతో ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# పుట్టిన రోజుకు గుర్తుగా మొక్కను నాటిన విద్యార్థి

-పిల్లలకు ప్రకృతిపై పాఠశాల అవగాహన కల్పించడం

-ప్రాథమిక దశ నుంచి మొక్కలపై మక్కువ చూపేలా ప్రోత్సహించడం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 14 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామానికి చెందిన షేక్ అలీ రిజ్వాన దంపతుల పెద్ద కుమారుడు ఆశిక్ అలీ బోథ్ పట్టణ సమీపాన గల యూ టర్న్ ప్లే అండ్ ప్రైమరీ పాఠశాల లో రెండవ తరగతి చదువుతున్నాడు. కాగా గురువారం ఆశిక్ అలీ పుట్టిన రోజు. ప్రతి పుట్టిన రోజున తాను చదువుకునే పాఠశాలలో మొక్కను నాటడం



అలవాటుగా చేసుకున్నాడు. గురువారం కూడా పుట్టిన రోజుకు గుర్తుగా పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బందితో కలిసి మొక్కను నాటారు. ఆశిక్ అలీ కి చిన్ననాటినుండే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండటం పట్ల తల్లిదండ్రులతో



పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆశిక్ అలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అల్లం సాయి కృష్ణ, రవి, గురు, షేక్ అలీ, పురుషోత్తం, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో "హర్ ఘర్ తిరంగ్" ర్యాలీ

-బీజేపీ మండల అధ్యక్షుడు సౌళ్ళ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో

ముస్తాబాద్ ఆగష్టు 14(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు "హర్ ఘర్ తిరంగా" యాత్ర లో భాగంగా ముస్తాబాద్ మంగళగడ్డ హనుమాన్ దేవస్థానం నుండి పాత బస్టాండ్ వరకు భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌళ్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మన త్రివర్ణ పతాక వైభవాన్ని చాటడంలో భాగంగా ప్రధాని నరేంద్ర పిలుపు మేరకు మన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్



సింధూర్ విజయం పట్ల గర్వంతో ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో జాతి సమైక్యతకు ప్రతీకగా ప్రతీ ఒక్కరం మన ఇళ్ళపై జాతీయ పతాకాన్ని ఎగురవేద్దాం దేశభక్తిని చాటుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగ మండల కన్వీనర్ (మండల ప్రధానకార్యదర్శి) ఎదునూరి గోపికృష్ణ, బుచ్చేల్లి మహేశ్వరీ,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజగౌడ్,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,చిట్టీనేని శ్రీనివాస్ రావు,జిల్లెల్ల మల్లేశం,కోల కృష్ణ,గుండవేణి తిరుపతి,కార్తీక్ రెడ్డి,మీస శంకర్,కళ్యాణ్,దీటి సత్యం,పప్పుల శ్రీకాంత్, కమిటీకారి పద్మ, ఆగ్రారం శేఖర్,చిగురు వెంకన్న,పున్నం అనిల్,సూతారీ దేవయ్య, దాసోజు శ్రీనివాస్,మాదాసు భూమయ్య,భగత్,గంధం వంశీ,పిరాళ్ల విజయ్,మ్యాకల లింగం,నర్ర ప్రశాంత్ రెడ్డి,రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ చంద్రారెడ్డి, బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇంచార్జి లు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి లో ఘనంగా తిరంగా ర్యాలీ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 14)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ, పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా నేడు బోయినిపల్లి మండల కేంద్రంలో ఎస్ సి కాలనీ నుండి శ్రీరామలయం మీదుగా బస్టాండ్ చౌరస్తా వరకు భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మన త్రివర్ణ పతాక వైభవాన్ని చాటడంలో భాగంగా ప్రధాన మంత్రి



నరేంద్ర మోదీ, పిలుపు మేరకు మన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల గర్వంతో, మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో జాతి సమైక్యతకు ప్రతీకగా ప్రతీ ఒక్కరం మన ఇళ్ళపై జాతీయ పతాకాన్ని ఎగురవేద్దాం, దేశభక్తిని చాటుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, కందారపు వెంకటేష్, రాజురీ కిరణ్, తిప్పర వేణి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు ఇల్లందుల పరుశరాములు, చంద్రయ్య, కళ్యాణం అనిల్, మెరుపుల గంగాధర్ గౌడ్, సింగరి వెంకటేష్, నాయిని నాగరాజు, శ్రీనివాస్, పబ్బాల వినోద్, అజయ్, కార్తీక్, శ్రీనివాస్ చారి, కిరణ్, సావన్ పెల్లి అనిల్,రాజు, భాస్కర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు .

## బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లా రెడ్డి గారి లింగంపేట మండల పర్యటన

లింగంపేట్ ఆగస్టు 14(తెలంగాణ పత్రిక)

లింగంపేట మండల పర్యటనలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి ఒంటరిపల్లి తండాలోని సేవాలాల్ జగదాంబ మాత ఆలయ కడప పూజ నిర్వహించడం జరిగింది. ఆలయానికి 400 సంచుల సిమెంటు మరియు కావలసిన సలాక అందజేస్తానని చెప్పారు. అనంతరం ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినా కారణంగా ఈ ఆగస్టు 15న పునస్కరించుకొని లింగంపేట మండల కేంద్రంలో హర్గర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొనడం జరిగింది బిజెపిని ప్రజలు విశ్వసిస్తున్నారని బిజెపి పైనే మొగ్గు



చూపుతున్నారని రానున్న స్థానిక మరియు రాబోయే కాలంలో జరగబోయే రాష్ట్ర ఎన్నికల్లో కూడా తెలంగాణ వ్యాప్తంగా బిజెపి అధికారంలోనికి రానుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కని దత్తు రాములు



కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజారాం బాలయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు ఆకుల విష్ణువర్ధన్ మరియు మార్గం సుభాష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మార్గం రజనీకాంత్ మండల ఉపాధ్యక్షులు కోలా అల్లూరి మరియు మోతే మల్లయ్య భూత్ అధ్యక్షులు చిరంజీవి, బొల్లు గణేష్, వడ్లరవి, భాస్కర్ చారి, తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# స్వయం ఉపాధి కల్పించడమే ఎస్ వి ఈ పి ఉద్దేశం







-డిఆర్ డిఏ అడిషనల్ డిఆర్ డిఓ జాదవ్ గోవింద రావు

-ముగిసిన ఎస్ విఈపి మెన్ సి ఆర్ పిలకు శిక్షణ.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 14 :-

క్షేత్రస్థాయిలో జీవనోపాదుల ను గుర్తించి గ్రామీణ ప్రాంతాల లోని నిరుపేద స్వయం సహా యక సంఘాలకు స్వయం ఉపాధి, జీవనొపాదులు కల్పిం చడమే ఎస్విఈపి ముఖ్య ఉ ద్దేశమని డిఆర్డిఏ అడిషనల్ డి ఆర్ డి ఓ జాదవ్ గోవిందరావు అన్నారు.గత ఏడు రోజుల నుంచి ఎస్ వి ఈ పి బోథ్ బి ఆర్ సి క్లస్టర్ పరిధిలోని బోథ్, నేరడిగొండ, బజార్ హత్నూర్, మెడిగూడి, క్లస్టర్ పరిధిలోని మేడ్ సి ఆర్ పి లకు గత ఏడు రోజుల నుంచి నిర్మల్ జిల్లా సా రంగాపూర్ మండలంలోని దు ర్గాబాయి దేశ్ముఖ్ మహిళా ప్రాంగణంలో శిక్షణ బుధవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా అడిషనల్ ఏపీ డి జాదవ్ గోవిందరావు మాట్లాడు తూ గత ఏడు రోజుల నుంచి ఇచ్చిన శిక్షణను ఇష్టపడి, కష్ట పడి పనిచేసి సంఘంలోని పేద నిరుపేద మహిళలను గుర్తించి గ్రామాలలో కావలసిన జీవనో పాదుల సర్వేను పూర్తి చేసి గ్రా మీణ ప్రాంతాలలో ట్రేడ్ ఇన్, ట్రేడ్ అవుట్, ఆ గ్రామానికి సం బంధించిన పటం వేసి గ్రామం లో నివసిస్తున్న ప్రజలకు ఆ గ్రా మంలో అందుబాటులో ఉన్న వ్యాపార వివరాలు సేకరించా లని, ఆ గ్రామాలలో దొరకని వస్తువు ల కోసం ఈ గ్రామానికి ఎన్ని కి లోమీటర్లు వెళ్తున్నారో పూర్తిగా విశ్లేషించాలని సూచిం చారు. అదే గ్రామంలో ఉన్న పే ద,నిరుపేద మహిళలకు ఎస్ వి ఈ పి బ్యాంకు లింకేజీ, స్త్రీని ధి రుణాలత గ్రామీణ ప్రాంతా ల్లో నివసిస్తున్న నిరుపేద మహి ళలకు ఆర్థిక తోడుపాటు అం దించి ప్రతి మహిళను వ్యాపా రులుగా తీర్చే గురుతర బాధ్య త సిఆర్పిలపై ఉంటుందని అ న్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ఎస్ టి కులాలలో చాలా మంది నిరుపేద మహిళలు ఉ న్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవసరమన్న జీవనొ పాదాలను గుర్తించి, జీ వనపాధికి అర్హత ఉన్న మహిళ లకు ఆర్థిక తోడ్పాటు అందిం చాలని అన్నారు. నిర్మల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గో పాల్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకు నుంచి తీ సుకుంటున్నా రుణాల ఆర్థి కంగా బలోపేతం బాధ్యత సీసీ లు వివోఏలపై ఉందని అన్నా రు. చాలా సంఘాలు బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని తిరి గి సక్రమంగా రిపేమెంట్ చేయ డం లేదని అన్నారు. క్షేత్రస్థా యిలో కేవలము సంఘాలు రుణాలు తీసుకోవడానికి మా త్రమే ఏర్పాటు చేస్తున్నారని, పంచ సూత్రాలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు శిక్షణ తీసుకుంటున్న సిఆర్పి లకు. ప్రతి గ్రామ సం ఘానికి సమావేశాలు ప్రార్థన పరిచయాలు పొదుపులు అం తర్గత అప్పులు వసూలు చేయడం, తిరిగి అప్పులు అ ప్పుకు ఇవ్వడం, పుస్తక నిర్వ హణ, ఈ పంచ సూత్రాలు ప్రతి సంఘానికి రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఈ బ్యాంకులో అ యినా ఇవ్వకపోతే తనకు ఫి ర్యాదు చేయాలని అన్నారు. నిర్మల్ జిల్లా ఇండస్ట్రియల్ మేనేజర్ నర్సింహారెడ్డి మాట్లా డుతూ మాట్లాడుతూ మైక్రో స్మాల్ అవగాహన కల్పించ ని ర్మల్ జిల్లాలో ఎవరైనా ఇండ స్ట్రియల్ పెట్టేవారు ఉంటే కావ లసిన పరికరాలు గ్రా మెటీరి యల్ గ్రామీణ ప్రాంతాల లో ఎక్కడ లభిస్తాయి అని అన్నా రు. గ్రామీణ ప్రాంతాలలో 20 లక్షల వరకు అప్పు తీసుకున్న స్వయం సహాయక సంఘ స భ్యులు వారు నివసించే ప్రాం తాలలో రకరకాల భిన్నమైన గిరిజన మహిళలు ఉత్పత్తి ఆహార పదార్థాలకు రాబోయే రోజుల్లో భారీగా డిమాండ్ ఉం టుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బోథ్ ఎస్వి ఇ పి ఎ పి యం గణేష్ పవర్, ఉట్నూర్ ఎస్ వి వి పి బ్లాక్ ఏపీఎం మాధవ్, టి ఓ టి ట్రేట్క నర్సు మాళవిక మౌనిక, రాధిక, ఎన్ ఐ ఎం ఎస్ ఎం ఈ ప్రాజెక్టు మేనేజర్ తదితరులు పాల్గొ న్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

-భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు

-మంత్రులు పొంగులేటి, తుమ్మల , సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని సూచించారు




తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 14

సంగారెడ్డి జిల్లా వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు మంత్రులు పొంగులేటి, తుమ్మల , సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారుఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 3.9 ఏం .ఏం వర్షపాతం నమోదైందని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 24 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, ముందస్తుగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల ల ప్రభుత్వ అధికారులు సిబ్బంది అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ గురించిన సమాచారం విస్తృతస్థాయిలో ప్రచారం చేసి ప్రజలకు ఎక్కడైనా వర్షాల కారణంగా ఇబ్బందులు సమస్యలు తలెత్తిన వెంటనే కంట్రోల్ రూమ్ 08455 276155 కు ఫోన్ చేసి చెప్తే సమస్య పరిష్కరించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముందు జాగ్రత్తగా నారాయణఖేడ్ జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని రోడ్డు సౌకర్యం సరిగా లేని మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భిణీ స్త్రీలను ముందు జాగ్రత్తగా ఆసుపత్రులకు తరలించి సాంద్ర చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, విద్యుత్ నీటిపారుదల శాఖ వైద్య ఆరోగ్యశాఖ పోలీస్ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ పరిస్థితులు తక్షణ పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ , సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు .

## బి సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గా అండెం లింగయ్య



మోతె , ఆగస్టు 14 తెలంగాణ పత్రిక

గురువారం మండల కేంద్రంలో బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశానికి హాజరైన బి సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు చెందిన మన బిసి లను రాజకీయ పార్టీలు ఆ పార్టీలకు చెందిన నాయకులు ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం ఓటర్లు గా మాత్రమే చూస్తున్నారు కానీ మనకు సామాజిక చైతన్యం ఎంత ఉన్నా రాజకీయంగా ఆర్థికంగా ఎదగనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇక నుండైనా మనకు మనం ఎదగటానికి సంఘటితంగా ఉండాలని కోరారు బి సి లు అనేక దశాబ్దాలుగా ఆత్మగౌరం కోసం అనేక ఉద్యమాలు నడిపిన ఆర్ కృష్ణయ్య నేడు బీసీ విద్యార్థుల విద్యా వ్యవస్థ పైన జరుగుతున్న అన్యాయాల పై ఎప్పటికప్పుడు సైద్ధాంతిక పోరాటం చేస్తున్నట్లు తెలిపారు అనంతరం బి సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గా అండెం లింగయ్య ను నియమిస్తున్నట్లు బి సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా నియామక పత్రాన్ని అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో తురక వీరాస్వామి , కొమ్ము నాగరాజు, వెగ్గలం బ్రహ్మ చారి , చల్ల రవి , వల్లెపు వెంకన్న , సురేష్ తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా తీరంగ ర్యాలీ

-మండల వ్యాప్తంగా ప్రతి ఇంటి పై

-జాతీయ జెండా ఎగరాలి

-బి జె పి మండల అధ్యక్షులు శంకర్ నాయక్



మోతె , ఆగస్టు 14 తెలంగాణ పత్రిక

79 స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండాలెగారాలని బి జె పి మండల అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్ అన్నారు గురువారం మండల కేంద్రం లో తిరంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం అయన మాట్లాడుతు ఆగస్టు 15 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరు జాతీయ భావం తో ఉండాలని చాటి చెప్పేవిధంగా జాతి కులం మతం బేధాలు లేకుండా జాతీయ జెండాలు ఎగరావేయాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బానోతు శ్రీను నాయక్ , ఉప్పుల రాంచంద్రయ్య , మధు , కొత్త ధర్మారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , వెంకటేశ్వర్లు , శ్రీకాంత్ , లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి దయాకర్ రావు



దేవరుప్పుల, ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):

మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన, సోషల్ మీడియా నాయకుడు పానుగంటి క్రిష్ణ వివాహం మండలకేంద్రంలోని భార్గవి ఫంక్షన్ హాల్ లో గురువారం జరుగగా వివాహ వేడుకలకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య, మండల కార్యదర్శి చింత రవి, మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తజలేందర్ రెడ్డి, ఏల సుందర్, ఈదునూరి నర్సింహారెడ్డి, రామ్ సింగ్, కుతాటి నర్సింహులు, ఇంటి మల్లారెడ్డి, ఇంటి సంజీవరెడ్డి,, ఎడమ నర్సిరెడ్డి, తాటిపెల్లి మహేష్, తోటకూరి కిష్టయ్య, సుడిగాల హనుమంతు, ఏలే సుందర్, గోలి ఉప్పల్ రెడ్డి, యాకూబ్, నల్లకుంట మాజీ సర్పంచ్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## భాజపా ఆద్వర్యంలో తిరంగా ర్యాలీ



కొడకండ్ల ఆగస్టు 14(తెలంగాణ పత్రిక) :

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు తిరంగా ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాజపా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహెందర్ హాజరై నియోజకవర్గ కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్ తో కలిసి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో దేశంలోని వేర్వేరు కులాలు, మతాలు,ప్రాంతాలు ఉన్నప్పటికీ దేశం విషయంలో అందరమూ సమైక్యంగా ఉండాలన్న ప్రయత్నంలో భాగమే తిరంగా ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.దేశ భద్రత విషయంలో అందరమూ కల్సి కట్టుగా ఉండాలని అలా ఉంటేనే మన దేశం ను కాపాడుకోగలుగుతామని, ఆపరేషన్ సింధూర్ తో శత్రుదేశాన్ని మట్టి కరిపించిన ఘనచరిత్ర ప్రధాని నరేంద్ర మోడీదని అన్నారు . ఆగస్టు 15 న ప్రతీ ఇంటిపై జాతీయజెండాను ఎగురవేసి సమైక్యతను చాటాలన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముంజల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు దామెర ఆంజనేయులు, ఉప్పల మహేష్, ధరవత్ పరమేష్, మండల నాయకులు ధరవత్ అజయ్, బోయిని కమలాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన

-శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 14(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 8 మంది లబ్ధిదారులకు చెక్కులను గాను ?2,25,000 విలువ గల చెక్కులను క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజీమ్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ మొహియుద్దీన్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప సత్యం బరూర్ దత్తాత్రి,గణేష్ చంద్రయ్య దీప క్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సంధర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పట్టణంలోని నక్షత్ర వెంచర్లో జహీరాబాద్ మున్సిపల్ శాంట్రి ఇన్స్పెక్టర్ రవీందర్ గారి రిసెప్షన్ వేడుకల లో పాల్గొని నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు మాజీ కౌన్సిలర్లు జాంగిర్ మొతిరం రాములు నేత యూనుస్ అక్రమ్ మజాహార్ బిజీ సందీప్ తదితరులున్నారుద.

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డీ



తెలంగాణ పత్రిక ఆగస్టు 14

జహీరాబాద్ మండల పరిధిలోని సత్వార్ గ్రామంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గత ప్రభుత్వం ఎన్నడూ పట్టించుకోలేదని అన్నాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి ఒక్కరికి పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమని ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కే చంద్రశేఖర్ రెడ్డి. ఎంపిటిసి విజయకుమార్ నరసింహులు ప్రవీణ్ .సుకుమార్ ఇస్మాయిల్ ఉస్మాన్ అలీ సుకుమార్ అనిల్ అశోక్ రాజు పంచాయతీ కార్యదర్శి సంగమేష్

# వీణవంక లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

-బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్..

వీణవంక ప్రతినిది, ఆగస్టు 14( తెలంగాణ పత్రిక).

దేశవ్యాప్తంగా ప్రతి గల్లీలో ప్రతి ఊరిలో తిరంగా జెండా ర్యాలీ లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వీణవంక లో తిరంగా ర్యాలీకి హాజరైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ..బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ర్యాలీ నిర్వహించిన పిల్లలకు అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..79 సంవత్సరాలయింది ఈ గడ్డమీద మువ్వన్నెల జెండా ఎగిరి,ఒకనాడు నిజాం సంస్థానంలో వందేమాతరం పాడాలంటే ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి అనిమూడు రంగుల జెండా ఎగరేయాలంటే ప్రాణం పోవాల్సిందే,అలాంటి నిరంకుశ చీకటి రోజులను చేదించుకొని భారత మాత ముద్దుబిడ్డలుగా స్వేచ్ఛగా జెండా ఎగురవేసుకుంటున్నాము. దీనికోసం లక్షల మంది అమూల్యమైన ప్రాణాలు అర్పించారు. లక్షల మంది జైల్లో మగ్గారని,కోట్లమంది భారతీయులు భారతమాత దాస్య శృంఖలాలు ఛేదించడానికి



పోరాటం చేశారు. ఇప్పటి తరం ఆనాటి త్యాగాలను మర్చిపోతుందని,భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, అల్లూరి సీతారామరాజులాంటి అనేకమందినీ మర్చిపోతున్నారని, వారి చరిత్ర స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలి.చరిత్ర మర్చిపోతే వర్తమానం లేదని, అలా జరిగితే గొప్ప సమాజాన్ని నిర్మించలేము.గత త్యాగాలను గుర్తు చేసుకునే సందర్భంగా ఈ ర్యాలీ సైతం తిరంగా ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రతి ఒక్కరికిధన్యవాదాలు.దేశపురోగణంలో భాగంపంచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని,భాషలు సంస్కృతి ప్రాంతాలు వేరైనా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నేను భారతీయుణ్ణి నా జెండా మూడు రంగుల జెండా అని గర్వంగా చెప్పుకుంటున్నామని,ఆ స్ఫూర్తే మనందరినీ ఐక్యంగా ఉంచింది, మనందరినీ ముందుకి నడిపిస్తుంది.ఆస్ఫూర్తి ప్రపంచ చిత్రపటం మీద భారత జాతి ఔన్నత్యాన్ని నిలబడుతుంది.నరేంద్ర మోడీ నాయకత్వంలో ఒకనాడు పేద దేశంగా ఉన్న ఈ దేశం గొప్ప ఆర్థిక శక్తిగాఎదిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, గొట్టుముక్కల సంపత్ రావు,పుప్పాల రఘు,మదూరి సమ్మిరెడ్డి,అడిచర్ల రాజు ముత్యాల రవీందర్ దాసరి భాస్కర్, ఉడుత కుమార్, కొమ్మిడి శ్రీనివాస్,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,మడికొండ వెంకటేష్,దాట్ల వీరాస్వామి, ఎల్లా గౌడ్,దామోదర్, అప్పని కొమురయ్య,మోటం శ్రీనివాస్, రమణ రెడ్డి, రాజు,శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్,బూత్ అధ్యక్షులు, నాగారాజు, రాకేష్, రాజిరెడ్డి, సురేష్, పోతుల విజయ్, బుర్ర సదానందం,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల మహా గర్జన విజయవంతం చేయండి

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 14( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం మండల ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల చేయూత పింఛన్దారుల పెంపుకై హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న మహాగర్జన సభ సెప్టెంబర్ 3న విజయవంతం చేయాలని కోరారు.ఈ సభకు మండల కేంద్రం నుంచి వివిధ మండలాల నుండి దివ్యాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత చేనేత



బీడీ కార్మికుల పెన్షన్ దారులు వేలాదిగా తరలివచ్చి ఇట్టి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల శ్రీ సాయి వికలాంగుల సంఘాల అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్ గౌడ్, సైదాపూర్ మండలం ఇంచార్జ్ మారపల్లి శ్రీనివాస్,జమ్మికుంట మండల ఇంచార్జి అంబాలా రాజు మాదిగ, కో ఇంచార్జి మిట్టపల్లి రాజేష్ మాదిగ,ఇల్లంతకుంట మండల ఇంచార్జి ఎర్ర ఆదిత్య మాదిగ,హుజురాబాద్ మండల ఇంచార్జీ మొలుగురి అశోక్, విహెచ్పిఎస్ మండల కో ఇంచార్జి వడ్డేపల్లి రమేష్ మాదిగ,వితంతువుల హుజురాబాద్ మండల కన్వీనర్ దేవసాని ప్రియదర్శిని,వీణవంక మండల అధ్యక్షులు మోరే అరుణ్ మాదిగ,సీనియర్ నాయకులు జిల్లాల రమేష్,పులి ప్రకాష్, కండె మహేందర్, మారుముల్ల ప్రభు మాదిగ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 14( తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణం లోని దత్తగిరి కాలనీ లో నూతనంగా ఏర్పాటైన ఉప్పిట్టు హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బి ఆర్ ఎస్ 14వవార్డ్ అధ్యక్షులు నరేష్ రెడ్డి కీ వారి మిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించి వారి మనలను పొందాలని వ్యాపారాన్ని దినదినాభివృద్ధి చెందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.



ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ మాజి మున్సిపల్ చైర్మన్ తాంజీమ్ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం పాక్స్ చైర్మన్ మచ్చెందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ మొహియుద్దీన్ మాజి కౌన్సిలర్ అబ్దుల్లా ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప మాజి కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్ చిన్న రెడ్డి రాజా రమేష్,అమిత్ కుమార్ సత్యం ముదిరాజ్ శ్రీనివాస్ గణేష్ చంద్రయ్య దేవిదాస్ దీపక్ రాథోడ్ భీమ్ రావు నాయక్ అక్షయ్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రానున్న స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ ఘనవిజయం

-కాంగ్రెస్ వైఫల్యాలే తమ అభ్యర్థులకు గెలుపు ఖాయం

-రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల, ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఘన విజయం సాధిస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జోష్యం చెప్పారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 400 పైచిలుకు హామీలు ఇచ్చి 20 నెలలు గడిచినప్పటికీ నెరవేర్చకుండా వైఫల్యం చెందిందన్నారు. ఆరు పథకాలు అమలు చేశామని కాంగ్రెస్ శ్రేణులు గొప్పలు చెప్పుకుంటున్నారని పథకాల అమల్లో భాగంగా అందులో ఏ ఒక్కటి కూడా 100% అమలు పరచలేదన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తి



పోస్తున్నారన్నారు. ఐదేళ్లు ఉండాల్సిన ప్రభుత్వం రెండేళ్లు గడవకముందే ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగమైన మహిళలకు 2500, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు లక్ష తో పాటు తులం బంగారం, ఇంకా అనేక రకమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని, అలవికాని హామీలు ఇచ్చి అమలు పరచకుండా తీరు మారుస్తుందన్నారు. లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ఎత్తిపోతల పథకం ద్వారా తమ ప్రభుత్వ హయాంలో సాగునీరు అందించామన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ రైతాంగానికి చుక్క నీరు అందించలేదన్నారు. రెండు పిల్లర్లు కృంగిపోతే 20 నెలలుగా బాగు చేయకుండా, రైతాంగానికి సాగునీరు అందించకుండా కాలయాపన చేస్తోందన్నారు. కార్యక్రమములో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు చింత రవి బసవ మల్లేశం, కొల్లూరు సోమయ్య, సుడిగెల హనుమంతు, రామ్ సింగ్, నవీన్ నాయక్, కూతాటి నర్సింలు, ఇంటి సంజీవరెడ్డి, ఇంటి మల్లారెడ్డి, కొత్త జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి

-రీజినల్ మేనేజర్ రామచంద్రరావు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 14 :-

ఇచ్చోడ బ్యాంకు ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్క పౌరుడు ఉపయోగించుకోవాలని రీజినల్ మేనేజర్ రామచంద్ర రావు తెలిపారు. జన సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇచ్చోడ మండలంలోని తలమాద్రి గ్రామపంచాయతీ ఆవరణలో ఆర్థిక అక్షరాస్యత ఆధ్వర్యంలో నిర్వహించిన జన సురక్ష కార్యక్రమానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్పల్ కుమార్ దమ్ తో కలిసి హాజరయ్యారు. అకౌంటు దారులు కేవైసీ చేసుకొని అకౌంట్ ను పునరుద్ధీకరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సామాజిక భద్రత బీమా పథకాలు ప్రతి ఒకరు చేయించుకోవాలని అన్నారు.. సైబర్ క్రైమ్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పడాలని అటువంటి మోసపూరిత ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దన్నారు. ఫోన్ కు వచ్చే లింక్స్ ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయకూడదని ఓటిపి ఎవరికి చెప్పవద్దని అటువంటి రాంగ్ కాల్స్ వస్తే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం అందించి జాగ్రత్తలు పడాలని వివరించారు. ఖాతాదారులు నామినీలను తప్పకుండా పెట్టుకోవాలన్నారు. ఆర్బిఐ సిబ్బంది విజయ్, సునీల్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ వర్ని సంతోష్, అరవింద్ గౌడ్, ప్రసాద్, ఎస్బిఐ సి ఎస్ పి షఫీ , గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# డెంగీ, మలేరియా దోమల నివారణకు చర్యలేవి

**-నెలలు గడిచిన వెలగని వీధి దీపాలు..**

**-ఎక్కడికక్కడ పేరుకుపోతున్న చెత్త, వ్యర్థ పదార్థాలు దుర్గంధంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు. ప్రధాన సమస్యలు తీర్చడంలో విఫలమైన గ్రామపంచాయతీ అధికారులు...**

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మనం బాగుంటేనే మన చుట్టూ వాళ్ళు బాగుంటారు, మన చుట్టూ పరిసరాలు భాగుంచుకుంటేనే మనం బాగుంటాం, పరిశుభ్రత దోమల నివారణకు మార్గమని, సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ముఖ్యమైన పని అని ఒక పక్క ప్రభుత్వ అధికారులు హెచ్చరించిన, జిల్లా కలెక్టర్,జిల్లా, మండల స్థాయి పంచాయతీ అధికారులు సూచించినప్పటికీ మూలన పడ్డ గ్రామపంచాయతీ పరిపాలన.వర్షాకాలం మొదలై దాదాపు రెండు నెలలు అవుతుంది,ఏ వీధిలో చూసిన మురుగు నీటితో పేరుకుపోయిన కాలువలు,ఏ వాడలోచూసినపేరుకుపోయిన చెత్త వ్యర్థాలతో వేదజల్లుతున్న దుర్గంధం తో ప్రబలుతున్న సీసనల్ వ్యాధులు, కనీస పనులకు నోచుకోని గ్రామస్తులు,తూ తూ మంత్రం గా బ్లీచింవ్ పౌడర్ చల్లడం, అది కూడా కొన్ని చోట్ల చల్లి,కొన్ని చోట్ల చల్లకుండా వదిలెయ్యడం, రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి బదిలీ అయిన నెల రోజులు దాటినా,గ్రామంలో ప్రధాన సమస్యలను తిరిగిచూడని ఇంచార్జి పంచాయతి సెక్రటరీ. పలుమార్లు అడిగిన వీధి లైట్లకుడబ్బులులేవని,ప్రభుత్వం నుండి ఫండ్ రావడం లేదని దాటేస్తున్నారు. డబ్బులతో చెయ్యని పనులు ,నీరు నిలిచిన చోట పూడ్చరు, ప్రధాన దారి వెంట పెరిగినగడ్డి తొలగించారు, మిషన్ భగీరథ నీటి టాంక్ లను ప్రతి 15 రోజులకు ఒకసారైనా శుభ్రం చేసిన దాఖాలు లేవు, వాటర్ ట్యాంక్ చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించరు, దీని వలన సీజనల్ వ్యాధులు వస్తాయని గ్రామస్తులు మండి పడుతున్నారు.

**దోమల నివారణకై జాడలేని ఫాగింగ్**

సంవత్సరానికి ఒక్కసారైనా దోమల పిచికారి చేయకపోవడంతో దోమల



వలనడెంగీ,మలేరియా,టైఫాయిడ్ వ్యాధులు వచ్చి ఆసుపత్రుల్లో చేరాల్సి వస్తుందని, ఇకనైనా గ్రామంలోని ప్రధాన సమస్యల పై దృష్టి సారించి ప్రతి వాడ,కాలనిలో చెత్త సేకరణ చేసి,దోమల మందు పిచికారి చేపించి,మురుగు నీరు ముందస్తు చర్యలు, నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికీ, ప్రజలకు వారధిగా ఉన్న పంచాయతీ కార్యదర్శి ప్రతి రోజు తిరిగి ఏ వాడలో ఏ సమస్య ఉందో తెలుసుకొని తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.

# వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వరరావు.**

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సీఎస్ కే. రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం




సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. రోడ్ డ్యామేజ్, క్యాజ్ వే ల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ల డ్యామేజ్ ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. వైద్యపరంగా అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, సెలవుల్లో ఉన్న వారిని రీకాల్ చేయాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపల్ కార్యదర్శి స్థాయి అధికారిని నియమించి, పర్యవేక్షణ చేస్తున్నట్లు అన్నారు. ఎక్కడ అనుకోని సంఘటనలు జరిగిన ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను ప్రాపర్ వినియోగించాలన్నారు. వచ్చే వరద పరిస్థితి ముందుగా తెలుసుకుంటే, నష్ట నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా ఉందని తెలిపారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆపై ఉన్నతాధికారులకు పంపితే త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు. సిఎస్ కే. రామ కృష్ణారావు మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి



స్థాయిలోవినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో మంగళవారం 49 ఎమ్ ఎమ్ వర్షపాతం నమోదైందని, వెంకటాపురం, మంగపేట లో హెవీ వర్షపాతం 160 ఎమ్ ఎమ్ నమోదైందని, మంగపేట లోతట్టు ప్రాంతం కమలాపురంలో వర్షం నీరు రావడం జరిగిందని తెలిపారు. 45 నిమిషాలలో నీరును క్లియర్ చేయించడం జరిగిందనీ అన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందస్తు సన్నద్ధతో యంత్రాంగం ఆసాంతం అప్రమత్తంగా ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ సి ఈ కుమార స్వామి, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. గోపాల్ రావు, ఇతర తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పరస్పర దాడులు ఏడుగురు అరెస్టు: టౌన్ ఏసీపీ

**టౌన్ ఏసీపీ కార్యాలయం ఖమ్మం...**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మద్యం మత్తులో ఇరువర్గాలు రెచ్చిపోయి పరస్పర దాడులకు తెగబడిన ఘటనలో 11 మందిపై కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. బుధవారం రాత్రి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలో మద్యం తాగిన మత్తులో రాకేష్ అనే వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడుకోవడంతో రాకేష్ భార్య దుర్గ భవానితో సమీపంలో దుకాణం నడుపుతున్న కవిత, వేణుగోపాల్ వరించడంతో మొదలైన గొడవ, పాత కక్షలు కూడా తోడు కావడం, కొంతమంది ఆకతాయిలు జత కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆకతాయిల బ్యాచ్ పెట్రోల్ తెచ్చి షాపు ఎదుట వున్న వస్తువులపై



పెట్రోల్ పోసి నిప్పు అంటించగా పక్కన పార్క్ చేసిన స్కూటీ పాక్షికంగా తగలబడిందని తెలిపారు. దాడుల పాల్పడిన నేపథ్యంలో పరస్పరం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని అన్నారు. మరో ఇద్దరు హాస్పటల్ లో చికిత్స పొందుతూన్నారని, ఇద్దరు పరారీ వున్నారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు ఏమైనా స్వీకరించరా? లేదా తెలుసుకునేందుకు గంజాయి కిట్ ద్వారా అందరికి మూత్ర పరీక్షలు నిర్వహించి,గంజాయి. మాదక ద్రవ్యాలు తీసుకోలేదని నిర్ధారించారు. గంజాయి తీసుకునే వ్యక్తులకు 15 రోజుల వరకు మూత్ర పరీక్షలలో తెలుసుకునే అవకాశం వుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.రుదావత్ దుర్గా భవానీ ఫిర్యాదుతో A1 గోపాల్, A2 వేణు,A3 వినోద్,A4 లక్ష్మి, A5 కవిత. బానోత్ వేణు ఫిర్యాదు తో A1 రాకేష్,A2 శ్రీనాధ్, A3 మహేష్ A4 ఉమేష్,A5 వరుణ్ తేజ,A6 కార్తీక్ లపై కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా ఎలాంటి ఆధారాలు, నిర్ధారణ లేకుండా గంజాయి మత్తులో దాడులు చేశారని, సంభంధిత పోలీస్ అధికారుల వివరణ లేకుండా పత్రికల్లో ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నారాయణ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 14 సంగారెడ్డి జిల్లా రాయికోడ్ )



ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శంషుద్దీన్ పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించాలని సూచిస్తూ, ఐక్యత, సౌభ్రాత్రతతో ముందుకు సాగితేనే శాంతి, సామరస్యంతో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, విజ్ఞానం - సాంకేతికతలో భారత్ ముందంజలో కొనసాగాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు దేశ బలమని గుర్తుచేస్తూ, గ్రామీణాభివృద్ధి ద్వారానే నిజమైన స్వాతంత్ర్యం ఫలిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని, దేశభక్తి మన హృదయాల్లో నింపుకోవాలని సూచించారు. భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## అవసరమైతే తప్ప ప్రజలు గ్రామాల నుంచి బయటకు రావద్దని మాజీ సర్పంచ్ హనుమాన్ పటేల్ అన్నారు

తెలంగాణ పత్రిక ఆగస్టు 14



రాయికోడ్ మండల పరిధిలోని పంపాడు గ్రామం మాజీ సర్పంచ్ హనుమాన్ పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన అవసరమైతే తప్ప ప్రజలు గ్రామాల నుంచి బయటకు రావద్దని ఆయన తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించాలని సూచిస్తూ, ఐక్యత, సౌభ్రాత్రతతో ముందుకు సాగితేనే శాంతి, సామరస్యంతో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, విజ్ఞానం%-%సాంకేతికతలో భారత్ ముందంజలో కొనసాగాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు దేశ బలమని గుర్తుచేస్తూ, గ్రామీణాభివృద్ధి ద్వారానే నిజమైన స్వాతంత్ర్యం ఫలిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని, దేశభక్తి మన హృదయాల్లో నింపుకోవాలని సూచించారు. భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు జన్నారంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)



మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8:40 నిమిషాలకు ఉంటుందని మాల మహానాడు మండల అధ్యక్షులు దాముక కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాల సోదరులందరూ సకాలంలో విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఐ

## దేవరుప్పుల పిహెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ

దేవరుప్పుల, ఆగస్టు 14 (తెలంగాణ దినపత్రిక):



మండల కేంద్రంలోని పి హెచ్ ఎస్ సి ని గురువారం జనగామ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జున రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, హాజరు పట్టికను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలని, ప్రతి నిత్యం వైద్యాధికారి పర్యవేక్షణలో సందర్శించాలని సూచించారు. మండలంలో గిరిజన తండాలు ఎక్కువగా ఉన్నాయని వ్యాధులు ప్రబలకుండా తగుజాగ్రత్తలు వహించాలన్నారు. ఇండ్ల చుట్టూ ఉన్న పరిసరాలు, నేటి కుళాయిలు శుభ్రంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ రవితేజ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతిలో త్రివర్ణ తేజస్సు - అనంతగిరి విద్యార్థిని సృజనకు అందరి ప్రశంసలు

ఇల్లంతకుంట ఆగస్టు 14 తెలంగాణ పత్రిక



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన పోటీలో 10 వ తరగతి విద్యార్థిని వి. శ్రీవిద్య తన కళా ప్రతిభను వినూత్నంగా ఆవిష్కరించింది.సూర్యోదయం యొక్క కాంతిమయమైన నారింజ రంగు, స్వచ్ఛమైన నీలి ఆకాశం, పచ్చని పంట పొలాలను ఒకే చిత్రంలో సమన్వయం చేసి, దేశ జాతీయ పతాకం రంగులను ప్రకృతి సోయగాలతో కలిపినట్లు అద్భుతంగా చిత్రించడం జరిగింది.ఈ చిత్రం చూసిన ప్రతిఒక్కరూ విద్యార్థి సృజనాత్మకతను, దేశభక్తిని ప్రశంసించారు. ఉపాధ్యాయులు ఈ చిత్రాన్ని “స్వాతంత్ర్య స్ఫూర్తిని కళ రూపంలో ప్రతిబింబించిన అందమైన సృష్టి” గా అభివర్ణించారు.త్రివర్ణ పతాకం, దేశభక్తిని ప్రతిబింబించే ఈ చిత్రాన్ని చూసి ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ గౌస్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి , గైడ్ టీచర్ మొహమ్మద్ ఫరీదుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. విద్యార్థిని యొక్క ఈ సృజనాత్మక కృషి పాఠశాల గౌరవాన్ని మరింత పెంచిందని అన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పోతంగల్ లో బోధన్ డి ఎల్ పి ఓ ఆకస్మిక తనిఖీ



పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగష్టు 14.

పోతంగల్ గ్రామ పంచాయతీని బోధన్ డి.ఎల్. పి. ఓ. నాగరాజు ఆకస్మితంగా తనిఖీ చేపట్టారు. వర్షాలు అధికంగా కురవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి తో పాటు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాలలోని కాలనీలలో మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కల్వర్టులు, సింగిల్ పేస్ మోటర్ లు, సబ్ మోర్సబుల్ మోటర్ల వద్ద మురికి కాలువలు లోతట్టు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర పని ఉన్నచో బయటకు రావాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. శిధిలవస్థ ఉన్న ఇళ్లల్లో నివాసం ఉండరాదన్నారు. ఇంటి నిర్మాణాలు పటిష్టమున్న ఇండ్లలో నివాసం ఉండాలని సూచించారు. ఆయన వెంట గ్రామ పంచాయితీ చంద్రకాంత్ బిల్ కలెక్టర్ కారోబార్ నాగేష్ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.ద

## డ్రగ్స్ రహిత నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్తులు కావాలి

-వెంకటయ్య మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్

జహీరాబాద్ ప్రతినిధిఆగష్టు 14 (తెలంగాణ పత్రిక)



మాదకద్రవ్యాలతో యువత భవిష్యత్తు బుగ్గిపాలవుతుందని వినియోగానికి దూరంగా ఉండి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్తులు కావాలని జహీరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు బుధవారం జహీరాబాద్ పట్టణ పరిధిలోని స్థానిక ఆర్టీవో కార్యాలయ ఆవరణలో యువతకు మాదకద్రవ్యాల వినియోగం దుష్ప్రభావాలు పై అవగాహన కల్పిస్తూ యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని జీవితాలు అంధకారం అవుతాయని అన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించిన విక్రయించిన శిక్షకు అర్హులవుతారని గంజాయి వంటి మత్తు పదార్థాలను పండించడం వాటిని అక్రమంగా రవాణా చేయడం తప్పని తెలుపుతూ మత్తు పదార్థాలకు బానిసలైన వారు దొంగతనాలకు, అత్యాచారాలు హత్యలు చేయడానికి అస్కారం ఉందని ఇలాంటి వారికి సమాజంలో గౌరవం లేకుండా పోవడం జరుగుతుందని ఎవరు కూడా ఇలాంటి వ్యసనాలు జోలికి పోవద్దని అన్నారు యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తన పై దృష్టి సారించి సమాజానికి మాదిరికరంగా ఉండాలని యువత చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గజేందర్ అర్టిఏ కార్యాలయ సిబ్బంది యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్షద్ పటేల్ ను పరామర్శించిన బీజేపీసీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్

తెలంగాణ పత్రిక ఆగష్టు 14



మొగుడంపల్లి మండలం మాడ్గి గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఆర్షద్ పటేల్ గారు కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొంది పూర్తి ఆరోగ్యం తో కోలుకున్న సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్ గారు ఈ రోజు పట్టణంలోని రాంనగర్, బృందావన్ కాలనిలో వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థిని తెలుసుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాయికోటి నర్సిములు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

-ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. గత మూడు రోజులుగా బారి వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మండల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ప్రజలను కోరారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉంది. వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎవరు రోడ్లు దాటవద్దని, నీటిలోకి దిగవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని శివరామకృష్ణ కోరారు. అత్యవసర సమయాల్లో 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలన్నారు. ముఖ్యంగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఇంట్లో తడిసిన గోడలను తాకోవొద్దని కోరారు. శిధిలావస్థలో సిద్ధంగా ఉన్న నివాసాలలో ఉండకూడదనీ ఒక ప్రకటనలో శివరామకృష్ణ మండల ప్రజలను కోరారు.

## అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్

-చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

-అధికారుల పనితీరుపై స్థానికుల ఆగ్రహం

-ముడుపులు అందితే చాలు పర్మిషన్స్ తో పనిలేదు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

ఓవైపు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీ వేదికగా ఆదేశాలు జారీ చేస్తున్నా... నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తూ అదనపు ఆదాయాన్ని జేబులో వేసుకుంటున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లక్షల రూపాయలు ప్రభుత్వ వేతనం తీసుకుంటూ కనీసం విధి నిర్వహణ కూడా చేయకుండా పరోక్షంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్కులతో కుమ్మక్కై సహకరిస్తున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి, గండి మైసమ్మ రహదారి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రెండు భారీ షెడ్ల నిర్మాణాలే ఇందుకు నిదర్శనమని స్థానికుల ఆరోపణ.

**అక్రమ షెడ్లతో పొంచివున్న ప్రమాదం...**

ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడమే కాకుండా అత్యంత ప్రమాదబరితమైన భారీ షెడ్లను జనావాసాల మధ్య నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేయడంవల్ల భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





**పట్టించుకోని మున్సిపల్ అధికారులు...**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొంత కాలంగా అక్రమ నిర్మాణాలు, భారీ ఎత్తున షెడ్లు చేపడుతున్నా పట్టించుకోకపోవడం గమనార్హం. పలుమార్లు మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేసినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా ప్రమాద భరితంగా నిర్మిస్తున్న భారీ షెడ్లతో జరిగే ప్రమాదాలకు పక్కనే ఉన్న జనావాసాలకు ఇబ్బందులు తలెత్తితే ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం మౌనం వహిస్తుండటంతో అక్రమ షెడ్ల నిర్మాణదారులు దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారని ఓవైపు నుంచి విమర్శలు. మరోవైపు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టడమే కాకుండా ప్రజలకు ఇబ్బందులు గురిచేసే విధంగా భారీ షెడ్లు నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రాజకీయ నాయకుల అండదండలు...**

అక్రమ నిర్మాణదారులకు పుష్కలంగా రాజకీయ అండదండలు ఉండడంతో ఇక అడ్డు అదుపూ లేకుండా రెచ్చిపోతున్నారు. మున్సిపల్ అధికారులు నిర్మాణం దగ్గరికి చేరుకోగానే నాయకుల నుంచి ఫోన్లు చేపించడంతో చేసేదేమీలేక వెనక్కి తిరిగి వెళు న్నారు.

**అధికారుల పనితీరుపై స్థానికుల ఆగ్రహం...**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి కూతవేటు దూరంలో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ సిబ్బందికి కనిపించడం లేదా అని మండిపడుతున్నారు. అధికారుల పనితీరుకు స్థానికులు విస్మయానికి గురవుతున్నారు. సామాన్యులు తమ స్థలంలో నిర్మాణాలు చేపడితే వెంటనే అక్కడికి వాలిపోయి హడావిడి చేసి ఇబ్బందులు పెట్టే సిబ్బందికి అక్రమ నిర్మాణా దారుల చేతివాటానికి దాసోహం అంటూ అక్రమార్కులకు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇలా అక్రమంగా నిర్మిస్తున్న భారీ షెడ్లపై అక్రమ నిర్మాణదారులపై అధికారుల పనితీరుపై ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులపై ప్రజలకు విశ్వాసం కలిగేలా కృషి చేయాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ

కొడకండ్ల ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిగారి ఆదేశానుసారం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భూమిపూజ గురువారం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.దఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపేరుతో మోసం చేసిందన్నారు. ఒక్క ఇల్లును కూడా ఇవ్వలేదని ,ఏ రోజు కూడా వారిని ఆదుకున్న పాపాన పోలేదని విమర్శించారు.కానీ ప్రస్తుత ఎంఎల్ఏ యశస్వినీరెడ్డి మండలంలోని అన్ని గ్రామాలకు అధికమొత్తంలో ఇండ్లను ఇచ్చి పేదప్రజలకు న్యాయం చేస్తున్నా రన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాట మేరకు ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా మరికొన్ని మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఇల్లు రాలేదని ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ మంజూరై ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నారని, ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మసురం రవీందర్, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు గుంటుక శ్రీకాంత్,ఎడవెల్లి సోమశేఖర్,పాకాల గ్రామపార్టీ అధ్యక్షుడు తూడి యుగేందర్ రెడ్డి కుంచం సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాముల పేటలో పేదోడి సొంతింటి కళ సహకారమైన వేళ.. సంబరంలో లబ్ధిదారుల కుటుంబాలు..



-పదేళ్ల తర్వాత నెరవేరిన కల..

-పండుగ వలె గృహప్రవేశాలు..

-ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రణవ్ బాబు..

వీణవంక ప్రతినిధి, ఆగష్టు 14( తెలంగాణ పత్రిక).

హుజురాబాద్ నియోజకవర్గంలోనే మొట్ట మొదటి ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్.పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్లు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం నాడు నియోజకవర్గంలోనే



మొట్ట మొదటి సారిగా వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు దేవునూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సొంతిల్లు నిర్మించుకోవడానికి కృషి చేసిందని,దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు,నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు మాట్లాడుతూ...నియోజకవర్గంలోనే మొట్ట మొదటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం సంతోషంగా ఉందని,మంజూరు అయిన ఇళ్లు దాదాపు పూర్తి కావస్తున్నాయని,పదేళ్లలో ఒక్కటంటే



ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇయ్యలేదని,ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ముగ్గు పోసి నేడు గృహ ప్రవేశ కార్యక్రమం జరుగుతుందని ఇది పనిచేసే ప్రజాప్రభుత్వమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళతో పాటు రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వాటి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గానికి ఇచ్చిన 3500 ఇళ్లతో పాటు,అదనంగా మరో వెయ్యి ఇళ్లు కూడా గుంట భూమి లేని నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.రేషన్ కార్డులు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,రైతు భరోసా,బోనస్,రుణమాఫీ చేసి చూపించామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. డీఎం-హెచ్ఓ మల్లికార్జునరావు

కొడకండ్ల ఆగస్టు 14 (తెలంగాణ దినపత్రిక):

మండల కేంద్రంలోని పిహెచ్ సిని గురువారం జనగామ జిల్లా డీఎం%ఢ% హెచ్ఓ మల్లికార్జునరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, హాజరుపట్టికను, మందులనిల్వలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ,అందుబాటులో ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని,ప్రతినిత్యం వైద్యాధికారి పర్యవేక్షణలో సందర్శించాలని సూచించారు. మండలంలో గిరిజన తండాలు ఎక్కువగా ఉన్నాయని వ్యాధులు ప్రబలకుండా తగుజాగ్రత్తలు వహించాలన్నారు. ఇండ్లచుట్టూ ఉన్న పరిసరాలు, నీటి కుళాయిలు శుభ్రంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**-ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా అధ్యక్షులు పేట్టెం రాజు పిలుపు**

**-వెంకటాపురం మండల కమిటీ సమావేశం విజయవంతం**

**-హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు**

వెంకటాపురం/ వాజేడు (ములుగు జిల్లా):

సమాజంలో రోజురోజుకు అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని ప్రతి పౌరుడు బాధ్యతగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు పిలుపునిచ్చారు. ఎన్ హెచ్ ఆర్ సి వెంకటాపురం మండల అధ్యక్షులు జయ రాయుడు అధ్యక్షతన జరిగిన విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్



హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో పేద ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ ముందుకు పోతుందని ఆయన అన్నారు. బలమైన ప్రజా వేదికను నిర్మించి రాజ్యాంగ చట్టాలను అనుసరించి తమ సంస్థ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న ప్రయత్నాల్లో విద్యావంతులు, మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకటాపురం మండల కమిటీ నాయకులను ఆయన అభినందించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ పెన్ను పేపర్ ద్వారా సమాజంలో జరుగుతున్న అన్యాయ, అక్రమాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికార దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ సేవలో నిస్వార్థంగా పనిచేస్తూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి తమ సంస్థ సరైనవేదిక అని ఆయన తెలిపారు. సంస్థలో క్రియాశీలకంగా పనిచేసే వారికి త్వరలో గుర్తింపు కార్డులను, భారత చట్టాలకు సంబంధించిన గైడ్ లెన్స్ కూడా ఇస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుర్రం సుభాషిని, మండల ఉపాధ్యక్షురాలు పద్మ, మండల నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కు కుటుంబ భరోసా తప్పనిసరి

**-ఈనెల 19వ తేదీ వరకు సభ్యత్వ నమోదు చేసుకోవాలి**

**-ఫోటో వీడియో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్**

సదాశివపేట, ఆగస్టు 14, (తెలంగాణ పత్రిక)

ఈనెల 19వ తేదీ వరకు కుటుంబ భరోసా సభ్యత్వ నమోదు ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ లు చేసుకోవాలని జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వివరాల ప్రకారం మన సంగారెడ్డి జిల్లాలోని పట్టణాలు మరియు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు - కోశాధికారులకు తెలియడమేమనగా, 19 తేదీనప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కరించుకొని జిల్లాలోని అన్ని పట్టణ. మండల కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది కావున దీని విధివిధానాన్ని త్వరలోనే తెలపడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ సంఘం సభ్యులు గమనించాలన్నారు. అదేవిధంగా మన రాష్ట్ర సంక్షేమ సంఘం సభ్యత్వము మరియు కుటుంబ భరోసా పథకంలో చేరేందుకు గడువు ఇవ్వడం జరిగింది 19వ తేదీ వరకు... 01. కుటుంబ భరోసా పథకం....10/- ,100/- 02. రాష్ట్ర సభ్యత్వం: =o:3000/- 03.జిల్లాసభ్యత్వం:రూ1000/- సభ్యత్వాలు ఆగస్టు 19 తేదీ తర్వాత పెరుగుతాయి. కావున అదేవిధంగా కుటుంబ భరోసా పథకంలో 10/- ,100/- లో అడ్మిషన్ కావాలంటే మళ్లీ 1 సంవత్సరం ఆగాల్సి వస్తుంది. కాబట్టి ఈ విషయం అందరికీ తెలియపరచడం జరుగుతుంది, సమయం పోతే మళ్లీ తిరిగి రాదు కుటుంబ భరోసా సభ్యత్వం చేసుకుని వారు 19వ తేదీ వరకు చేసుకోవాలన్నారు



ఫోటో రైట్ అప్. ఫోటో వీడియో గ్రాఫర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బాల శ్రీనివాస్ ఫైల్ ఫోటో..

# సినిమా పూజాకార్యక్రమంలో పాల్గొన్న చింతా ప్రభాకర్ మరియు ప్రొడ్యూసర్ శివరాజ్ పాటిల్

సదాశివపేట, ఆగస్టు 14, ( తెలంగాణ పత్రిక)

సదాశివపేటకు చెందిన డైరెక్టర్ హరి చందన్ కొత్త సినిమా "సుప్రీం వారియర్స్" భారీగా రామనాయుడు స్టూడియోలో ప్రారంభం. ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ మరియు హర్కిలస్ కెప్టెన్ సినిమాస్ బ్యానర్ల ద్వారా సంయుక్తంగా నిర్మిస్తున్న భారీ చిత్రం. రామానాయుడు స్టూడియోలో ఘనంగా పూజా కార్యక్రమం మరియు టైటిల్ అండ్ పోస్టర్ లాంచింగ్ కూడా జరిగింది. ఈ చిత్రానికి నిర్మాత పెదపూడి బాబురావు (యూఎస్ఏ) నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుంది డైరెక్టర్ హరిచందన్. పూజా కార్యక్రమంలో భాగంగా పూజను డాక్టర్ శ్రీ మురళీమోహన్ గారు తన చేతుల మీదుగా ప్రారంభించారు. సీనియర్ దర్శకనిర్మాత శ్రీ ధవళ సత్యం గారు గౌరవ దర్శకత్వం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ,లిచింతా ప్రభాకర్ లి సినిమాకు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అలాగే ప్రముఖ నిర్మాతలు లిబెల్లంకొండ సురేష్ , శివరాజ్ పాటిల్ ,మార్కాపురం శివకుమార్ ,శ్రీనివాస్ రెడ్డి మరికొందరు రాజకీయ సిని ప్రముఖులు ఈ పూజా కార్యక్రమానికి ఓపెనింగ్ కి రావడం జరిగింది. చిత్రం నిర్మాణ దర్శకుడు హరిచందన్ మాట్లాడుతూ.. మా ఈ పూజ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ అతిథులకు, రాజకీయ సిని ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సదాశివపేట పట్టణ వాసిగా సదాశివపేటతో నాకున్న అనుబంధం వల్ల మా టౌన్ కి సంబంధించిన



%మీూూ% శ్రీ చింత ప్రభాకర్ గారిని మరియు ప్రొడ్యూసర్ శివరాజ్ పాటిల్ గారిని ఆహ్వానించడం జరిగింది. వారు రావడం మా చిత్ర యూనిట్ కి చాలా సంతోషంగా ఎందుకంటే నా గత సినిమాలు చెన్నై లో ముంబైలో ఓపెనింగ్ అయ్యాయి.తెలుగు రాష్ట్రాల్లో నా మొదటి సినిమా ఓపెనింగ్ ఈ సినిమా.అలాగే చిత్ర విషయాలను తెలుపుతూ ఈ సినిమా ప్రొడ్యూసర్ ఎన్నారై అమెరికాలో స్థిరపడిన పెదపూడి బాబురావు అమెరికా న్యూజెర్సీ లో ఒక బిజినెస్ మాన్. తనకు పెదపూడి బాబురావు గారికి తనకి మంచి స్నేహ సంబంధం ఉందని తనకు సినిమాల పట్ల గౌరవం ఇష్టం ఉందని తెలుసుకొని తనని కూడా మన తెలుగు ఇండస్ట్రీ కి టాలీవుడ్ నుండి ఒక ప్రొడ్యూసర్ గా పరిచయం చేయడానికి ఈ ' సుప్రీం వారియర్స్ ' అనే కథని ఎంచుకోవడం జరిగింది. ఈ సినిమా ప్రధానంగా యుద్ధ సైనికుల కుటుంబాల నేపథ్యంలో సాగుతుంది. టు టైం లైన్స్ లో పాత్రల చుట్టూ తిరిగే సాంకేతికమైన యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమైన కథగా ముఖ్యంగా ఇండియాలో అందరికీ పరిచయం ఉన్న ఎనిమిది మంది హీరోలని



ఒకే సినిమాలో చూపించే ప్రయత్నం చేస్తున్నాము. అందులో ప్రధానంగా కొంతమంది హీరోలని కలవడం జరిగింది. ప్రముఖమైన హీరోలని క్యారెక్టర్లుగా నటించడానికి ఒప్పించడం జరుగుతుంది.త్వరలోనే వారి పూర్తి వివరాలు మా ప్రొడక్షన్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. ప్రస్తుతానికి ఈ కార్యక్రమంలో సుప్రీం వారియర్స్ అనేవి ఒక టైటిల్ మరియు మా కాన్సెప్ట్ పోస్టర్ని మా బ్యానర్ ని మా ప్రొడ్యూసర్ ని పరిచయం చేయడానికి ఈ కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కాబోతుంది. చిత్ర నిర్మాణం పంజాబ్, కలకత్తా, కాశ్మీర్ తో పాటు మన తెలుగు రాష్ట్రాల్లో కూడా షూటింగ్ జరుపుకోబోతుంది. భారీ తారాగణంతో సాంకేతిక నిపుణులతో మొదటి షెడ్యూల్ ప్రారంభం కాబోతుంది. ఈ సందర్భంగా ఇండియన్ ఆర్మీ సైనికులకి సైనిక కుటుంబాలకితెలుగు ప్రేక్షకులకి తెలుగు ప్రజలకి నా ద్వారా నా సినిమా ప్రొడక్షన్ ద్వారా ఆగస్టు 15 ఇండిపెండెన్స్ డే శుభాకాంక్షలు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ,త్వరలో జరగబోయే స్థానిక,సంస్థలు,జడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేసి, తమ సత్తా చాటాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో బుధవారం రాత్రి వరకు జరిగిన,జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో,



రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ పై చర్చించారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య,అధ్యక్షత వహించగా, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కార్యనిర్వాహకులు, రాష్ట్ర కోఆర్డినేటర్ గంటా వినయ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొత్వాల,మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని, కాంగ్రెస్ కార్యకర్తలు మారుమూల గ్రామాల్లో సైతం పర్యటించి, కాంగ్రెస్ అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు,నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ,కొత్వాల,అన్నారు. ఈ సమావేశంలో,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలు వెలుగులోకి తీసుకురావడం అభినందనీయం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.

సంగారెడ్డిలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన సంగారెడ్డి అంబేద్కర్ మైదానంలో గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 17 సంవత్సరాల లోపు ఉన్నటువంటి విద్యార్థులు అందరూ ఈ క్రీడలలో పాల్గొనవచ్చని వారు పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడలు నేర్చుకుంటే విద్యార్థులు భవిష్యత్తులో బాగుపడే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. ప్రతిరోజు క్రీడలు ఆడడం అనేది అలవాటుగా విద్యార్థులకు ఉండాలని క్రీడా పోటీలు నిర్వహించేవారు కూడా క్రీడలను వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని ఆయన తెలిపారు. యొక్క క్రీడా పోటీల కరపత్రాలను సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. విద్యార్థులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని చదువుకునే అలవాటు కూడా పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.ద

## సంఘమిత్ర యూత్ నూతనకార్యవర్గం





రాయికల్ ఆగస్టు 14 (తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ సంఘమిత్ర యూత్ నూతన అధ్యక్షుడిగా జిల్లాల సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా పటేల్ శివారెడ్డి,కోశాధికారిగా పాలడుగు విజయ్ కేతన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జిల్లాల సూర్యం రెడ్డి , కార్యవర్గ సభ్యులు ఎద్దండి జితేందర్ రెడ్డి, కన్ననేని వేణు గోపాల్ రెడ్డి, పడిగెల కిరణ్ రెడ్డి, బోడుగం తిరుపతి రెడ్డి,పాతూరి శివారెడ్డి, లక్కడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాల నాగరాజ్ రెడ్డి, లక్కడి రవీందర్ రెడ్డి, ఎద్దండి ప్రమోద్ రెడ్డి లను ఏకగ్రీవంగా సంఘం సభ్యులు అందరు ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ యూత్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మరియు వినాయక, దుర్గ దేవి నవరాత్రులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన

**-తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్. జిల్లా నాయకులు కొప్పుల రమేష్**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈనెల 23న భద్రాచలం లో గల గిరిజన అభ్యుదయ భవన్ నందు తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రెండవ మహాసభకు ముఖ్య అతిథిగా. జిల్లా ఎస్పీ రోహిత్ రాజును



ఆహ్వానించడమైనది,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో. పాల్గొన్న యూనియన్ నాయకులు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గుణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్, ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు శ్రీమన్నారాయణ జిల్లా ఇన్చార్జ్ సామల ప్రవీణ్, చంద్రగిరి అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మావిళ్ళ వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న

**-తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్. నాయకులు కొప్పుల రమేష్**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. కారుకొండ గ్రామపంచాయతీ లోని. శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో మావిళ్ళ లింగయ్య



కుమారుడైన మావిళ్ళ శ్రీకాంత్ మహోత్సవంలో పాల్గొని. వధూవరులను ఆశీర్వదించి. నిండా నూరేళ్లు చల్లగా ఉండాలని. ఆ దేవాది దేవుని కోరుకుంటున్న. కొప్పుల రమేష్. ఈ యొక్క వివాహ మహోత్సవంలో పాల్గొన్న. కురుమెల్ల శంకర్. టిఆర్ఎస్ యువజన నాయకుడు. తరాల మహేష్ యాదవ్. జక్కుల ఫాల్గుణ. కత్తి బాలకృష్ణ. సునీల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పలు వివాహ వేడుకల్లో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించిన

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 14 (తెలంగాణ పత్రిక )



ఉమ్మడి ఖమ్మం జిల్లా. పలు వివాహ వేడుకల్లో, శుభకార్యాల్లో,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, వధూవరులను ఆశీర్వదించి, తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం అన్నారుగూడెం, గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు కుమారుడు వీరేంద్రబాబు, లిఖిత, ల వివాహ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని సీతారాంపట్నం – ప్రియదర్శిని కాలనీలి కి చెందిన,పిడుగు వెంకటేశ్వర్లు కుమారుడు అనిల్ కుమార్, సౌమ్య,ల వివాహం సందర్భంగా,కొత్వాల, పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. (లేటు) అపరిచింతల నరసింహారావు, దుర్గల కుమారుడు సతీష్ కుమార్, భార్గవిలి ల వివాహం సందర్భంగా,కొత్వాల, పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహాయం

రాయికల్ ఆగష్టు 14(తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన మామిడిపెల్లి శ్వేత తండ్రిని చిన్న తనంలోనే కోల్పోయి అద్దె గృహంలో కిరాయికి ఉంటూ డిగ్రీ పూర్తి చేసింది.శ్వేత వివాహము గురువారం రోజున కాగా వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకొని ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రాయికల్ వారి ఆధ్వర్యంలో దాతలు సహకారంతో పెళ్లికి సరిపడు సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అధ్యక్షులు విక్రమ్ సభ్యులు ప్రవీణ్ ,అన్వేష్,రిషి,మరియు రాజేందర్,శేఖర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విస్డం ఉన్నత పాఠశాలలో ఉల్లాసభరితంగా ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రాయికల్ ఆగష్టు 14( తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విస్డం ఉన్నత పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఉల్లాసభరితంగా నిర్వహించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థుల చిన్ని గోపిక కృష్ణ వేషధారణలు అందరికీ చూడముచ్చట గొలిపాయి. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. దీనిలో గోపిక కృష్ణులు ఆటపాటలతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ డా. ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ కృష్ణం వందే జగద్గురుం–మహా విష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి శ్రీకృష్ణుడిగా అవతరించారని, జీవిత సత్యాలను, కర్మ సిద్ధాంతాన్ని, భక్తి మార్గాన్ని తన భగవద్గీత ద్వారా సమాజానికి అందించిన మహా పురుషుడు శ్రీకృష్ణుడు అని అన్నారు.అటువంటి శ్రీకృష్ణుడు అందించిన గీత సారాన్ని ప్రతి ఒక్కరూ వారి మనసులో నిలుపుకొని వాటి నియమాలను పాటిస్తూ మానవ జీవితాన్ని పునీతం చేసుకోవాలన్నారు. ఈ వేడుకల్లో డైరెక్టర్ ఎద్దండి నివేద రెడ్డి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకి పుష్పగుచ్ఛం అందజేసిన

-కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట ఆగష్టు 14 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ ఓపెనింగ్ కార్యక్రమానికి...ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు %ఽ% బిఆర్ఎస్ సీనియర్ నేత,నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి ఆహ్వానించిన 1వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల సదానందం ..వారి వెంట బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కోశాధికారి ఎర్ర మధు, మడత బబ్లు, సన్నీ, ప్రశాంత్,ఎండి బోలె పాషా తదితరులు పాల్గొన్నారు..

## ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని భారతదేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించిన

-భద్రాద్రి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు.
బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

కొత్తగూడెం ఆర్సి ఆగష్టు 14 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని,భద్రాచలం రోడ్, (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ వద్ద నుండి లక్ష్మీదేవి పల్లి మండలం మార్కెట్ యార్డ్ వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా జరుగుతున్న,హర్ గర్, తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు,విద్యార్థులకు, మేధావులకు,ప్రజా సంఘాలకు,ప్రతి దేశభక్తుడు ప్రతి ఇంటి పైన భారతీయ జెండా ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ రావు మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు గర్వంగా చేసుకునే పండగ తిరంగా పండగ అని ఈ



కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని భారతదేశ గొప్పతనాన్ని... ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో,జల్లారపు శ్రీనివాస్, పైడిపాటి రవీందర్, నోముల రమేష్,జీవీకే శివ,సలీం,మాలోత్ గాంధీ నాయక్,బలగం శ్రీధర్,గుంపుల మహేష్,బానోత్ రాంబాబు నాయక్, గొడుగు శ్రీధర్ యాదవ్, బడే రమేష్ మరియు వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉధృతంగా ప్రవహిస్తున్న లింగం దన వాగు : బండెల రాజేందర్ రెడ్డి



-మూడు రోజుల వర్షాలతో మూడోసారి ప్రవాహం
- రైతుల సంతోషం
-చెరువులు అలుగు - భూగర్భ జలాలు పెరిగి బోర్లలో సమృద్ధిగా నీరు
-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

షాద్‌నగర్, ఆగష్టు 14 (తెలంగాణ పత్రిక):

కేశంపేట మండలం లింగం దన గ్రామంలో కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు పొంగిపొర్లుతున్నాయి. చెరువుల నీరు వాగుల వెంట





ఉధృతంగా ప్రవహిస్తూ, గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న వాగు వద్ద భారీ నీటి ప్రవాహం ఏర్పడింది. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నివాసితులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారు.చెరువులు అలుగు మారం కావడంతో గ్రామ పెద్దలు, రైతులు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాగుల పక్కన ప్రజలు సంచరిస్తూ వర్షం తెచ్చిన సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండెల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..గత మూడు రోజుల వర్షాల కారణంగా లింగం దన వాగు ఈ ఏడాది మూడోసారి ప్రవహిస్తోంది. భూగర్భ జలాలు పెరగడంతో బోర్లలో నీరు సమృద్ధిగా లభిస్తోంది. దీంతో రైతులు సంతోషంగా ఉన్నారు" అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువకులు, చిన్న పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, పెద్ద చెట్ల కింద నిలబడకూడదని, పాత ఇండ్ల సమీపంలో నివసించకూడదని హెచ్చరించారు. లింగం దన యువ నాయకులు నరేష్ మాట్లాడుతూ – "వర్షాలు గ్రామానికి జీవం పోశాయి. చెరువులు నిండడంతో పంటల పట్ల రైతుల నమ్మకం పెరిగింది. ఈ సీజన్‌లో మంచి దిగుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. వర్షాకాలంలో రహదారులపై జారి పడే ప్రమాదం, చెరువులు–వాగుల్లో మునిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఎవరూ నిర్లక్ష్యం చేయరాదు" అని సూచించారు.

## జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శిగా కోల రమేష్ నియామకం

-నియామక పత్రాన్ని అందజేసిన డిసిసి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 14:

నగరంలోని మారుతీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోల రమేష్ ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ నియామక పత్రాన్ని కోల రమేష్ కు అందచేశారు. 2023 లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కోల రమేష్ నాటి నుండి జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీసుకున్న నిర్ణయం పట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించడం పట్ల అభినందిస్తూ కోల రమేష్ కు బీసీ సెల్ కార్యవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందని పులి ఆంజనేయులు గౌడ్ తెలిపినారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కి, పదవి ఇచ్చిన డిసిసి బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ కి సీనియర్ కాంగ్రెస్ నేతలందరికీ కోల రమేష్ కృతజ్ఞతలు



తెలియజేసినారు.

## తెలుగు ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి - కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ఆగష్టు 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

స్వాతంత్ర దినోత్సవం మన స్వాభిమానం, మన గౌరవం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న మన దేశం ఎంతో గౌరవంగా, గర్వంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఇది మన దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజు. ఎందుకంటే ఈ రోజు మనం బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొందిన రోజు. 200 సంవత్సరాల పైగా విదేశీయుల గట్టిపట్టి పాలనను తట్టుకొని, ఎంతో పోరాటాల తరువాత, అనేక మంది మహనీయుల త్యాగఫలితంగా భారతదేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. స్వాతంత్ర ఉద్యమం %-% త్యాగాల సాగరము మన స్వాతంత్ర పోరాటం ఒక మహాగాథ. ఈ పోరాటంలో అనేకమంది మహానాయకులు తమ జీవితాలను త్యాగం చేశారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, జవహర్లాల్ నెహ్రూ, బాలగంగాధర తిలక్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్ లాంటి ఎన్నో తేజోమయుల నాయకుల పోరాటం ద్వారా మనకు స్వేచ్ఛ లభించింది. మహాత్మా గాంధీ జీ ద్వారా నడిపిన అహింసా ఉద్యమం, నో టాక్స్ ఉద్యమం, దండీ యాత్ర వంటి చారిత్రాత్మక క్షణాలు



భారతీయులలో జాతీయ భావనను రేకెత్తించాయి. అటు సైనికంగా భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు ప్రాణత్యాగం చేయడం ద్వారా యువతలో జ్వాలలు నిప్పించారు. స్వతంత్ర భారతదేశం – కొత్త ఆరంభం 1947 ఆగస్టు 15న ఉదయం జవహర్లాల్ నెహ్రూ గారు 'ట్రిస్టు విత్ డెస్టినీ' అనే ప్రసంగంతో దేశ ప్రజలను ఉద్దేశించి మాటలాడారు. అదే రోజు ఢిల్లీలోని లాల్‌కిల్లా మీద భారత జాతీయ పతాకాన్ని ఘనంగా ఎగురవేసారు. అప్పటి నుండి ప్రతీ సంవత్సరం మన ప్రధాని లాల్‌కిల్లా పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, దేశ ప్రజలకు ఉద్దేశించి ప్రసంగిస్తారు. స్వాతంత్ర దినోత్సవానికి ప్రాముఖ్యత ఈ రోజు మనకు స్వేచ్ఛ, స్వావలంబన, స్వాభిమానం, సమానత్వం, సార్వభౌమత్వం వంటి విలువలు గుర్తు చేస్తుంది. దేశ పట్ల మన బాధ్యతలను గుర్తు చేస్తుంది. మన తరం వారికి మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా ఈ విలువలు బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిలోను ఈ రోజు జాతీయ పతాక ఆవిష్కరణ, దేశభక్తి గీతాలు, నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో దేశభక్తి, ఏకతత్వం చాటుతున్నాయి. మన కర్తవ్యం ఏమిటి? స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలను వృథా చేయకుండా, మనం అందరూ నైతిక విలువలతో, క్రమశిక్షణతో, సమాజ సేవ పట్ల కట్టుబాటుతో జీవించాలి. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, జాతిని గర్వపడే స్థాయికి తీసుకెళ్లాలి. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ముందుకు సాగుతూ, భవిష్యత్ తరాలకు బలమైన భారతదేశాన్ని అందించాలి.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వాతావరణ శాఖ మెదక్ జిల్లా కు రెడ్ అలెర్ట్ ప్రకటించిడంతో







-భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు

-దూప్ సింగ్ తాండ బ్రిడ్జిని, పోచారం డ్యామ్ ను పరిశీలించిన

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,

-మెదక్ జిల్లా ఎస్పీ డివి. శ్రీనివాసరావు,

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,14 (తెలంగాణ పత్రిక):

వాతావరణ శాఖ మెదక్ జిల్లా కు రెడ్ అలెర్ట్ ప్రకటించిడంతో హవేలీ ఘనాపూర్ మండలంలోని వాడి గ్రామపంచాయతీ పరిధిలోని దూప్ సింగ్ తాండ వద్ద బ్రిడ్జి నీమరియు పోచారం డ్యామ్ ను గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.ఎస్సై లు,సిఐలు, అందరూ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ కంట్రోల్ రూమ్ ను (091 87126 57888) ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా అత్యవసర పరిస్థితులను ఎదురుకోవడానికి 4 క్యూ ఆర్ టి పార్టీలు మొత్తం 60 మంది సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయం నందు సిద్ధంగా ఉంటారు.ఏడుపాయల వన దుర్గామాత ఆలయం వద్ద నీటి ప్రవాహం పెరుగుతున్నందున అక్కడ ప్రమాదం పొంచి ఉన్న ప్రదేశంలో పీకేట్లను ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలో 11 ప్రమాదకర ప్రదేశాలను గుర్తించడం జరిగింది. ప్రమాదాలు జరగకుండా ముందస్తూ చర్యలో బాగంగా పీకేట్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ ఎస్పీ సూచించారు.

# పత్తి పంటలో వర్షపు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలి

-వరంగల్ ప్రాంతీయ కేంద్ర పరిశోధన శాస్త్రవేత్తలు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 14 (తెలంగాణ పత్రిక):

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంటలు సాగు చేస్తున్న రైతులు పంట చేలలో వర్షపు నీటి నిలువలు లేకుండా జాగ్రత్త పడాలని వరంగల్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వీరన్న డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రమ్య, మొగుళ్లపల్లి మండల వ్యవసాయ అధికారి పి సురేందర్ రెడ్డిలు సూచించారు. మొగుళ్ళపల్లి మండలంలో ఇటీవల ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురువారం స్థానిక మండల వ్యవసాయ అధికారి పి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వీరన్న, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రమ్యతో కలిసి మొగుళ్ళపల్లి మండలంలో పత్తి, వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మండలంలో సాగు చేస్తున్న పత్తి ,వరి, మొక్కజొన్న పంటల వద్ద ఉన్న రైతులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో కురుస్తున్న అతి భారీ వర్షాలకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల పలు సూచనలు అందించారు. పత్తి పంటలో ప్రస్తుతం కురుస్తున్న వర్షపు నీటిని చేనులో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు బయటకు తీసివేయాలని, పత్తి పంట అధిక వర్షాలకు గురైనప్పుడు ప్రతి మొక్క పెరుగుదలకై 19:19:19 పాలిఫీడ్ లేదా 13:0:45 మల్టీకే పోషకాలను లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలని, వర్షాలు



తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియాతో పాటు 20 కిలోల మెరువట పోటాష్ ఎరువులను భూమిలో మొక్కకి 4 అంగుళాల దూరంలో మొదల దగ్గర వేసుకోవాలని, అలాగే పత్తి చేనులో గుంపులు గుంపులుగా మొక్కలు ఎండిపోవడం లేదా వాలిపోవడం గమనించినట్లయితే వేరు కుళ్ళు లేదా భావించి మొక్కలు మొదల చుట్టూ వేరు బాగా తడిచేటట్లు లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును పోసుకోవాలని, పత్తి చేనులో అధికత్తమ ఉన్నప్పుడు ఎకరాకు 10 కిలోల ఏరియాతో పాటుగా 400 నుండి 5 గ్రాముల కార్బన్డజిం ం మాన్కోజేబ్ కలుపుకొని మొక్క మొదల దగ్గర వేసుకుంటే పార విల్ట్ ను తగ్గించుకోవచ్చునని శాస్త్రవేత్తలు అన్నారు. ప్రస్తుతం వాతావరణంలో గాలి అధిక తేమతో ఉన్నందున పత్తిలో ఆల్టర్నేరియా ఆకుమచ్చ, అసికోకైట బ్లైట్ వచ్చే అవకాశం ఉంది, కావున మల్టీకే లాంటి పోషకాలతో పాటుగా క్యాప్టన్ం హెక్సకోనజోల్ 1.5 గ్రాములు లేదా ప్రోపీకొనుజోల్ 1 మిల్లీలీటర్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే నివారించవచ్చునని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. అలాగే వరి పంటలో ఒకవేళ వరి నారు ముదిరినట్లయితే రైతు సోదరులు తప్పకుండా కొనలు తుంచి నాటు వేసుకోవాలి. దీని ద్వారా కాండం తొలచు పురుగు గుడ్లను నిర్మూలించుకోవచ్చన్నారు. నాటు వేసిన 20-25 రోజుల తర్వాత ఎకరానికి 8 నుండి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు తప్పకుండా వేసుకోవాలి తద్వారా కాండం తొలుచు పురుగును నిర్మూలించవచ్చన్నారు. కావున రైతు సోదరులు పైన సూచించిన సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని శాస్త్రవేత్తలు పలు గ్రామాల రైతులకు సూచించారు. అలాగే పత్తి పంటలో నీరు నిలబడి మొక్కలు వదలిపోయిన చోట కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు, మరియు ప్లాంటమైసిన్ ఒక గ్రామ్, 10 లీటర్ల నీటితో కలిపి మొక్కల మొదలు దగ్గర పోయాలని, అదేవిధంగా రసం పీల్చే పురుగు ఉధృతి ఉన్నచోట ఇమిడాక్లోఫ్రైడ్ 2.5 మిల్లీలీటర్లు 10 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలని, గులాబీ రంగు పురుగు ఉధృతి గమనించడం కోసం లింగాకర్షక బట్టలు పెట్టుకోవాలని, అదేవిధంగా మొక్కజొన్నలో మువ్వ పురుగు ఉన్నచోట ఇమమెక్టిన్ బెంజోట్ నాలుగు మిల్లీలీటర్లు 10 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు. పెసర పంటలో క్లోరాంత్రిని రోల్ 60 గ్రాములు ఒక ఎకరానికి స్ప్రే చేయాలని, వరి పంటలో నీరు తీసివేసి 35 కిలోల యూరియా, 15 కిలోల పోటాష్ వారం రోజుల్లో రెండు దాఫాలుగా వేసుకోవాలని, అదేవిధంగా వరిలో తుంగ నివారణ కోసం 500 మిల్లీలీటర్ ఒక ఎకరానికి స్ప్రే చేయాలని రైతులకు తెలపడం జరిగిందన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టామని







-మెదక్ జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

-మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,14 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండెందుకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటళ్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్స్, బస్సులు, వ్యాపార సముదాయాలు, బ్యాంకులలో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ తో పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ తనిఖీలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించగలరని సూచించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోడీ చేసిన ఓటు చోరీ రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే ఎమ్మెల్యే జీఎస్సార్

- బీజేపీని గద్దె దించేంత వరకూ కాంగ్రెస్ పోరాటం ఆగదు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 14 (తెలంగాణ పత్రిక):

లోకసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం



వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు లిగండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకరి ఓటు దొంగలించడం అంటే ఒకరి హక్కులను దొంగలించడమే అన్నారు.మోడీ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చేసిన ద్రోహం అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, జిల్లా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసిన సీడ్స్‌మెన్ అసోసియేషన్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 14:



సెప్టెంబర్ మాసంలో నిర్వహించనున్న సీడ్స్‌మెన్ అసోసియేషన్ యొక్క 30వ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆహ్వానించుటకు మానకొండూర్ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సీడ్స్ మెన్ అసోసియేషన్ సభ్యులు జూబ్లీహిల్స్ లోని నివాస గృహంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిశారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సీడ్స్‌మెన్ అసోసియేషన్ ఆహ్వానాన్ని మన్నించి హాజరు అగుటకు సంసిద్ధతను తెలియచేసారు. ఈ కార్యక్రమము లో సీడ్స్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి ఎన్ వి రామకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్ రమేష్ రెడ్డి, కార్యదర్శి శ్రీ ఎ. రఘు వాసు, కోశాధికారి శ్రీ వి శ్రీనివాస్, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శ్రీ. రామిడి తిరుమల్ రెడ్డి మరియు డైరెక్టర్ శ్రీ. ఆర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 14.



పోతంగల్ మండల కేంద్రంలోని కోడిచర్ల మంజీర నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్ ను కొడిచర్ల గ్రామ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి, ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సునీల్ తెలిపారు. అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక వాహనాలను సీజ్ చేసి ట్రాక్టర్ యజమానులపై డ్రైవర్లపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సునీల్ హెచ్చరించారు.

## మెప్మా ఆర్పీల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి




రాయికల్ ఆగష్టు 14(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న మెప్మా ఆర్పీలు గురువారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ,ఆరు నెలల జీతాలు, బకాయిలు చెల్లించి, పిఆర్సి అమలు చేయాలని, జీవో నం.164 ప్రకారం గౌరవ వేతనాలు ఇవ్వాలని, గత పిఆర్సి ప్రకారం 30 శాతం వేతన పెంపు,బీమా రక్షణ, ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్‌లో ఉన్న ఈసీఈ బకాయిలు తక్షణం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధ్యక్షురాలు గాజంగి అనిత, కార్యదర్శి వేగ్యారపు రమ్య, కోశాధికారి తీగుళ్ల జయసుధ, సహాయ కార్యదర్శి అనూష, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీ అధికారిగా ఎన్నికైన ఎంపీఓ వెంకటేశ్వరరావు

పినపాక,, ఆగష్టు 14(తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న కంటిపూడి వెంకటేశ్వరరావు సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బర్లిఫిట్, ప్రగతి మైదాన్ నందు జరగనున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకోవటం చాలా సంతోషాన్ని కలిగించడమే కాకుండా ఉద్యోగ బాధ్యతల పట్ల మరింత అంకితభావంతో పనిచేయడానికి దోహదపడుతుందని, అవార్డు అందుకోవడంలో పినపాక మండల ప్రజల సహకారం వారి తోడ్పాటు మరువలేనిదని. ఉన్నత అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, 23 గ్రామ పంచాయతీల సెక్రటరీలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక GENERAL NEWS

# పేకాట రాయుళ్ల అట కట్టిస్తున్న మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు

-పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

-పోలీసుల అదుపులో 12 మంది 74,464/- రూపాయలు స్వాదీనం

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,13 (తెలంగాణ పత్రిక):



జిల్లా ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట రమణ కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.74,464/- రూపాయలు, 19 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మెదక్ టౌన్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది.

# రైతులను బిజెపి ప్రభుత్వం దగాచ

తెలంగాణ పత్రిక హుస్నాబాద్, 14



సిద్దిపేట జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వరి,మొక్కజొన్న, పత్తి పంటలు 5 లక్షల ఎకరాలలో సాగు చేయడం జరుగుతుంది. ఇట్టి పంటలకు సంబంధించి కేంద్రము లో ఉన్న బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ప్రభుత్వం జిల్లాకి ఇప్పటికే 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా సప్లై చేయవలసి ఉన్నది. కానీ ఇప్పటికీ సరిపడే యూరియా పంపక నానో యూరియా, డి ఏ పి రైతులు వాడితే ఎక్కువ పంట దిగుబడి వస్తదని, కాలుష్యం ప్రభావం తగ్గుతుందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చెప్పడం జరుగుతుంది. కానీ వాస్తవానికి రైతులకు ఎటువంటి అవగాహన కార్యక్రమాలు పెట్టక వివిధ రాష్ట్రాలకు ఏకపక్షంగా కోత విధించడం వల్ల రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. వాస్తవానికి నానో యూరియా, %ణ ొూ ా% వల్ల అధిక దిగుబడి లాభాలు జరిగినట్టు ఇప్పటికి శాస్త్రవేత్తలు కంపెనీలు ఎక్కడ వారి పరిశోధనలో తేల లేదు. నివేదికలు కూడా ఇవ్వలేదు. అదేవిధంగా రైతులకు వాస్తవ ధర యూరియాకు 2800 ఉంటే గత ప్రభుత్వాలు, ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం 270/- యూరియా అందించడం జరుగుతుంది. 90 శాతం సబ్సిడీ ఇవ్వడం వల్ల ప్రజల మీద భారం పడకుండా రైతులు పంటలు పండించడం జరుగుతుంది. అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులకు 60%శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. కానీ కాంగ్రెస్, బిజెపి అంతర్గత రాజకీయ కక్షలను సబ్సిడీ ఎత్తివేసటానికి బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో కూడా 20 వేల కోట్ల కేటాయింపులు తక్కువగా చేయడం జరిగింది. గతంలో బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను కూడా తీసుకురావడం జరిగింది. రైతులకు ఇచ్చే సబ్సిడీలు తొలగించుకునేందుకే కేంద్ర ప్రభుత్వం హడావుడిగా రైతులను తప్పుదోవ పట్టించడం జరుగుతుంది. వెంటనే ఇట్టి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు రైతులకు సరిపడే యూరియా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బిఎస్పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, రైతులు కాశ వేణి ఓదాయ్య, దొంతర వేణు రాములు, మల్లయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.ద

# సంగారెడ్డి తార డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలపై దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ

సంగారెడ్డి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం...



సంగారెడ్డి తార ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్, విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలపై శరీరం మెదడు, నరాలపై తీవ్ర ప్రభావం చూపి, వ్యక్తిని శారీరకంగా, మానసికంగా నిర్వీర్యం చేస్తాయని ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ రైతా సమాజం లక్ష సాధనలో అందరూ భాగస్వాములు కావాలని, చెడు పరమాలపై అవగాహనతో వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థినీ విద్యార్థులు ధైర్య సాహసాలకు ఓర్చుకుని డిగ్రీ చేస్తున్నటువంటి విద్యార్థులకు నేను చెప్పదలచినది ఏమనగా. ప్రతి ఒక్క విద్యార్థి మాదక ద్రవ్యాల పై దూరంగా ఉండాలని అలాగే డ్రగ్స్ మరియు ఆల్కహాల్ వంటి గంజాయి వంటి పదార్థాలను ముట్ట రాదని ఆయన తెలిపారు. వీటిని అలవాటు చేసుకుంటే ఆరోగ్యం ఖరాబ్ అవుతుందని అలాగే మనం చేసినటువంటి ప్రతిజ్ఞలో డ్రగ్స్ రైతా సమాజాన్ని లక్ష సాధనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఇలాంటి ప్రతిజ్ఞలు చేసి మనము చేపట్టినటువంటి సమాజాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు. పదిమందిలో పేరు తెలుసుకోవాలంటే కృషి పట్టుదల ఉన్నప్పుడే పదిమందిలో పేరు వస్తుందని ఆయన తెలిపారు. అందరూ ప్రయత్నిస్తే కానీ లేదని అలాంటప్పుడు మనందరం ప్రతిజ్ఞ చేసి డ్రగ్స్ రైతా సమాజంగా నిర్మిద్దామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాలంటీర్లు క్యాడేట్లు పాల్గొన్నారు.

# మండలంలోని గ్రామ పంచాయతీల్లో పూర్తిగా పడకేసిన పారిశుధ్యం







-పత్తకు లేని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు

-నిధుల కొరతతో చేతులెత్తేసిన గ్రామపంచాయతీ కార్యదర్శులు

-సర్పంచులు లేక కుంటుపడిన గ్రామ అభివృద్ధి

వాంకిడి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో మొత్తం 29 గ్రామ పంచాయతీలున్నాయి గ్రామ పంచాయతీల్లో 35 గ్రామాలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలనలో పల్లెలు సమస్య లతో సతమతమవుతున్నాయి. ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయింది. నిధులు రాక, పాలక వర్గాలు లేక గ్రాపంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడి పాలన అస్తవ్యస్తంగా మారింది. ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదు.దాంతో పూర్తిభారం పంచాయతీ కార్యదర్శుల పైనే పడింది. పరిశుభ్రతే లక్ష్యంగా చెత్త సేకరణ కోసం గత ప్రభుత్వం అన్ని పంచాయతీలకు ట్రాక్టర్లను కొనుగోలు చేసింది. గ్రామ జనాభాకు అనుగుణంగా ట్రాక్టర్‌తోపాటు ట్రక్కు, ట్యాంకర్‌ను సైతం అందించారు. పచ్చదనం- పరిశుభ్రతకు నిలయంగా గ్రామాలను తీర్చిదిద్దేందుకు గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలిచ్చాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెత్త సేకరణ వ్యవస్థ కుప్పకూలింది. గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పంచాయతీలకు ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారింది. ఇంతకాలం నెట్టుకొచ్చిన కార్యదర్శులు సైతం చేతులెత్తేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం గ్రామాల్లో చెత్త సేకరణ కూడా చేయించ లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అస్తవ్యస్తంగా పారిశుధ్యం**

గత ప్రభుత్వం పల్లెప్రగతి ద్వారా 15 రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలువల్లో పూడికతీతలు, పిచ్చిమొక్కలు తొలగించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా పల్లె ప్రగతిని పట్టించుకోక పోవడంతో పల్లె పాలన అస్తవ్యస్తమైంది. ప్రకృతి వనాలు, హరిత హారంలో నాటిన మొక్కలు సైతం నీరు లేక మోడు బారి పోయాయి. వర్షాకాలం వచ్చినప్పటికీ అధికారులు పల్లెల వైపు కన్నెత్తి చూడకపోవడంతో డ్రైనేజీల్లో మురుగునీరు పారుతూ ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడం, మురుగునీరు రోడ్డుపై ప్రవహిచడం, రోజుల తరబడి వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారిపోయాయి.ప్రతి ఏడాది వర్షాకాలం లో గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు మరియు మండల కేంద్రంలోని కాలనీలకు పారిశుద్ధ్య కార్మికులతో మోరీ లలో మరియు రహదారుల గుండా బ్లీచింగ్ చేసేవారు. దోమలు పెరగకుండా గ్రామపంచాయతీలో (ఫాగ్ మషిన్) పొగ యంత్రం ద్వారా గ్రామం మొత్తం పొగను పారిశుద్ధ్య కార్మికులు వదిలేవారు. కాని ఈ ఏడాది ఇప్పటి వరకు కొన్ని కాలనీల్లో బ్లీచింగ్ చేశారు. గ్రామాల్లో దోమల నివారణ కు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం తో దోమలు ఈగలు పెరిగి, కాలనీల్లో గ్రామాలలో విపరీతముగా పెరిగి విలాయ తాండవం చేస్తున్నాయి. దాంతో మలేరియా,టైఫాయిడ్ వంటి విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఏడాదికి పైగా అందని బిల్లులు.. సర్పంచుల పదవీకాలం పూర్తయిన తర్వాత బిల్లులు అందక కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధి స్తంభాలకు విద్యుత్ దీపాలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ చాలా గ్రామాల వీధి స్తంభాలకు దీపాలు కూడా సరిగా లేవు. బ్లీచింగ్ పౌడర్ కూడా ప్రభుత్వం పంపలేని పరిస్థితి ఏర్పడింది దాంతో వర్షాకాలం దాటుతున్న ఈ గ్రామాల్లో కూడా బ్లీచింగ్ చేయని పరిస్థితి నెలకొన్నది. ఒక పక్క బోర్లు మోటార్లు బాగు చేయించడం, పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతును చేయించడం చేశారు. ఎఫ్.డీ.ఎఫ్ నిధులు వస్తాయని అధికారులు చెప్పడంతో పనులు చేయించి ఏడాదికాలంగా కార్యదర్శులు ఎదురుచూస్తున్నారు. సమస్యలను పరిష్కరించాలి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, గ్రామపంచాయతీ కార్యదర్శులకు నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేసి గ్రామాల్లో పారిశుధ్యం సమస్యను పరిష్కరించాలని, పల్లె ప్రగతి పనుల ద్వారా పనులు చేపట్టి పల్లెలను బాగు చేసి, అభివృద్ధికి పాటుపడేలా చేయాలని,

మరియు ఆలస్యం చేయకుండా గ్రామాల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాలు కోరుకుంటున్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకి వినతి

-పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసే విధంగా.

-ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని టిపిడిఎంఏ ప్రతినిధుల బృందం విజ్ఞప్తి చేశారు.

నర్సంపేట ఆగస్టు 14 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు కి వినతిపత్రం అందించిన నర్సంపేట యాజమాన్యమిత్రులు .పెండింగ్ లో ఉన్న ఫీజు రీంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుక రావాలని వారిని కోరిన. టిపి డిఎంఏ.ప్రతినిధులబృందం . అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి పెండింగ్ బకాయిలు. ఏప్రిల్ నుండి ఇస్తామని మాట ఇచ్చిన నేటికి. 5నెలలు గడిచిపోయిన.కనీసం ఒక్క మాట కూడా మాట్లాడుట లేదు అని వారు, హరీష్ రావు కి విన్నవించారు.ప్రభుత్వ పెద్దలను కలిసే అవకాశం కూడా ఇవ్వడం లేదు అని వారికి విజ్ఞప్తి చేశారు.కావున ప్రభుత్వానికి మా సమస్య తెలుప వలసినదిగా వారికి వివరించారు.హరీష్ రావు ని కలిసినవారిలో సిద్దార్థ కళాశాల బృందం నల్ల సుధాకర్ రెడ్డి.పరమేశ్వర్. వీరమల్ల మాధవ రెడ్డి.మాతంగి అనిల్ . ఆచార్య కళాశాల యాజమాన్యం. జీజుల సాగర్ .బాలాజీ కళాశాల నుండి.తాడిగోపుల ప్రవీణ్ గిర్ని బావి కళాశాల యాజమాన్యం.తిరుపతి. యాకుబ్. భద్రకాళి కళాశాల నుండి.మనోహర్. ఎస్సార్ .కళాశాల నుండి.సనత్ కుమార్.

# పేదల ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఏఎంసీ భాగం

-ఇందిరమ్మ ఇంటి దర్వాజా ప్రతిష్టాపన కార్యక్రమ0లో ఏఎంసీ నీరజా ప్రభాకర్ చౌదరి

-బేస్మెంట్ బిల్లులు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యం అవుతున్నాయని తెలిపిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాసరావు.

కల్లూరు ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)





కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న 6 గ్యారంటీ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు పథకం నిరుపేదలైన పేద ప్రజలకు సొంత ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకునే భాగ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందిస్తూ పేదల ఇంటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వంగా ప్రజల్లో వెలుగుతోంది. అందులో భాగంగా ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ వీధి నందు ఖమ్మంపాటి దేవిక నాగరాజుల ఇంటి దర్వాజా ప్రతిష్టా కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి భాగం నీరజా ప్రభాకర్ చౌదరి దంపతులు హాజరయ్యారు. దర్వాజా ప్రతిష్ట కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్టించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ0 కేవలం పేదల ప్రభుత్వం అని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందు చూపుతో అమలుపరుస్తున్న ఇందిరమ్మ ఇంటి మొదటి దఫా ఇంటి నిర్మాణాలు బేస్మెంట్ స్థాయిలో పూర్తి అయి ఉన్నాయి. అందులో భాగంగా ఈరోజు శాంతినగర్ లో ఇందిరమ్మ ఇంటి దర్వాజా ప్రతిష్టాపన కార్యక్రమం చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఇలాంటి పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమని వారు అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి ఆద్యం పోసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏ ఒక్కరూ మర్చిపోకూడదని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వ పార్టీ నాయకులను మీరందరూ సపోర్ట్ చేసి గెలిపించుకుంటే , ముందు ముందు ఎన్నో ప్రయోజనాలు వీది వీధినా, వాడ వాడలా జరుగుతాయని ఈ సందర్భంగా వారు అన్నారు. స్థానిక అధికారులతో చర్చించి ఇందిరమ్మ ఇంటి బిల్లుల సమస్యను సకాలంలో పరిష్కరిస్తామని అన్నారు. ఏఎంసీ చైర్మన్ రాకతో దేవికా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తపరిచారు, వారికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వర్లు, శాంతినగర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ఖమ్మంపాటి వీరయ్య, పాస్టర్ గుర్రాల సత్యానందం, గౌడిపేరు జీవన్, నాయకులు ఉస్మాన్, తురాబలి, దామాల సురేష్, కోట శ్రీను, నడ్డి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి దేవదాసు, నన్నేపోగు బాబు, ఖమ్మంపాటి అప్పారావు, స్థానిక మహిళలు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వర్షాకాలం.. సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

**– ఎమ్మెల్యే రాగమయి దయానంద్,**

కల్లూరు ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)

వర్షాకాలం.. సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వరుసగా కురుస్తున్న వర్షాలతో ఒకవైపు, సీజనల్ వ్యాధులు మరోవైపు పలు ప్రాంతాల వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వీటిని అరికట్టేందుకు.. నగరాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవాలి. కలుషితనీరు కారణంగా క్రిమికీటకాలు పెరిగితే కీటకజనిత వ్యాధులు, అతిసారం, విషజ్వరాలు వ్యాప్తి చెందుతాయి. ముఖ్యంగా గిరిజన గూడేలు, తండాల వారు అనారోగ్యం బారినపడి ఆసుపత్రుల బాట పట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ఐదు మండలాల ప్రభుత్వ వైద్యులతో త్వరలో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యులు, నర్సులు సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని కోరారు, విద్యార్థిని, విద్యార్థులు యువత వృద్ధులు, మహిళలు, ప్రత్యేకించి దివ్యాంగులు వివిధ ప్రాణాంతకమైన వ్యాధులతో ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చినప్పుడు తక్షణం స్పందించి వారికి తగిన చికిత్స అందించాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వ వైద్యులను ఆదేశించారు. విద్యార్థిని విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది, అంబులెన్స్ అన్ని వేళలో అందుబాటులో ఉంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వ వైద్యులను



ఉద్దేశించి మాట్లాడారు,

# నరసింహ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు ఈసి శేఖర్ గౌడ్(మామ)**

మంచాల ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక ):-

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరసింహ మరణం పార్టీకి తీరనిలోటు అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసి శేఖర్ గౌడ్(మామ) అన్నారు.మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కట్టనరసింహ గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఈసి శేఖర్ గౌడ్ మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరెహన్మంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి గురువారం నరసింహ ఇంటికి చేరుకొని మృతదేహం పై పూలమాల వేసి నివాళు



లర్పించారు.ఈ సందర్భంగా ఈ సి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కట్టనరసింహ అందరితో కలసి మెలసి ఆప్యాయంగా మాట్లాడేవాడు అన్నారు.నరసింహ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్,ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్,పాంబల బుగ్గ రాములు,ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా,కార్యదర్శి దసరామోనిరమేష్,సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు తలరి కృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహ గౌడ్,బుట్టి కృష్ణ,మార బౌరమ్మ లక్ష్మణ్,నాయకులు కావలి రమేష్,అంతటి రాజు గౌడ్,మార సురేష్,నూకం నగేష్,అర్ల శ్రీకాంత్,యండి ఆశ్రఫ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రామవరం మార్కెట్ సెంటర్ లో గుంతలను పూడిపిస్తున్న సిపిఐ నాయకులు

కొత్తగూడెం ఆగష్టు 14 ఆర్ సి ( తెలంగాణ పత్రిక)

రామవరం పట్టణ ప్రాంతంలో ఇంటింటికి నీటిని అందించే క్రమంలో మిషన్ భగీరథ పైపులు వేయటం కోసమై రామవరం మార్కెట్ సెంటర్ నందు రోడ్డు మధ్యలో పొక్లిన్తో సి సి రోడ్డును తవ్వి పైపులు వేసి అదే మట్టితో కుంటను కూర్చోడం వల్ల ఇటీవల కురిసిన వర్షాల వల్ల మట్టి మొత్తం లోనికి దిగబడి సీసీ రోడ్డు గొయ్యి లాగా ఏర్పడి చాలామంది బాటసారిలు పడిపోవడం జరిగింది. కార్పొరేషన్ వారు గానీ మిషన్ భగీరథ కాంట్రాక్టర్ గాని పట్టించుకోకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్న సమాచారం తెలిసిన వెంటనే స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులను మందలించడంతో యుద్ధ ప్రాతిపదికన గుంటలు కూర్చోటం జరిగిందని సిపిఐ



జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ మున్సిపల్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ విషయంపై మునిగడప వెంకటేశ్వర్లు సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది ఏర్పడే ఈ సమస్య తక్షణమే తీర్చకపోతే జరగబోయే పరిణామాలకు కాంట్రాక్టర్ బాధ్యుడు అవుతాడని అన్నారు. శాసనసభ్యుల అధికారులకు ఇచ్చిన ఆదేశానుసారం సంబంధిత కాంట్రాక్టర్ సదరు గొయ్యిలను సిమెంట్ యాస్ తో పూడ్చడానికి వారి సిబ్బందిని పంపించడం జరిగింది అని ఆయన తెలిపారు .రోడ్డుపూడ్చే కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామవరం బ్రాంచ్ కార్యదర్శి మల్రి గోపికృష్ణ, కొత్తగూడెం టు టౌన్ ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామవరం సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు అజ్మీరా బాలాజీ నాయక్,లు గుంతలు పూడ్చే పనులను పర్యవేక్షించారు. భవిష్యత్తులో పైప్ లైన్ వేయడానికి మిషన్ భగీరథ కాంట్రాక్టర్ వస్తే గొయ్యి తీసిన వెంటనే కాంక్రీట్ తో పూడ్చాలని బాటసారులకు ఇబ్బంది కలగకూడదని అందుకు జాగ్రత్త పడాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ పై ఉన్నదని వారికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది.

## హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ ఆర్మీ సైనికులను సన్మానించిన బీజేపీ నాయకులు

అక్కన్నపేట్ మండల్.14=తెలంగాణ పత్రిక.

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని "హర్ ఘర్ తిరంగా అభియాన్" కార్యక్రమంలో భాగంగా నందరం గ్రామానికి చెందిన ఆర్మీ రిటైర్డ్ సైనికుడు శ్రీ. కరివేద సంజీవరెడ్డి రెడ్డి గారు కట్కూర్ గ్రామానికి చెందిన ఆర్మీ ఆఫీసర్ పంజా సదానందం . ఆర్మీ జవాన్ వినోద్ గార్లు ఆర్మీలో చేరి, అనేక హోదాలో పని చేయగా, వారు ఈ దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కోనియాడుతూ, గౌరవిస్తూ వారిని మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారి అధ్యక్షతన బీజేపీ నాయకులతోబి కలిసి సంజీవరెడ్డి సదానందం వినోద్ గార్లను శాలువాతో సన్మానించి, యువత రానున్న రోజులలో ఆర్మీలో చేరి దేశ సేవకై ముందుండాలని వారు కోరినారు.

వారు మాట్లాడుతూ మా సేవలను మమ్ములను గుర్తించి సన్మాన కార్యక్రమం చేసిన బిజెపి పార్టీ పెద్దలకు బిజెపి పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపినారు. ఇలానే సైనికులని గౌరవిస్తూ వారి సేవలకు గుర్తు చేసి ప్రతి ఒక్క సైనికుడు వారి కష్టాల్లో దేశం కోసం పాడుపడితే వారికి కృతజ్ఞత భావంతో మీరు చూపిన ప్రేమను రాగం ఎంతో గొప్పది అని చెప్పేసి వారు కొనియాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణ కంటి నరేష్ మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ మడక రవికుమార్ తాజా మాజీ సర్పంచ్లు జిల్లాల అశోక్ రెడ్డి సందబోయిన కుమార్ .బానోత్ రవీందర్. కట్కూర్ పిఎసి చైర్మన్ పంజా రాజ కొమురయ్య. బిజెపి నాయకులు ఇరుగుదిండ్ల రాజకుమార్. జంగపల్లి శ్రీనివాస్ చందుపట్ల నాగరాజు వేముల ప్రసాద్ సలేంద్ర తిరుపతి ముఖిస సమ్మిరెడ్డి. బోడిగ ప్రవీణ్. పల్లె ప్రభాకర్ రెడ్డి .పంగ శ్రీనివాస్ రెడ్డి, నేరేళ్ళ రమేష్. యాదగిరి చెరుకు రాజు . తదితరులు పాల్గొన్నారు. జై జవాన్ నినాదాలతో వారికి సన్మాన కార్యక్రమం చేయడం



చాలా సంతోషం.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 14 (తెలంగాణ పత్రిక):

భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. భూపాలపల్లి వైపు వెళ్తుండగా జాతీయ రహదారి మోరాంచపల్లి బ్రిడ్జి సమీపంలో ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి జారిపడిన మహిళా వ్యక్తిని గమనించారు.ఆయన వెంటనే తమ వాహనాన్ని ఆపి బాధితుడి వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.అనంతరం అక్కడికే అంబులెన్స్‌కు ఫోన్ చేసి అతడిని తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.డాక్టర్లను సంప్రదించి,అత్యవసర వైద్యం అందించాలని ప్రత్యేకంగా సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మనిషి ప్రాణం కంటే విలువైనది ఇంకేమీ లేదు. ఎవరైనా ఇబ్బందిలో ఉన్నప్పుడు సహాయం చేయడం మన కర్తవ్యం" అన్నారు.



# జాతీయ జెండాలు పంపిణీ

**-శ్రీవివేకానంద పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో**



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 14.

కోటగిరి మండల కేంద్రంలోని హర్ ఘర్ కి తిరంగా కార్యక్రమంలో భాగంగా శ్రీ వివేకానంద విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు జాతీయ జెండాలను వివేకానంద హై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమము సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని మాట్లాడుతూ..... జాతీయ సమైక్యతను చాటి చెప్పేందుకు శ్రీ వివేకానంద హై స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోగినేని హనుమంతరావు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీ కే వో సీ టు అధికారులకు పిఆర్పి వెంటనే చెల్లించాలి.



మణుగూరు ఆగష్టు 14, తెలంగాణ పత్రిక..

పీకే ఓ సి 2 మణుగూరులో సీఎంఓ ఏఐ ఆధ్వర్యంలో పీకే ఓసి 2 లో అధికారులు పి ఆర్ పి విషయంపై మైంన్ దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియ జేస్తూ విధులకు హాజరైనట్లు ఓ సీటు ఫిట్ సెక్రటరీ శనిగరపు కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి బొగ్గు ఉత్పత్తికై అహర్నిశలు కష్టపడుతున్న అధికారులకు పిఆర్పి చెల్లించడం పై నిర్లక్ష్యం గా వహించడం సరికాదని సూచించారు. ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించే అధికారుల కష్టాన్ని గుర్తించి పిఆర్ పి వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పీకే ఓ సి టు మేనేజర్ సురేష్ కుమార్ అడిషనల్ మేనేజర్ రామ్ శంకర్.బాంగ్యా. నరేష్ సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు అండర్ మేనేజర్స్ బాబ్జి సుధాకర్ బాబు ఎం యుగంధర్ ఇంజనీర్ చక్రవర్తి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కూడా మద్దతు తెలియజేస్తూ ఏ ఐ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ వై రామ్ గోపాల్ ఓసి టు పిట్ సెక్రెటరీ శనిగరపు కుమారస్వామి పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన

**-కురిమెళ్ళ శంకర్ టీజేఎంయు జిల్లా అధ్యక్షులు**



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 14 ఆగస్టు ( తెలంగాణ పత్రిక )

ఈనెల 23న భద్రాచలం లో గల గిరిజన అభ్యుదయ భవన్ నందు తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రెండవ మహాసభకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడమైనది జర్నలిస్టుల సమస్యలకు తప్పకుండా పరిష్కారానికి నా వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు . తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గుణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్, ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, జిల్లా ఇన్చార్జ్ సామల ప్రవీణ్, చంద్రగిరి అపర్ణ, పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలు భేఖాతర్

మఠంపల్లి, ఆగస్టు 14(తెలంగాణ పత్రిక)



భారీవర్షాల సూచనతో ప్రభుత్వం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలన్నిటికీ సెలవు ప్రకటించిన మఠంపల్లి మండలంలో కలెక్టర్ ఆదేశాలను లెక్కచేయకుండా పాఠశాలలకు సెలవు ప్రకటించకుండా యధావిధిగా కొన్ని ప్రవేటు పాఠశాలలను నడిపిస్తుండంతో మండల విద్యాధికారి అసమర్థత అని పలువురు ఆరోపిస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీస్ ధర్నా

-పాల్గొన్న ఐ ఎన్ టి యూ సి కాంట్రాక్ట్ కార్మికులు, జెట్టి మోహన్



కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 14 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈరోజు రాష్ట్ర సెక్రటరీ. జనక్ ప్రసాద్, ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజక్, ఆధ్వర్యంలో జీఎం ఆఫీస్ నందు పలు సమస్యలు పరిష్కారానికై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న సింగరేణి సొంత ఇంటి కల మెడికల్ బోర్డులో మార్పులు కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇలాంటి మరెన్నో సమస్య లు పెండింగ్ లో ఉన్నాయని ఈ సమస్యలపై ఐఎన్టీయూసీ అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించని యాజమాన్యం నిరంకుశ వైఖరికి నిరసనగా అన్ని ఏరియా జిఎం ఆఫీస్ లో నందు ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మిక నాయకులు జెట్టి మోహన్, మాద శ్రీనివాస్,వాసపల్లి వినయ్ దుర్గ, కుమార్, మల్లికార్జున్, గంగారం పురుషోత్తం,మోహన్, నాగయ్య, విద్యాసాగర్,సారయ్య,స్వామి, సాయి, శ్రీను, ప్రశాంత్, ఐలయ్య, పరమేష్,బాలయ్య,రమేష్, నిరంజన్, సురేష్, రమేష్,వినోద్, బాబురావు,ముల్స్ రాహుల్, తదితర కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిన్నెర రమేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి ఆగష్టు 14 (తెలంగాణ పత్రిక)



పట్టణంలోని శ్రీనిధి హాస్పిటల్ లో వేంసూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కిన్నెర రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వయంగా హాస్పటల్ కి వెళ్లి గాయపడిన రమేష్ ను పరామర్శించారు. అనంతరం ఆయన మెడికల్ రిపోర్ట్స్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఒక కార్యకర్త కోసం స్వయంగా ఎమ్మెల్యే హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో ఘనంగా తిరంగ యాత్ర

అనంతగిరి : ఆగష్టు 14 (తెలంగాణ పత్రిక)



ఎంతోమంది సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వారందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అని హర్ ఘర్ తిరంగా యాత్ర అనంతగిరి మండల ఇంచార్జ్ వెంకటేష్ బాబు అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో గురువారం భాజపా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా మహనీయులు అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూలమాల వ వేసి భాజపా నాయకులు, కార్యకర్తలు మువ్వన్నెల పతాకాలతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిద్దయ్య, యాకూబ్ ,వికాస్ రెడ్డి ,ఓరుగంటి పురుషోత్తం, రాధాకృష్ణ ,కొల్లు రవి, శ్రీను, భూమా, శ్రీను, మారుతి కొండయ్య, భూత అధ్యక్షులు మండల నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ నేషనల్ సెక్రటరీ గా మద్దిశెట్టి,

సత్తుపల్లి ఆగష్టు 14(తెలంగాణ పత్రిక)



దేశంలోని కార్మికులు వారి కుటుంబాల సంక్షేమం కోసం, సుశ్రుత, అసుశ్రుత రంగాల్లో భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ వివిధ రూపాల్లో పనిచేస్తోంది. జాతీయ అధ్యక్షుడు శాంత్ ప్రకాష్ జాతవ్ ఆమోదంతో, మద్దిశెట్టి సామెలు ని భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ నేషనల్ సెక్రటరీ గా నియమించిన విషయాన్ని ఆనందంతో తెలియజేస్తున్నాము. సంస్థ యొక్క వెలుగైన భవిష్యత్తు కోసం అందరం కలసి కృషి చేద్దాం. అడ్వొకేట్ రక్షపాల్ సింగ్ జాతీయ ప్రధాన కార్యదర్శి భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ న్యూ ఢిల్లీ.

## అక్కన్నపేట మండల కేంద్రంలో సామాజిక విప్లవకారుడు, తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వారోత్సవాలు

అక్కన్నపేట మండల్.14. తెలంగాణ పత్రిక.

అక్కన్న పేట మండల కేంద్రంలో తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల సహకారంతో ఆగస్టు 18 సర్వాయి పాపన్న జయంతి పురస్కరించుకొని వారోత్సవాల్లో భాగంగా పాపన్నకు ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ...ఉమ్మడి వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ గ్రామంలో నిరుపేద కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించాడు. జమీందారులకు జాకీర్దారులక అరాచకాలకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా పోరాడిన దెక్కన్ విప్లవకారులు సర్దార్ సర్వాయి పాపన్న, మొగల్ సామ్రాజ్యాన్ని వనికించిన వీర యోధుడు. మరాఠా సామ్రాజ్యాధినేత చత్రపతి శివాజీ సమకాలికుడు సర్వాయి పాపన్న 12 మంది సైన్యాన్ని 12వేల సైన్యంగా తయారుచేసి మొగల్ చక్రవర్తుల పైన దండయాత్ర చేస్తూ వరంగల్, భువనగిరి



కోటలను జయించినాడు.. 25 సంవత్సరాల వయసులోనే సర్వాయిపేట గ్రామంలో పెద్ద కోటను నిర్మించి అక్కడి నుంచి బహుజన పాలన అందించాడు. తన పాలనలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశాడు.. గోల్కొండ కోట పైన జెండా ఎగరవేసి నిజాం గుండెల్లో వణుకు పుట్టించిన మహావీరుడు... పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ట్యాంకుబండు పైన విగ్రహాన్ని విగ్రహాన్ని నెలకొల్పాలని పాపన్న ఆశలను యువత ముందుకు తీసుకు వెళ్ళినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో.... ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ హుస్నాబాద్ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, అక్కన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి పచిమట్ల శ్రీకాంత్ గౌడ్, బుర్ర ప్రభాకర్ గౌడ్,ఉస్మానియా జెఏసి వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, మల్లంపల్లి మాజీ సర్పంచ్ మార్క తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంగని శ్రీనివాస్ గౌడ్, జాగిరి రవీందర్ గౌడ్, జాగిరి దేవేందర్ గౌడ్, తాళ్లపల్లి మల్లేశం, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మండల జంపన్న యాదవ్, పత్తిపాక త్రిమూర్తి, మాచర్ల ఐలేష్, మల్లంపల్లి మాజీ ఎంపిటిసి మేక రమేష్ జె పోతారం మాజీ ఎంపిటిసి బానోతు భాస్కర్ నాయక్, భూక్య మోహన్ నాయక్, గంగారవు అనిల్, తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి పరిరక్షణ కోసం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఐఎన్టీయూసీ మహాధర్నా

-పాల్గొన్న కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 14 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ బి.జనక్ ప్రసాద్,ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ శ్రేణులతో కలిసి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జే.వి.ఆర్. ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్, గౌతమ్ ఖని ఓపెన్ కాస్ట్ అన్ని మైన్స్, మరియు డిపార్ట్మెంట్ల కార్మికుల తో మహా ధర్నాను విజయవం తంగా నిర్వహించారు.సింగరేణి కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత మరియు సంక్షేమం కోసం పోరాడుతూ, యాజమాన్యం మొండి వైఖరి %ఆ% నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని డిమాండ్ చేశారు, ఈ మహా ధర్నా కార్యక్ర మంలో పాల్గొన్న కార్మికులు, జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద నిరసన నినాదాలు చేస్తూ, తమ సమస్యలను బహిరంగంగా వెల్లడించా రు, అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజుకు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం





జరిగింది ముఖ్య డిమాండ్లు 31 జూలై మెడికల్ బోర్డు నిర్ణయాలను రద్దుచేసి పునఃనిర్వహించాలి, యు జి.నుండి అనారోగ్యం తో అన్ఫిట్ అయిన కార్మికులకు సర్ఫేస్ సూటబుల్ జాబ్ ఇవ్వాలి,హౌసింగ్ పథకం ద్వారా ప్రతి కార్మికుడి సొంతింటి కల నెరవేర్చాలి.పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మినహాయింపు అధికారులు పొందిన విధంగా కార్మికులకూ వర్తింపజేయాలి,భూగర్భ గనుల ప్రారంభాన్ని భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వెంటనే చేపట్టాలి,సేఫ్టీ ట్రైపార్టైట్ సమావేశా లను మళ్లీ ప్రారంభించాలి,పాత క్వార్టర్ల స్థానంలో కొత్త క్వార్టర్లు నిర్మించాలి,ప్రస్తుత బదిలీ విధానాన్ని రద్దు చేయాలి,నూతన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలి, ఆసుపత్రుల్లో నాణ్యమైన మందులు, డాక్టర్లు, సిబ్బంది నియమించాలి,35% లాభాల వాటా ను వెంటనే ప్రకటించాలి,మారుపేర్ల సమస్య ను పరిష్కరించాలి,డిస్మిస్ అయిన కార్మికుల కు మరో అవకాశం ఇవ్వాలి,విజిలెన్స్ పెండిం గ్ కేసులపై లోక్ అదాలత్నిర్వహించాలి, మహిళా కార్మికుల కోసం ప్రత్యేక సదుపాయా లు టాయిలెట్లు,రెస్టరూంస్ మొదలైనవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ కార్యదర్శులు, ఫిట్ కార్యదర్శులు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్,టెంపుల్ కమిటీ మెంబర్స్, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, డిఎల్ఆర్ కార్మికులు, తదితరులు పాల్గొని ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాలో వర్షాలు భారీగా కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఆగస్టు 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల ప్రభావం ఉన్నందున అప్రమత్తంగా ఉండి లో లెవెల్ కాజ్వేలు బ్రిడ్జిల వద్ద నీరు పైనుండి ప్రవహించే సమయంలో ప్రజలు వాహనాలు ఆయా కాజ్వేలు బ్రిడ్జిలపై నుండి ప్రయాణం చేయకుండా కట్టు దిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలంలోని జంగమ్మురి గ్రామ సమీపంలో పాల్వంచమర్రి - భిక్నూర్ రహదారిపై ఉన్న లో లెవల్ కాజ్వేను భారీ వర్షాల కారణంగా



పెరిగిన నీటి మట్టం దృష్ట్యా జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నీటి ప్రవాహాన్ని పరిశీలించి పోలీసులు, ఆర్అండ్బీ, సాగునీటి శాఖ అధికారులు, ఎంపీడీవో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. "ఈ లో లెవల్ కాజ్వేపై నీరు ముంచెత్తే పరిస్థితి ఏర్పడితే, వాహన రాకపోకలను తక్షణమే మళ్లించాల్సి ఉంటుంది" అని కలెక్టర్ సూచించారు. ప్రజల భద్రత కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. రానున్న మూడు రోజులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ మోహన్, ఎంపీడీవో, ఎస్సై, ఆర్ అండ్ బి ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రామకృష్ణ సంతాప సభ

- అధైర్య పడొద్దు అండగా ఉంటా...!
- రామకృష్ణ ఆశయాలను కొనసాగిద్దాం

-ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించిన-చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

తెలంగాణ పత్రిక,వేములపల్లి ఆగస్టు 14:



వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన మద్దబోయిన రామకృష్ణ సంతాప సభ కు టి.వి.టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు పాల్గొని ఫోటోకు పూల మాలలు వేసి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం టి.వి.టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణ పేరు మీద పాటను రిలీజ్ చేశారు.అమర్ రామకృష్ణ అంటూ నినాదాలు చేశారు.చైర్మన్ మాట్లాడుతూ రామకృష్ణ కుటుంబం అధైర్య పడొద్దు అని ఆపద సమయంలో టివిటి ఫౌండేషన్ అండగా ఉంటుందని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.రామకృష్ణ ఆశయాలను కొనసాగిద్దామని ఆయన టివిటి ఫౌండేషన్ కు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఫౌండేషన్ స్థాపితం నుండి నేటి వరకు రామకృష్ణ హయంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాని గుర్తు చేశారు. ఫౌండేషన్ లో చురుకుగా పనిచేస్తూ పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పేవాడని గ్రామంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అనేక రకాల కొత్త ఆలోచనలతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశాడని...ఆయన ఆశయాల అడుగుజాడలో టి.వి.టి ఫౌండేషన్ గ్రామ ప్రజలకు నిరంతరం మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, మద్దబోయిన శ్రీను, చింతకాయల వీరేందర్,కోల.సైదులు, కోల నరసయ్య, చెరుకుపల్లి సుమన్,ముంగ్ల కళ్యాణ్,పేర్ల గోపి, మత్స్యశాఖ సంఘ నాయకులు ,టి.వి.టి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ బోయినపల్లిలో క్రౌన్ బ్యాంక్వెట్ హాల్ ప్రారంభం...

-ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, జంపన ప్రతాప్,ముప్పిడి మధుకర్..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్14తెలంగాణ పత్రిక :





కంటోన్మెంట్ న్యూ బోయినపల్లి లో క్రౌన్ బ్యాంక్వెట్ హాల్ ను స్థానిక ఎమ్మెల్యే, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్వెట్ హాల్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రారంభోత్సవ సందర్భంగా అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన హాల్ బుకింగ్ ఫీ లో 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేస్తూ, మూడు వందల నుండి ఐదు వందల కెపాసిటీ గలిగిన హాల్,వాలెట్ పార్కింగ్,క్యాటరింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయని, నిర్వాహకులు రవి కుమార్,విజయ్, సాయినాథ్,కిషోర్,కిరణ్,అమర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుల పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# షిరిడి సాయి నగర్ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ : ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలో వరద నీటి ముంపు ప్రాంతామైన షిరిడి సాయి నగర్ కాలనీని పరిశీలించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అన్ని డిపార్ట్మెంట్ లు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.రానున్న 2,3 రోజులు భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతేనే తప్ప ఇంటి నుండి బయటకు రావాలని సూచించారు.గత సంవత్సరం వచ్చిన వరదలు దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు



ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టామని తెలిపారు. వరద తగ్గేంతవరకు వారి వారి ఇళ్లలోకి రాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్



రామా దేవి, మున్సిపల్ అధికారులు, కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన కలెక్టర్

కామారెడ్డి ,ఆగస్టు14, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని తుజాల్ పూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో గల వసతులు మరియు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు.రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.. భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను మరియు



వాగుల ప్రవాహం తో రాకపోకల కు అంతరాయం కలిగే ప్రాంతాల్లో ఏ.ఎన్. సి.ల యొక్క ఇ.డి.డి. లను తెలుసుకుని ప్రసూతికి సిద్దంగా గల గర్భిణీలను డెలివరీ కోసం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరి కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు. కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభుకిరణ్ వైద్యాధికారి డాక్టర్ శిరీష ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరంతరం వర్షాలతో పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు- వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి







- వాడపల్లి చెక్ పోస్ట్ తనిఖీ
- మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ ఆగస్టు 14:

నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడితే వెంటనే చికిత్స అందించే విధంగా అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని రిజిస్టర్లు, మందుల స్టాక్ తదితరాలను ఆమె పరిశీలించారు.అనంతరం పి హెచ్ సి డాక్టర్ నాగేశ్వరరావు తో మాట్లాడుతూ నిరంతరం వర్షాలు కురుస్తున్నందున ఒక వేళ ప్రజలు పాము, తేలుకాటు వంటి వాటికి గురై ఆస్పత్రికి వచ్చిన వెంటనే చికిత్స అందించేందుకు ఆంటివీనం, ఇతర మందులు, ఇంజక్షన్ల అందుబాటును అడిగి తెలుసుకున్నారు. దామరచర్ల చుట్టుపక్కల లోతట్టు ప్రాంతమైనందున వర్షాల అనంతరం ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని, ఒకవేళ ఎవరైనా వ్యాధులతో పి హెచ్ సి కి వస్తే తక్షణమే చికిత్స అందించే విధంగా అవసరమైన అన్ని మందులను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు .అలాగే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలను ప్రతి గురువారం వైద్యాధికారి తప్పనిసరిగా సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా జి ఈ ,సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయాలని ఆదేశించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ వాడపల్లి చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ మీదుగా బియ్యం, ఇసుక ,యూరియా అక్రమంగా బయటకు వెళ్లకుండా గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్ట్ తో పాటు, అన్ని అంతరాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్ లలో పటిష్ట నిఘా పెట్టాలని అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్ట్ ద్వారా ఇసుక అక్రమంగా వెళ్ళడానికి వీలులేదని, అలాగే సన్న బియ్యం అక్రమంగా రవాణా కాకూడదని, ఒకవేళ అనుమతి ఉన్న బియ్యం ఇతర ప్రాంతాలకు చెక్ పోస్ట్ మీదుగా వెళుతున్నప్పుడు అందుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించాలని, ఎక్కడినుండి తీసుకువెళ్తున్నారో బ్యాచులతో సహా తనిఖీ చేయాలని చెప్పారు. జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో యూరియా బయటకు వెళ్లకూడదని ఆదేశించారు. తరచు చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఇసుక, మట్టి ,సన్న బియ్యం రవాణా పట్ల అప్రమత్తంగా ఉంటూ సరిహద్దులు దాటి అవతలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం ఇరికిగూడెం వద్ద కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలించారు .రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఇరికిగూడెం ఘాటు వద్ద చేపలు పట్టేందుకు మత్స్యకారులు లోపలికి వెళ్ళవద్దని చెప్పారు. ఘాట్ లోపలికి ఎవరు దిగకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. రానున్న రెండు మూడు రోజులు ఎవరు నీటిలోకి దిగకుండా అప్రమత్తం చేయాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, సహాయ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ జవహార్ లాల్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికై ప్రణవ్ ను కలిసిన యువ నాయకులు మద్దుల ప్రశాంత్..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు14( తెలంగాణ పత్రిక)



వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ను కలిశారు. గురువారం ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు సెంట్రల్ లైటింగ్, బోరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరకుతుందని, త్వరలో గ్రామ అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని యువనాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగరనుందని, గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకెళ్తాయని ప్రశాంత్ పేర్కొన్నారు.

# కొత్తగూడెం ట్రాఫిక్ యస్.ఐ.ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన

-మాదిగ జే.ఏ.సి. స్టేట్ జనరల్ సెక్రటరీ:మోదుగు జోగారావు



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ యస్.ఐ. గా భాద్యతలు తీసుకున్న గడ్డం.ప్రవీణ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలుపుతూ,కొత్తగూడెం ప్రజల మన్ననలు పొందాలని, ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ పై అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరిని మాదిగ జే.ఏ.సి. స్టేట్ జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు,సన్మానించిన వారిలో కాకి. ప్రసాద్,కండే.మహేష్ తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని సిద్ధారం గ్రామానికి చెందిన గొల్లమూడి కృష్ణ స్వరూప కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని కీర్తి, చైతన్య తేజ, నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నకేశవరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## కేరళ హై స్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు



తెలంగాణ పత్రిక.14. హుస్నాబాద్

స్థానిక కేరళ హై స్కూల్ హుస్నాబాద్ లో ఈరోజు ముందస్తుగా ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియు ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ ఈరోజు ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటున్నామని కృష్ణాష్టమి అనేది విష్ణు యొక్క ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుడు పుట్టిన రోజు ఈ పండుగను హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ,కృష్ణుడు జీవితం ,బోధనలు మరియు ఆయన చేసిన పనులు విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థిని ,విద్యార్థులు గోపికలు మరియు శ్రీకృష్ణుడు వేషధాతనలతో వచ్చి నృత్యాలు చేస్తూ చూపర్ లను ఆకట్టుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్-ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్, సెక్రటరీ – కారెస్పాండెంట్ అల్లే shilendar, తల్లిదండ్రులు, ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా వినియోగిస్తున్న గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల పట్టివేత

కామారెడ్డి ,ఆగస్టు14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా పౌర సరపరాల అధికారి మల్లి ఖార్జున బాబు ఆదేశాల ప్రకారం జిల్లా కె0ద్ర0లో గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతునరనే సమాచారం మేరకు జిల్లా సహాయ పౌర సరపరాల అధికారి కామారెడ్డి అధ్వర్య0 లో రెండు టీమ్ లు జిల్లా కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్లు, రెస్టాటరెంట్లు బేకరీ మరియు హోటల్స్లో తనిఖిలు నిర్వహించి అక్రమంగా గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతున్న కారణంగా 53 గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను జప్తు చేయడం జరగి0ది మరియు నిర్వహకుల పై 6- ఏ ఎల్పిజి కంట్రోల్ ఆర్డర్, 2000 క్రింద నమోదు చేయడం జరగి0ది. గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడకూడదని కచ్చితంగా వాణిజ్య సి0లిండర్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఈ తనిఖిలో జిల్లా సహాయ పౌర సరపరాల అధికారి స్వామి, సురేశ్, కిష్టయ్య , ఖలీద్, ఖాజా శరీఫ్ తిరుపతి లు పాల్గొన్నారు.

## మారుమూల పాఠశాలల్లో ఉపాధ్యాయుల బీభత్స కొరత

-డిప్యూటేషన్ దందా వెంటనే ఆపాలి - చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి

కొందుర్గు, ఆగస్టు 14(తెలంగాణ పత్రిక



మండలంలోని మారుమూల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి మండిపడ్డారు.కొందుర్గు మండలానికి చెందిన చెరుకుపల్లి, ఆగిర్యాల, ఉమ్మెంతాల, లక్ష్మీదేవునిపల్లి పాఠశాలల్లో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై వెళ్లిపోవడంతో, పేద మరియు దళిత విద్యార్థులు చదువుల నుండి దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చెరుకుపల్లి పాఠశాలలో మిగిలి ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నా, విద్యార్థుల కోసం కృషి చేస్తున్నారని, ఆ ఉపాధ్యాయురాలిని కూడా తరలించడం దారుణమని విమర్శించారు.డిప్యూటేషన్‌కు విద్యాధికారులు సహకరించడం సిగ్గుచేటని, “తమ పిల్లలు ఈ పాఠశాలల్లో ఉంటే ఇలాగే బదిలీ చేస్తారా?” అని ప్రశ్నించారు. వెంటనే ఉపాధ్యాయులను తిరిగి రప్పించకపోతే ప్రభావిత గ్రామాల విద్యార్థులతో జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం, విద్యా వ్యవస్థపై నియంత్రణ లేకుండా నాశనం చేస్తోందని ఆరోపించారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం బిజెపి బలంగా పోరాడుతుందని స్పష్టం చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-దుందుభి నది ప్రవహిస్తున్నదంతో పర్యవేక్షించిన కల్వకుర్తి సిఐ నాగార్జున, తహసిల్దార్ ఇబ్రహీం, ఎస్సై మాధవరెడ్డి...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న బారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కల్వకుర్తి మండలంలోని గుండూరు, సుద్దకల్ గ్రామాల మధ్య రోడ్డు ను అధికారులు మూసివేశారు.వర్షాల వల్ల కాలువ వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్తంభించాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండి,ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు దాటవద్దని కల్వకుర్తి సీఐ నాగార్జున, తహసిల్దార్ ఇబ్రహీం,ఎస్సై మాధవ రెడ్డి సూచించారు.ఆ చుటూ ఉన్న గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించి,ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే భానోతు శంకర్ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి:-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలానికి చెందిన పేరాల వెంకన్న, గొల్లగూడెం కు చెందిన కోరే మల్లమ్మ, మండల కొమురమ్మ, రాములు తండా గ్రామ పంచాయితీకి చెందిన నునావత్ వీరు నాయక్ వీరిరువురు కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ వారిరువురి స్వగృహాలకు వెళ్లి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జలగం సంపత్ రావు, నూకల సురేందర్ యాదవ్, వాంకుడోత్ కటార్ సింగ్, చీదురు వెంకన్న, ఎండి. రహీం, బోడ ఎల్లయ్య, సంపంగి రాములు, ఎదునూరి వెంకన్న, నూకల అశోక్ బెజ్జం రమేష్, ముదురు బిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి...

ఆగస్టు 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి:-



కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,శ్రీ పోచమ్మ అమ్మ వారి ఆశీర్వాదంతో కల్వకుర్తి పట్టణ ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,మిరియాల శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పుస్తకాల రాహుల్, చంద్ర కాంత్ రెడ్డి,జమ్ముల శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,సంతు యాదవ్,రమేష్, పడకంటి వెంకటేష్,దున్న భాస్కర్,దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## పోచమ్మ బోనాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి )



కల్వకుర్తి ఘుట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ సందర్భంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం, ఎడ్మ సత్యం, మాజీ వైస్ ఎంపిపి గోవర్ధన్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడు,కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ శ్రీధర్ భగత్ సింగ్ ప్రదీప్ ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అధిక వర్షాలకు ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):




అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి జిల్లా ప్రజలకు సూచించారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తో కలిసి అధిక వర్షాల వలన ప్రజల ప్రాణ మరియు ఆస్తి నష్టం కలగకుండా తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికార యంత్రాంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సంబంధించిన అంశాలపై చర్చించి ఆదేశాలు తగు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మూడు రోజులు ఆకస్మికంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించడానికైనా సిద్ధంగా ఉందని, జిల్లా అధికారి యంత్రాంగం అప్రయత్నం ఉండాలని రాష్ట్ర మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారని తెలిపారు. కావున కావున భారత వాతావరణ శాఖ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని ప్రజలు రాబోయే మూడు రోజులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న కృషికి సహకరించాలని అన్నారు. అధికారులు ఎవరికీ సెలవులను మంజూరు చేయడం లేదని అన్ని స్థాయిల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారని అన్నారు. జిల్లాలో ఇప్పటికే 29 నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని సడన్ గా భారీ వర్షం కురిస్తే లోతట్టు ప్రాంతాలలోకి నీరు చేరే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమీప సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని ముఖ్యంగా రెవెన్యూ పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేసే రిలీఫ్ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోరాదని, లో లెవెల్ కాజ్వేలు, వంతెనల పైనుండి వరద నీరు ప్రవహించే సమయంలో ఎట్టి పరిస్థితులను కూడా ప్రజలు మరియు వాహనాలు దాటరాదని సూచించారు. ప్రజలు దెబ్బతిన్న, పాడుబడ్డ ఇళ్లలో ఉండరాదని, ఎప్పుడు నీటి ప్రవాహం పెరుగుతదో తెలియదు కాబట్టి మత్స్యకారులు, యువకులు చేపలు పట్టడానికి వాగులలోకి చెరువుల్లోకి వెళ్లారని సూచించారు, పశువుల కాపర్లు, రైతులు వాగులు గొర్రెలు చెరువుల సమీపంలో మేకలు, గొర్రెలు, పశువులను మేపరాదని, పిల్లలు ఈతలు కొట్టడానికి వాగులు, వంకలకు పంపరాదని, ప్రజలు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ కోసం ఏర్పాటు చేసే జెండాఫోల్ లను( ఫోల్ లను ఇనుప రాడ్లతో చేస్తారు కాబట్టి) అమర్చేటప్పుడు సమీపంలో గల విద్యుత్ లైన్లను చూసి జాగ్రత్తగా అమర్చాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ నెంబర్ 08457-230000 ను సంప్రదించాలని, మండల స్థాయి అధికారుల నేతృత్వంలో మండలంలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాల వలన నేలలు చిత్తడిగా ఉంటాయని ప్రజలు పరిసరాల తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని సూచించారు. అన్ని స్థాయిల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది మరియు మందులు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిన సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్ అబ్దుల్ హామీద్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన అధికారులను అభినందించిన ఎస్పీ

ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):





విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయన స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐ రాజేశుని శ్రీనివాస్, మల్యాల పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐ గా విదులు నిర్వహిస్తున్న రుద్ర కృష్ణకుమార్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా 11 మంది పోలీస్ అధికారులకు ఇండియన్ పోలీస్ మెడల్ రాగా జిల్లా నుండి ఇద్దరు పోలీసు అధికారులు ఎంపిక కావడం అభినందనీయ విషయమని అన్నారు.రాజేశుని శ్రీనివాస్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2012 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మరియు 2019 లో ఎఎస్ఐ గా పదోన్నతి పొందినారు. 2012 సంవత్సరంలో రాష్ట్ర పోలీసు సేవా పథకంకు మరియు 2019 లో ఉత్తమ సేవా పథకం కు ఎంపిక కావడం జరిగింది. 36 సంవత్సరాలు గా ఎలాంటి రిమార్క్ లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం జరిగింది.రుద్ర కృష్ణ కుమార్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2017 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మరియు 2021 లో ఎఎస్ఐ గా పదోన్నతి పొందినారు. 2022 సంవత్సరంలో రాష్ట్ర పోలీసు సేవా పథకం కు ఎంపిక కావడం జరిగింది. 36 సంవత్సరాలు గా ఎలాంటి రిమార్క్ లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం జరిగింది.

## హత్యాయత్నం కేసులో నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష

వేములవాడ, ఆగస్టు,14, తెలంగాణ పత్రిక.



హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,500/-రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.చంద్రగిరి గ్రామానికి చెందిన ముత్త ఎల్లయ్య మరియు అతనికి కొడుకు శరత్ తేదీ 25.12.2020 రోజున తన పోలము దున్నుతుండగా తన భూమి పక్కన గల అదే గ్రామానికి చెందిన దేశవేని లింగయ్య, దేశవేని కనకరాజు, దేశవేని శ్రీనివాస్, దేశవేని కనకవ్వ, దేశవేని సరోజన, చోక్కల్ల తిరుమల్లు భూమి విషయంలోని పాత గొడవలు మనసులో పెట్టుకుని దేశవేని లింగయ్య,కనకరాజు, శ్రీనివాస్,కనకవ్వ,సరోజన,తిరుమల్లు అనే వ్యక్తులు ఎల్లయ్య కొడుకు శరత్ పై దాడి చేయగా శరత్ తీవ్ర రక్త గాయం కాగా చికిత్స నిమిత్తం సిరిసిల్ల హాస్పిటల్ కి తరలించి,వేములవాడ పోలీస్ స్టేషన్లో ఎల్లయ్య పిర్యాదు చేయగా అప్పటి సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేశ్ లు కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున.అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి. వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ ఆరుగురు నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,500 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు.పైకేసులో నింధితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సి.ఐవెంకటేష్,ప్రస్తుత సి.ఐ వీరప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సిఎంఎస్. ఎస్.ఐ రవీంద్రనాయుడు, సిఎంఎస్ కానిస్టేబుల్ మధుసుదన్,కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## జాతీయ రహదారిపై నత్త నడక పనులు - ఫ్లైవోవర్ల పనులపై ప్రజల ఆగ్రహం

-సుచిత్ర సెంటర్ - మేడ్చల్ రూట్ లో వాహనదారుల కష్టాలు

-హైకోర్టు న్యాయవాది RTIతో కీలక ప్రశ్నలు

-ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేసే ఆలోచన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



బోయినపల్లి చెక్ పోస్ట్ నుంచి మేడ్చల్ వరకు 44 వ జాతీయ రహదారిపై వరుసగా నిర్మిస్తున్న ఫ్లైవోవర్ల పనులు గత రెండు ఏళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. ఈ జాప్యం కారణంగా ప్రతిరోజూ వేలాది మంది వాహనదారులు ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలు, దుమ్ము, కాలుష్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. పనుల ఆలస్యంపై జాప్యం ఎందుకు... పనుల ఆలస్యం వల్ల ఫ్లైవోవర్ల ఇరువైపులా ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసమైపోయాయి. ముఖ్యంగా సుచిత్రా సెంటర్ రైల్వే స్టేషన్ నుంచి సుచిత్ర కూడలి వరకు సర్వీస్ రోడ్ చెత్త, బండరాళ్లు, నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గుంతలు, ఏర్పడడంతో వాహనాలు నెమ్మదిగా కదలడం వలన ఉద్యోగ రీత్యా ఆలస్యం అవుతుందని వాపోతున్నారు. ఈ మార్గంలో తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడటం సర్వ సాధారణమైపోయింది.జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ఈ పరిస్థితిని పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. హైకోర్టు న్యాయవాది కె.వి. రమణమూర్తి ఇటీవల సమాచార హక్కు చట్టం ద్వారా కి కీలక ప్రశ్నలు వేశారు. పనులు ఎందుకు జాప్యం అవుతున్నాయి? పనులు ఎప్పటికి పూర్తి అవుతాయి? నిర్మాణ బాధ్యత ఏ సంస్థకు? సర్వీస్ రోడ్ ఎందుకు రాకపోకలకు అనువుగా లేదు? – అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఆయన కోరారు.స్థానిక ప్రజల డిమాండ్లు ఫ్లైవోవర్ల పనులను తక్షణం వేగవంతం చేయాలనికోరుతున్నారు. సర్వీస్ రోడ్లను మరమ్మతు చేసి శుభ్రపరచాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం అదనపు సిబ్బంది, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# 3 రోజులు భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి,ఆగస్ట్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అదేవిధంగా ఎల్లో అలర్ట్ జారీ చేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ తో కూడా మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకుంటున్న చర్యలను తెలుసుకున్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో



తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ అధిక వర్షాలు కురిచినా జిల్లాలో ఎలాంటి



ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 43 లో లెవెల్ కాజ్వేలు ఉన్నాయని ప్రస్తుతం వాటిపై నుంచి ఎలాంటి వరద నీరు ప్రవహించడం లేదని ముందస్తు చర్యగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీ, పోలీస్, రెవెన్యూ అధికారులతో టీమ్స్ ఏర్పాటు చేసి వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామని అవసరమైతే ప్రజల రాకపోకలు మరియు వాహనాల రాకపోకలు ఆపివేస్తామని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టామ్.. టామ్ వేయించామని, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నామని, డిచ్పల్లి లో ఉన్న ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేస్తున్నామని, ప్రతి మండలంలో జెసిబి, టోయింగ్ మిషన్లను అందుబాటులో ఉంచామని, వరద విధులలో పాల్గొనే సిబ్బందికి రెయిన్ కోట్స్, ఇతర సామాగ్రి అందించామని అవసరమైతే బాధితులను తరలించడానికి పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాలు మరియు ఫంక్షన్ హాల్ లో రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, డిపిఓ, సిపిఓ, డిఎంఅండ్ హెచ్ ఓ, ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, డీఈవో, జిల్లా వ్యవసాయ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ స్టార్ హాస్పిటల్ ను ప్రారంభించిన







-రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.

-మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

నర్సంపేట ఆగస్టు 14 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల నూతనంగా నిర్మించిన గ్రీన్ స్టార్ హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.... ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్ మాట్లాడుతూ హాస్పటల్లో సర్జికల్ యూనిట్ పెట్టాము ఈ సర్జికల్ యూనిట్ లో లామినా ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయడం జరిగింది నర్సంపేట ప్రాంతంలో గల పేద ప్రజలకు వైద్యాన్ని తక్కువ ధరకు అందించాలని ఉద్దేశంతో ఈ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డును తీసుకొస్తే వారికి ఉచితంగా వైద్యం చేసి ఆరోగ్యశ్రీ వర్తింప చేస్తామని అన్నారు ఆరోగ్యశ్రీ లేకున్నా తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా వైద్యం అందిస్తామని చెప్పారు.ఎన్నారై రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆస్పటల్ నిర్మించడానికి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే నర్సంపేట నియోజకవర్గం లో ఉన్న పేద ప్రజలు వరంగల్ హైదరాబాద్ వెళ్లకుండా నర్సంపేట లోని పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలనే సదుద్దేశంతో ఈ హాస్పిటల్ నిర్మించామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, వై చైర్మన్ సతీష్ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, ఒడిసి ఎమ్మెస్ చైర్మన్, గుగులోతు రామస్వామి నాయక్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ యూత్ కన్వీనర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్ లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

# రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు ఘన స్వాగతం

కామారెడ్డి , ఆగస్టు 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ మద్దిచంద్రకాంత్ రెడ్డి పండ్ల రాజు గారు రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు కైలాస్ శ్రీనివాస్ మహమ్మద్ ఇలియాస్ ఘన స్వాగతం పలికారు. సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు యాత్ర సాగింది. ఈ సందర్భంగా యాత్ర కాగడను అందుకొని, కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని అన్నారు. రాజీవ్ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దేశం సంఘటితం కోసం కృషి చేశారని కొనియాడారు యువతకు 18 సంవత్సరాల్లోనే ఓటు హక్కు కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషించారు ముఖ్యంగా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం వంటివి రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి



యువతరం ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ పురోగతికి పాటుపడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో గూడెం శ్రీనివాస్ రెడ్డి,భీమ్ రెడ్డి, సుతారి రమేష్, నౌసిలాల్, జనగామ రాజు, రాజా గౌడ్ , గుడుగుల శ్రీనివాస్ , ఐరేని సందీప్, సిరాజుద్దీన్, కన్నయ్య, గోనే శ్రీనివాస్, తేజ ప్రసాద్, సిద్ధిక్ , అజ్మత్, ప్రసన్న, రవీందర్ గౌడ్ , లడ్డు, బట్టు మోహన్ , జొన్నల నర్సింలు, అతిక్, ఖదీర్ , శంకర్ , హొసన్న ,ప్రవీణ్ కుమార్ ,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను నీటితో శుద్ధి చేసి పూలమాల వేసి ఘనంగా స్మరించారు.

కోదాడ : ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక)



79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నారాపూరాజు రామచంద్ర రావు పిలుపుమేరకు భారత స్వతంత్ర సమరయోధులను స్మరించుకొంటూ వారిని గుర్తుచేసుకొంటూ గురువారం కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ నాయకత్వన మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్నటువంటి స్వతంత్ర సమరయోధులు మరియు మొట్టమొదటి కోదాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గునుగుంట్ల చిన్న అప్పయ్య విగ్రహంను నీటితో శుద్ధి చేసి పూలమాల వేయడంజరిగింది, మరియు కోదాడ బస్టాండ్ ముందు ఉన్నటువంటి స్వతంత్ర సమరయోధులు మరియు మొట్టమొదటి కోదాడ అసెంబ్లీ నియోజకవర్గా ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రివర్యులైన అక్కిరాజు వాసుదేవ రావు ని స్మరించుకుంటూ అతని విగ్రహం నీటితో శుభ్రం చేసి పూలమాలను వేయడం జరిగింది,ఈ సందర్భంగా కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ మాట్లాడుతూ అప్పయ్య , వాసుదేవ, ఆనాడు కోదాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకవేల్లినరాని,గాందేయవాద సిద్ధాంతలతో ఈ నియోజకవర్గంను అభివృద్ధి చేసినరాని వారియొక్క ఆదర్శలను పాటిస్తూ మన బీజేపీ కార్యకర్తలు పలు అభివృద్ధి పాటుపడుతూ ముందుకు వెళ్లాలని అది వాళ్ళకి ఇచ్చే మన ఘన నివాళులు అన్నారు,ఇట్టి కార్యక్రమంలొ పాల్గొన్న కోదాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు గోదేశీ లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శులు వనం నాగేశ్వరరావు, పైడిమర్రి సతీష్, జిల్లా బీజేపీ నాయకులు ఓరుగంటి పురుషోత్తం , ఇరుకుల్లా చెన్నకేశవరావు ,అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్ ,కోదాడ రూరల్ మాజి మండల అధ్యక్షులు దేవరశెట్టి సత్యనారాయణ , మరియు అంబటి సుధాకర్ రెడ్డి , గుంటుకుంట్ల శ్రీనివాస్ , జెల్లా జనర్దన్, ఈశ్వర్ రావు, నాగేంద్ర చారి, మునగాల శ్రీనివాస్, భాగ్యరాజ్, హనుమంతరావు, కొండ్రు రవి, పిడతల శంకర్, వెంకటేశ్వర్లు బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ

( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఆదిలాబాద్ జిల్లా లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి గురువారం సాయంత్రం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఎస్పీలు గౌరవ వందనంతో స్వాగతం పలికారు

## ఘనంగా ఎద్దు మహేష్ జన్మదిన వేడుకలు



తొర్రూరు (తెలంగాణా పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు మండలం చెర్లపాలం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేశ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సీనియర్ నాయకులు దేవరకొండ శ్రీనివాస్, ధర్మరాపు వంశీ కృష్ణ, రాయపర్తి మండలానికి చెందిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, మహేశ్‌కు పూలదండలతో సన్మానం చేశారు. గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరిపారు.ఐ

## రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం

-మైలారం సుబ్రహ్మణ్యం

-అత్యవసర వేళలో సహాయం అందించడమే నిజమైన మానవత్వం

షాద్‌నగర్, ఆగస్టు 14 ( తెలంగాణ పత్రిక):



హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రఘు దేవరకొండకు సహాయంగా ముందుకొచ్చారు జ్ఞాన తెలంగాణ షాద్‌నగర్ డివిజన్ రిపోర్టర్ మైలారం సుబ్రహ్మణ్యం. రక్తదానం చేసి ప్రాణ రక్షణలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ"ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి. ఇది కేవలం ఒక దానం కాదు, ప్రాణాలను కాపాడే మానవతా సేవ" అని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతూ, రక్తదానం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో సామాజిక అసమానతలపై ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకునిగా పోరాడిన సుబ్రహ్మణ్యం, ప్రస్తుతం జర్నలిస్టుగా తన కలంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మానవత్వం కోసం ముందుండే ఆయన సేవా భావం ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు రక్షణ కవచంగా బి.ఎల్ ఆర్ బ్రదర్స్

**-ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డ్రైనేజీ కాలువలను జెసిపి సహాయంతో పూడిక తీస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

తెలంగాణ పత్రిక మిర్యాలగూడ ఆగస్టు 14:



నియోజకవర్గ వ్యాప్తంగా వరదలు వచ్చినా ఎలాంటి ప్రమాదం జరగకుండా ప్రజలకు రక్షణ కవచంల నిలబడిన కాంగ్రెస్ నాయకులు బి.ఎల్.ఆర్ బ్రదర్స్.గత రెండు రోజులుగా మిర్యాలగూడలో కురించిన అకాల వర్షాల కారణంగా ముంచెత్తిన కాలువలు వరదలు ప్రజలకు ప్రమాదంగా మారకుండా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ సైన్యం లాగా నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణంలో, అన్ని మండలాలలో డ్రైనేజ్ కాలువలను, కాలువల లిఫ్ట్ లను శుభ్రపరిచి వరదనీటిని మళ్ళించి జేసీబీ లలో పనిచేయించారు అలాగే ప్రమాద కారంగా ఉన్న గుంతలను పూడ్చారు వారి చర్యలకు ప్రజలు వారిని అభినందించారు.గతంలో వర్షాలు వచ్చినప్పుడు వరద నీటితో చాలా ఇబ్బందులు పడేవారు కానీ ఇప్పుడు అత్యవసర సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షాన నిలబడ్డారని హర్షం వ్యక్తం చేశారు. భారీ వర్షాలు కారణంగా ప్రజలు ఆందోళన చెందాకుండా ఎటువంటి అత్యవసర సమయంలో వెంటనే బి.ఎల్.ఆర్ బ్రదర్స్ ను సంప్రదించాలని

# కొడిమ్యాల పట్టణంలో బీజేపీ నాయకులు"తిరంగ యాత్ర" నిర్వహించారు

కొడిమ్యాల ఆగస్టు 14 తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల కేంద్రంలో, మండల బీజేపీ శాఖ అధ్యక్షులు బండ నర్సింహం రెడ్డి నేతృత్వంలో స్థానిక పార్టీ కార్యాలయం నుండి పురవీధుల వీధుల గుండా"తిరంగ యాత్ర" ర్యాలీగా నిర్వహించబడింది. యువతీ, యువకులు మరియు విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం, అంగడి బజార్‌లోని జెండా స్థంభం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు మండల నాయకులు గ్రామ నాయకులు వివిధ గ్రామాల శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు సైతం హాజరయ్యారు..

# సిపిఎస్ స్కూల్లో భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు



గుండాల ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక).

మండలంలోని సిపిఎస్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. పాఠశాల ప్రాంగణం సాంప్రదాయ అలంకరణలతో, పండుగ వాతావరణంతో కళకళలాడింది.తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి పరామర్శించిన

**-మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి.**



శివంపేట/తెలంగాణ పత్రిక 14

శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తల్లి ప్రమాదవశాత్తు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.వారి మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తిరుమల సువాసిని రెడ్డి,మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, నర్సాపూర్ సొసైటీ చైర్మన్ రాజు యాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్, రవి గౌడ్ మరియు మండల ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల దృశ్య జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-వీలడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-లో లెవల్ కాజ్ వే ల వద్ద ప్రజలు దాటకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తం-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 14:





నల్లగొండ జిల్లాలో వర్షాల కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదని, మూసి ప్రాజెక్టు గేట్లు ఎత్తిన కారణంగా జిల్లాలోని కేతేపల్లి, శాలిగౌరారం మండలాల్లోని ప్రభావిత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేశారు.భారీ వర్షాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలోని పరిస్థితులను జిల్లా కలెక్టర్ మంత్రికి తెలియజేస్తూ మూసి ప్రాజెక్ట్ 15 గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదలడం జరిగిందని దీనివల్ల భీమారం లో లెవెల్ కాజ్ వే బ్రిడ్జి పై నీరు పొంగి ప్రవహిస్తున్నందున అక్కడ ప్రజలు బ్రిడ్జిని దాటి వెళ్లే సాహసం చేయకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాక్టర్లను అడ్డంగా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు లేని కారణంగా పాఠశాలలకు సెలవు ప్రకటించే విషయం పై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, వర్షాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు.ఇందుకు రెవెన్యూ శాఖ మంత్రి స్పందిస్తూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి కనిష్ట స్థాయిలో నీటిని విడుదల చేయాలని, ఒకే సారి ఎక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తే కాలువ తెగిపోయేందుకు ఆస్కారం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నీటి నియంత్రణ చేయాలని చెప్పారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వర్షాల పై సమీక్షిస్తూ మరో రెండు, మూడు రోజులపాటు భారీ వర్షాలు రానున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సమస్యలుంటే కంట్రోల్ రూమ్ లోని టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1800 425 1442 కు తెలియజేయాలని కోరారు. లోతట్టు ప్రాంతాల వద్ద ప్రత్యేకించి లో లెవెల్ కాజ్ వే ల వద్ద ప్రజలు దాటి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.వర్షాలు కురుస్తున్నందున రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు.మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడ తాగునీటి పైప్ లైన్ లీకేజీ వంటివి ఏర్పడకుండా చూడాలన్నారు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ ఘాతం వల్ల పశువులు చనిపోకుండా, పొలాల వైపుకు పశువులు రాకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను వంగిపోయిన స్తంభాలు,వేలాడుతున్న వైర్లు ఉండకూడదని, ఉంటే వెంటనే వాటిని సరి చేయాలని, విద్యుత్ అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని చెప్పారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి 24 గంటలు అందుబాటులో ఉండాలని, వర్షాలు తగ్గిన తర్వాత సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.పంచాయతీ అధికారితో పాటు, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య లోపం లేకుండా చూడాలని ,ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు . జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో ముఖ్యమైన శాఖల అధికారులు వారి సిబ్బందికి విధులను ఏర్పాటు చేసి డ్యూటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లో లెవల్ కాజ్ వే ల వద్ద ప్రజలు దాటకుండా పోలీస్ సిబ్బందితో పాటు, పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వర్షాల కారణంగా ఎక్కడ ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కారక్టర్ తెలిపారు.అంతకుముందు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడచిన రెండు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో అనుకున్న దానికంటే ఎక్కువ వర్షం కురిసిందని, ఈరోజు, తిరిగి ఈ నెల 15 న కొన్ని జిల్లాలలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో ప్రజలకు సహాయక చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను ఎలాంటి నిధుల కొరతలేదని, ప్రతి జిల్లాకు కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఎక్కడైనా వర్షాల వల్ల రోడ్లు, విద్యుత్తు వంటి వాటికి అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించాలని, అంటువ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అవసరమైనచోట ఎస్ డి ఆర్ ఎఫ్ ,ఎన్ డి ఆర్ ఎఫ్ టీములు సిద్ధం చేసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు గురికాకుండా చూడాలని,లో లెవల్ కాజ్ వే ల వద్ద పోలీసు, ఇతర సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ఆయా జిల్లాల వారీగా తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలియజేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,సంబంధిత జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఎనిమిదేళ్ల సుదీర్ఘ పోరాటంలో చివరికి న్యాయమే గెలిచింది

**-మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ అనుచరులు**

వేములవాడ, ఆగస్టు,14, తెలంగాణ పత్రిక.



వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్ కు వేములవాడ న్యాయస్థానంలో భారీ ఊరట. ప్రజల కోసం పనిచేస్తే తప్పుడు కేసులు ఇరికించి.మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు పైశాచిక ఆనందం పొందాడు.నేడు శ్రీపాద ఎల్లంపల్లి ఫేస్-2 బ్లాస్టింగ్ కేసు కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు.వెన్నంటే నిలిచిన అనుచరులు, సహకరించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వెంకటేశ్ గౌడ్.ప్రజల సంక్షేమం కోసం పనిచేసినందుకు తప్పుడు కేసుల్లో జైలుపాలయ్యానని వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ కేసులో నేడు వేములవాడ సివిల్ కోర్ట్ న్యాయస్థానం తుది తీర్పు వెల్లడించింది. ఎనిమిదేళ్ల పాటు న్యాయ పోరాటం చేసి, కోర్టుల చుట్టూ తిరిగిన రంగు వెంకటేశ్ గౌడ్‌కు తాజాగా న్యాయస్థానం అనుకూల తీర్పు ఇచ్చింది. సరైన ఆధారాలు లేకపోవడంతో వేములవాడ సివిల్ కోర్టు న్యాయమూర్తి గురువారం కేసును కొట్టి వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ తీర్పుతో ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. 2017లో వేములవాడ ఎంపీపీగా పని చేసిన వెంకటేశ్ గౌడ్, ప్రజల అవసరాల దృష్ట్యా వట్టెంల-నమిలిగుండు పల్లి శివారులో ఉన్న ఎల్లంపల్లి శ్రీపాద ఫేస్-2 కాలువలోని వరద నీటిని విడుదల చేయించారు. అయితే దినిని జీర్ణించుకోలేకపోయిన అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, తన అధికారాన్ని ఉపయోగించి, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మావోయిస్టులపై పెట్టే కేసుల మాదిరిగా తనపై తప్పుడు కేసులు పెట్టించినట్టు వెంకటేశ్ గౌడ్ ఆరోపించారు. ఈ కేసుల నేపథ్యంగా 45 రోజులు అన్యాయంగా జైలులో గడిపిన ఆయన, తాను అనుభవించిన ఆవేదనను గుర్తుచేసుకున్నారు. "న్యాయవ్యవస్థపై నమ్మకం ఉండకపోతే ఈ రోజు ఈ తీర్పు నన్ను న్యాయంగా నిరూపించేది కాదు," అని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. తప్పుడు ఆరోపణల వల్ల తన కుటుంబానికి, ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ తీర్పుతో న్యాయమే గెలిచిందని ఆయన పేర్కొంటూ, వ్యక్తిగత కక్షలు రాజకీయాల్లో ఎలా ప్రజాసేవకులకు అడ్డంకులు సృష్టిస్తున్నాయో ఈ ఘటన ఉదాహరణ అని అన్నారు. బయటకు మచ్చలేని నాయకుడిగా చెలమణి అయ్యి పౌరసత్వ వివాదంలో దేశ అత్యున్నత న్యాయస్థానాలను, భారత చట్టాలను మోసగించిన మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు జైలు శిక్ష అనుభవించేల న్యాయస్థానాలు తీర్పులు ఇవ్వాలని అయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 8 ఏళ్ల సూదీర్ఘ న్యాయ పోరాటంలో తన వెన్నంటి ఉన్న అనుచరులు కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కి ఘన స్వాగతం పలికిన

**-బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు**

నల్లబెల్లి ఆగస్టు 14 తెలంగాణ పత్రిక



రుద్రగూడెంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కి ఘన స్వాగతం పలికిన బిఆర్ ఎస్ మండల పార్టీ నర్సంపేట పట్టణంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ ఆర్థిక, వైద్య, భారీ నీటి పారుదల శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు తిరిగి సిద్దిపేటకు వెళుతున్న క్రమంలో రుద్రగూడెం గ్రామం వద్ద బిఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు కి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి నల్లబెల్లి బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి , పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగచారి ,మాజీ జడ్పీటీసీ బానోతు హరినాథ్ సింగ్ , పాక్స్ వైస్ చైర్మన్ తక్కల్లపల్లి మోహన్ రావు ,మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ , క్లస్టర్ ఇంచార్జి ఇంగ్లీ శివాజీ , మామిండ్ల మోహన్ రెడ్డి పుల బొకే అందించి శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు ఘన తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# తొర్రూరు లో యూరియా కోసం రైతులు ధర్నా

- పట్టణ కేంద్రంలో రోడ్డుపై బైఠాయించిన రైతులు
- రైతుల పాలిట శాపంగా మారిన యూరియా కొరత
- పనులు వదిలిపెట్టి యూరియా కోసం పడిగాపులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు.

పాలకుర్తి, తొర్రూరు (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

యూరియా కోసం రైతులు రోడ్డెక్కిన సంఘటన గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు వదిలిపెట్టి యూరియా కోసం ఫర్టిలైజర్ షాపుల ముందు పడిగాపులు కాస్తున్నారు. దింతో ఆగ్రహనికి లోనైనా రైతులు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో జాతీయ రహదారిపై కిలో మీటర్ల మేర వాహనాల



రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దింతో అక్కడ కోద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.సంబంధిత అధికారులు , ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో అలవోకగా దొరికిన



యూరియా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రైతులను యూరియా కోసం ముప్పు తిప్పలు పెడుతున్నట్లు వారు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సకాలంలో రైతులకు యూరియా అందేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గుదల

రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రశంస.

కామారెడ్డి , ఆగస్టు 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా గత ఏడాది కాలంతో పోల్చితే ఈ ఏడాది మొదటి 7 నెలల కాలంలో, 41 రోడ్డు ప్రమాదాలు, 44 మరణాల తగ్గుదల నమోదైందనీ ప్రమాదాలు మరణాలు తగ్గడంతో తెలంగాణ డిజిపి జితేందర్ కామారెడ్డి జిల్లా ను ప్రశంసించారని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.ఁజిల్లాలో రహదారి భద్రతలో శు భసూచకమైన పురోగతన్నారు. గత ఎడారి కంటె ఈసారి 44 రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించినట్లు ఎస్పీ తెలిపారు.గత ఏడాది మొదటి ఏడు మాసాలలో 170 మరణాలు జరిగితే ఈసారి 129 కి తగ్గించమన్నారు. ప్రమాదాలు 315 జరిగితే కట్టుదిట్టమైన భద్రత చర్యలతో 135 కు తగ్గించామన్నారు. జిల్లా పోలీసులు రహదారి భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని, ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారని డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, అతివేగంగా ప్రయాణం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పోలీసులు ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలను



పాటించాలనే అవగాహన కల్పిస్తూ వారి ప్రాణాలను కాపాడడం తమ ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. రాష్ట్ర డిజిపి కామారెడ్డి జిల్లా రహదారి భద్రతా చర్యలతో సాధించిన విశేష ఫలితాలను అభినందించారు. ఎస్పీ జిల్లా పోలీసుల చర్యలు ఆదర్శనీయమని పోలీస్ డిజిపి ప్రశంసించారు. జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాలను కాపాడేందుకు జిల్లా పోలీసులు నిరంతర క్రుషి చేస్తున్నారని డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహన ప్రయాణం, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, అతివేగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు, బ్లాక్‌స్పాట్స్ గుర్తింపు, ప్రమాద ప్రాంతాల్లో ట్రాఫిక్ బోర్డులు, హెచ్చరిక సూచనలు, అవగాహన కార్యక్రమాలు నిరంతర పర్యవేక్షణ ఫలితంగా జిల్లాలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని జిల్లా ఎస్పి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి ఏడు నెలల్లో 44 మరణాలను తగ్గించామన్నారు . గత ఏడాది జూలై లో 19 రోడ్డు ప్రమాద మరణాలు కాగా ఈ ఏడాది 8 మరణాలు మాత్రమే జరిగాయన్నారు. కామారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న ఆకస్మిక వాహనాల తనిఖీ ద్వారా ఈ నెలలోఇప్పటివరకు 19 మంది అనుమానస్పదగా తిరుగుతున్న వ్యక్తులను పట్టుకోగ పాత నేరస్తులుగా గుర్తించి వారి వద్దనుండి 4 బైక్ లు గంజాయి, ఒక వ్యక్తి వద్ద నుండి కట్టర్ కూడా స్వాధీనం చేసుకున్నారు. 631 మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులను పట్టుకొని కేసులు చేయగా ఇందులో 9 మందికి 2 రోజుల జైలు శిక్ష , జరిమానా కోర్ట్ ద్వారా విధించరన్నారు. తప్పుడు, సరియగు వాహన నంబర్ లేకుండా ఉన్న 1740 వాహనాలను గుర్తించామని కొన్ని కేసులు పెట్టమన్నారు. పోలీసు శాఖ ద్వారా రోడ్డు ప్రమాదలను తగ్గించి మానవ ప్రాణాలను కాపాడాలని నిరంతర క్రుషి చేస్తున్నా ప్రజలలో మార్పు రావడం లేదన్నారు. ఇంకా రోడ్డు భద్రతా నియమాణాలను పాటించకుండా రోడ్డు ప్రమాదలలో మరణిస్తున్నారన్నారు .ఇకనైనా ప్రజలు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదలను తగ్గించాలని దీనికీ జిల్లా ప్రజలందరు సహకరించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత – ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం– విలువైన ప్రాణాలను కాపాడుకుందామన్నారు.

# స్వాతంత్రమా ?నీవు సాగుతున్నది ఎటువైపు ?

–మల్లెల రామనాథం భారత రాజ్యాంగం హక్కుల రక్షణ వేదిక కన్వీనర్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 14 ఆగస్ట్ ( తెలంగాణ పత్రిక)

ప్రజాస్వామ్యం వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఎందరో మహానుభావులు తమ ధన మాన ప్రాణాలను త్యాగం చేసి ప్రజలచేత ,ప్రజల కొరకు, ప్రజలనే పాలకులుగా ఎన్నుకొని ఈ సమాజంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర అన్ని రకాల అవకాశాలను అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందించుట ద్వారా ఈ దేశంలో సామాజిక న్యాయం సాధించడం కోసం దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేశారు .కానీ ఈ 78 సంవత్సరాల మన ప్రజాస్వామ్యం ప్రజల యొక్క కూడు గుడ్డ గూడు లాంటి కనీసపు సమస్యలను పరిష్కరించకపోగా పేదవారు మరింత పేదవారిగా ధనవంతులు మరింత ధనవంతులుగా మారిపోతున్నది.. ఓటుకున్న విలువను నాటు సారా గా మార్చి ఎన్నికల్లో – ఎన్నికలలో కంటున్నారు –అమాయక ప్రజలను కొంటున్నారు. లియజమాని చల్లే మేతకు అలవాటు పడ్డ పావురాలు "ఎగరడం "మర్చిపోయినట్లు ప్రభుత్వాలు వెదజల్లే రాయితీలకు అలవాటు పడ్డ ప్రజలు "ఎదగడం" మర్చిపోతున్నారు. రాజకీయ వ్యాపారాల కోసం, కాంట్రాక్టులకోసం, రాజకీయ ఆధిపత్యం కోసం ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు వారి వారి వ్యక్తిగత అవసరాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజల సమస్యలపై కనీస అవగాహన లేనివారు వడ్లకు బియ్యానికి తేడా తెలియని వారు రాజకీయాలను వ్యాపారంగా కోట్లు– నోట్లు –ఓట్లు –సీట్లుగా మార్చి ప్రజలను బిచ్చగాడుగా మారుస్తున్నారు . ప్రతినిత్యం ప్రజలతో కలిసి మెలసి వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారికి చట్టసభలలో స్థానం లేకుండా డబ్బుమయం చేస్తున్నారు. ఎన్నికలను వందల వేలకోట్ల ఖర్చుతో కూడుకున్నట్లుగా మారిస్తే క్రింది వర్గాల వారు, పేద వర్గాల వారు పేద ప్రజల పక్షాన నిలబడి కలబడేవారు అమ్మో ఎన్నికలా? సీట్ల ? అది మన వల్ల అయ్యే పనేనా అని ముందే భయపడి వెనకడుగు వేసి ఎన్నికల సమయంలో సీట్లు అడగకుండా చేసే కుట్ర ఈనాడు జరుగుతున్న ఎన్నికల తతంగములో కనిపిస్తున్నది. నేడు జైల్లో ఉండవలసిన వారు చట్టసభల్లో ఉంటున్నారు చట్టసభల్లో ఉండవలసిన వారు జైలలో మగ్గుతున్నారు ప్రాణాలు వదులుతున్నారు సంఘ వ్యతిరేక కార్యక్రమాలు ఎక్కువ చేసినవారే నేడు ఎన్నికల పోటీకి అర్హులు అనే దుర్మార్గపు పరిస్థితి దాపురించింది ఎన్నికల సంఘంపైన న్యాయవ్యవస్థ దేశ రక్షణ వ్యవస్థ పైన రాజకీయద్విక్యం పెరిగిపోయింది. ప్రజలకు ప్రజాస్వామ్యం మీద అసంతృప్తి రగిలిపోతున్నది. ఇది భవిష్యత్తు భారతదేశానికి పెద్ద ప్రమాదంగా మారే పరిస్థితిలు కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలను పరిష్కరించవలసిన పాలకులు లక్షలాది ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కులం అంటూ మతం అంటూ ప్రపంచంలో ఏ దేశంలో లేని దుర్మార్గపు అల్లకల్లోల పరిస్థితులు సృష్టిస్తూ ప్రజలకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. శత్రుదేశంపై యుద్ధం చేసి దేశ ప్రజల ప్రాణాలను రక్షించాల్సినటువంటి పాలకులు దేశ ప్రజల పైననే యుద్ధం చేస్తున్నారు. ప్రజల జీవించే హక్కును హరించి వేస్తున్నారు ప్రశ్నలేని జగత్తు ప్రశ్నార్థకం అన్నారు పెద్దలు కానీ నేడు ప్రశ్నిస్తే రాజద్రోహం దేశద్రోహం గా భావించి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ప్రభుత్వ రంగాలను జాతీయ



సంపదలను మొత్తం కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టి వారికి లక్షల కోట్ల సంపదను సమకూరుస్తున్నారు. ఇటువంటి ప్రమాదకర పరిస్థితిలో స్వాతంత్ర భారతదేశ ప్రయాణం ఆందోళన కలిగిస్తున్నది . ప్రజాస్వామ్యంలో ప్రతిమనిషి ప్రతిసంఘం రాజకీయంగా చైతన్యం కావలసిన అవసరం ఉన్నదని గ్రహించాలి. భారత రాజ్యాంగం మనకు అతి విలువైన ఓటు హక్కును ఇవ్వడమే గాక లిరహస్య ఓటింగ్లిఅనే ఆయుధాన్ని కూడా ఇచ్చింది .దాన్ని ఉపయోగించుకొని అన్ని వర్గాల ప్రజలకు చట్టసభల్లో అవకాశం ఉండే విధంగా రాజకీయ వ్యవస్థను నిర్మించుకోవాలి. ఓటుని చైతన్యంతో వేసుకొని లేక ఓటుని అమ్ముకొని బానిసలు అవుతారో ఆలోచించుకోండి అనిభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ తెలిపారు.కాబట్టి అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతం కావాలని తమకు సేవ చేసే వ్యక్తులను శక్తులను లిరహస్య ఓటింగ్ ద్వారా గెలిపించుకోవాలని తద్వారా ఈ దేశం ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలవడానికి లిసామాజిక న్యాయం కోసంలిఎన్నో ఆశలతో, ఆశయాలతో మన పూర్వీకులు సంపాదించి పెట్టిన మన ప్రజాస్వామ్య స్వాతంత్ర భారతం కలకాలం నిలవడానికి, చైతన్యవంతమైన ఆలోచన చేయవలసి యున్నది. అట్లు లేనిచో మన పరిస్థితి చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లులి అనే సామెత లాగా అవుతుంది ఈ దేశ ప్రజల పరిస్థితి .

# " శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముస్తాబైన ఆలయం"

– విద్యుద్దీపతో అందంగా ముస్తాబైన శ్రీకృష్ణలయం

ఎల్లారెడ్డి, ఆగస్టు14(తెలంగాణ పత్రిక):





శ్రీకృష్ణుడి జన్మాష్టమి జరుపుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది.దేవకీ వసుదేవులకు శ్రావణ మాసం కృష్ణ పక్షం అష్టమి తిథిన కంసుడి చెరసాలలో ఆయన జన్మించగా,ఆనాటి నుంచి కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ ఆలయాన్ని నిర్వాహకులు కృష్ణాష్టమి జరుపుకునేందుకు అందంగా అందంగా ముస్తాబు చేయడం జరిగింది.శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున బాలలకు కృష్ణుడిగా బాలికలకు గోపికలుగా వేషధారణ చేసి ఉట్ల వేడుకను జరుపుకుంటారు.అందనంత ఎత్తులో ఉట్టి కట్టి దాన్ని ఆనందోత్సాహల మధ్య కొడుతూ పండుగ చేసుకుంటారు.ఈ వేడుకల్లో యువకులు,పిల్లలు ఉత్సాహంగా పాల్గొంటారు.ఉట్టికొట్టిన వారికి బహుమతులను కూడా ప్రదానం చేస్తారు.ఆలయాల్లోనే కాకుండా ప్రతి ఇంట్లోనూ కృష్ణాష్టమిని జరుపుకుంటారు.మహిళలు వేకువజామునే లేచి తలస్నానం చేసి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి,బియ్యం పిండితో శ్రీకృష్ణుడు ఇంట్లోకి వస్తున్నట్లుగా పాద ముద్రలు వేస్తారు.పూజలు చేసి అటుకులు,పాలు,పెరుగు,మీగడ,వెన్నవంటి వాటిని నైవేద్యాలుగా సమర్పిస్తారు.

## కొండలరావు కుటుంబానికి పరామర్శించిన

–మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి.



శివంపేట/ తెలంగాణపత్రిక 13

మెదక్ జిల్లా.నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మరియు మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, శివంపేట మండల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సొసైటీ చైర్మన్ రాజు యాదవ్ మరియు ముఖ్య నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

–తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



శివంపేట/తెలంగాణ పత్రిక 13

.శివంపేట మండలం,పోతుల బోగూడ గ్రామంలో నిరుడి నర్సింలు తల్లి నీరుడి బాలమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,స్వామి గౌడ్,పందుల వెంకటేష్,గద్దె శ్రీకాంత్,గద్దె నెల్లూరు,వెంకటేష్,దుర్గయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి

–నర్సాపూర్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు.

శివంపేట/తెలంగాణ పత్రిక 13



శివంపేట మండల భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు నమస్కారం స్వర్గీయ కీర్తిశేషులు శ్రీ లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు నర్సాపూర్ లోని సాయి కంచర్ల ఫంక్షన్ హాల్ లో నాయకురాలు గౌరవనీయులు నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీ సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మరియు నర్సాపూర్ తాలూకాలోని మండల స్థాయిలో పదవ తరగతిలో టాపర్స్ వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని యువకులు,నాయకులు,కార్యకర్తలు,విద్యార్థిని,విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ కోరుతున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

### పలు వివాహ వేడుకలకు

# హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

-నూతన వధూవరులకు ఆశీస్సులు



తెలంగాణ పత్రిక. షాద్ నగర్

షాద్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ మరియు గృహప్రవేశ శుభకార్యాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, కొందుర్గు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కొందుర్గు మాజీ వైస్ ఎంపిపి రాజేశ్ పటేల్, జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కట్న రవీందర్, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, బీఎస్ సుధీర్, డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, మాజీ సర్పంచులు రెడ్డి నర్సింలు, గోపాల్ నాయక్, గౌస్, మాజీ ఎంపిటిసి మానయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే నాయకులు దర్గా రంచెంద్రయ్య, ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సాపగూడ మాజీ సర్పంచ్ గోవింద్, అశోక్, ఉప సర్పంచ్ శేఖర్, నర్సింలు గౌడ్, కృష్ణయ్య, శివకుమార్ గౌడ్, హరికీవన్, ప్రవీణ్, కోర రాజు, శ్రీను, సలీం, గాంధీ నగర్ అభిలాష్, కడాలా శ్రీశైలం, రాజు గౌడ్, గణేష్ గౌడ్, శ్రవణ్ గౌడ్, దినేష్ సాగర్, శివ చారి, గుట్ట రాజు, అన్వార్ రాజు, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ం

# దోమకొండలో ఘనంగా జరిగిన కృష్ణాష్టమి వేడుకలు



కామారెడ్డి ,ఆగస్టు 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు వెంకటేశ్వర ఆలయం తో పాటు వాసవి పబ్లిక్ స్కూల్ ఇతర పాఠశాలల్లో విద్యార్థులు గురువారం కృష్ణుని గోపికల వేషధారణలతో అందరినీ ఆకర్షించారు వాసవి పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన గోపికలు కృష్ణుని వేషధారణ విద్యార్థులను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవి బత్తిని రామచంద్రం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీనివాస ఎంటర్ ప్రైసెస్ ప్రింట్ గ్యాలరీ

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక):-

హయత్ నగర్ జాతీయ రహదారికి ఆనుకొని నీలాద్రి హాస్పటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస ఎంటర్ ప్రైసెస్ ప్రింట్ గ్యాలరీ ప్రారంభోత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అత్యాధునికతో పెయింట్ గ్యాలరీ ఏర్పాటు చేసిన మధుసూదన్ కి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించడం జరిగినది.అదేవిధంగా రానున్న రోజుల్లో వ్యాపార రంగంలో రాణించి మరిన్ని పెయింట్ గ్యాలరీలు ఏర్పాటు చేసే విధంగా ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,హయత్ నగర్ మణికంఠ బ్రాడ్బాండ్ ప్రోప్రేటర్ పాండాల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 79 ఏళ్ళు స్వాతంత్రానికి దేశాన్ని ప్రేమించుట మరవద్దు!

-కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,ఆగస్టు 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





స్వాతంత్ర్యం అనేది కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదు ఒక దేశం తన గౌరవం,గుర్తింపు దేశం తన గౌరవం,గుర్తింపు భవిష్యత్తుకు బలమైన పునాది రాజకీయ స్వేచ్ఛ ఇతరుల ఆధీనంలో కాకుండా దేశం తన చట్టాలు పాలన స్వయంగా నిర్ణయించుకునే స్వేచ్ఛ సంస్కృతిక పరిరక్షణ భాషా సాంప్రదాయాలు వారసత్వాన్ని కాపాడుకునే అవకాశం ఆర్థిక స్వావలంబన పరిశ్రమలు వాణిజ్యం తన ప్రయోజనాల కోసం వినియోగించుకునే హక్కుప్రజల్లో గర్వభావం,ఐక్యత,దేశభక్తి పెంపొందించడం,హక్కుల రక్షణ,ప్రజల స్వేచ్ఛ,సమానత్వం,న్యాయం కోసం తగిన చట్టాలను రూపొందించు కోవటం,విద్య సాంకేతికత,పరిశోధన వంటి రంగా ల్లో దేశం తన లక్ష్యాలను స్వయంగా నిర్ణయించుకోవడం,తరతరాల ప్రేరణ స్వాతంత్రం కోసం చేసిన త్యాగాలు,పోరాటాలు మనలో స్వేచ్ఛ విలువలను కాపాడుకునే స్ఫూర్తిని నింపుతాయి79 ఏళ్ల స్వాతంత్ర కాంక్ష నెరవేరిందా అంటే ప్రశ్నార్థకంగానే మిగిలింది దేశం పారిశ్రామికంగా వ్యవసాయకంగా సాంకేతికంగా ఎంతో వృద్ధి చెందిన అయితే అభివృద్ధి ఫలాలు అందని ప్రజలు కొకళ్ళు నేటికీ పేదరికం ఆకలి అవిద్య బాల కార్మిక వ్యవస్థ గృహాలు లేని పేదలు కనీస విద్య వైద్యం అందని ప్రజలు ఈ దేశంలో అడుగడుగునా చూపిస్తారు ఎందరో ప్రాణ త్యాగం చేసిన వారి ఆశయాలు అమలవుతున్నాయా తెల్లదొరల పారిపోయారు వారి ముసుగులో నల్ల దొరలు పరిపాలన చేస్తున్నారు నేటికి ఉపన్యాసాల్లో గంభీరపు వాగ్దానాలు ప్రసంగాలు తప్ప మరేది మిగలట్లేదు.ఈ సమస్యలకు మూలలను వెతుకటలో విఫలం అవుతున్నాం. అవినీతి,అలసత్వం,బంధుప్రీతి,కుల అభిమానం,మత అభిమానం పెరిగిపోయాయి. ఎగువమతులు తగ్గి దిగుమతులు పెరుగుతున్నాయి రాజకీయ జోక్యం పెరిగింది,మేధో వలసలు పెరుగుతున్నాయి అన్నిటికీ విరుగుడు మాటల్లో కాదు చేతల్లో దేశభక్తి చూపాలి త్యాగధనుల ఆశయాలు అమలుకు చైతన్యం అయిన యువత అవసరం. మత్తు వదిలి,దేశం లేనిది దేహం లేనట్లు దేహాన్ని ప్రేమించినట్లు దేశాన్ని ప్రేమించాలి.దేశం నాకు ఏమిచ్చిందని కాదు దేశానికి నేను ఏమి ఇచ్చాను అని ప్రశ్నించుకో

# బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

-నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద బీడీ కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక ఆగస్టు 14



జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద వీడియో కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..కేంద్ర కార్మిక శాఖ ద్వారా బీడీ కార్మికులు, లైమ్ స్టోన్ -డోలో మైట్ ఖనిజాల కార్మికులు, మైకా మైనింగ్ కార్మికులు, ఐరన్ ఓర్ , క్రోమ్ ఓర్ మైనింగ్ కార్మికులు, సినీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సిరిసిల్ల జిల్లా పరిధిలో బీడీ కార్మికుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 6 నెలల పాటు బీడీ కార్మికులుగా పని చేసిన వారు, వార్షిక ఆదాయం 1,20,000 లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉంటారని అన్నారు.నేషనల్ స్కాలర్ షిప్ క్రింద 1 నుంచి 4వ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, 5 నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు 1500, 9 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు 2 వేల రూపాయలు, ఇంటర్ పిల్లలకు 3 వేల రూపాయలు, డిగ్రీ, పిజి డిప్లమా కోర్సుల చదివే పిల్లలకు 6 వేల రూపాయలు, ఐటిఐ పాలిటెక్నిక్ చదివే పిల్లలకు 8 వేల రూపాయలు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చేసే పిల్లలకు 25 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందని అన్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఆగస్టు 31 లోపు,ఇంటర్ పై చదువు చదివి విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలందరూ ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తులు ఆగస్టు 31 లోపు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అర్హత గల బీడీ కార్మికుల పిల్లలందరూ జాతీయ స్కాలర్షిప్ పోర్టల్ నందు దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.ఇట్టి సమావేశంలో కేంద్ర ఉప సంక్షేమ కమిషనర్ సాగర్ ప్రధాన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్లు కేంద్ర సంక్షేమ ఆసుపత్రి డా.మహేందర్, డా.మధుకర్, డా.వెంకటేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్ జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్ అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రలోనే అత్యంత భయానకమైన చీకటి రోజు ఆగస్టు 14

-క్రూరత్వంతో, దారుణాలతో దేశ విభజన...విభజన గాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేము...

-ప్రపంచ చరిత్రలోనే అతి హింసాత్మక , అర్థరహిత విభజనతో మత ప్రాతిపదికన పాకిస్తాన్ అనే కొత్త దేశం ఏర్పడింది..

-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 14:




1947 ఆగస్టు 14 దేశ చరిత్రలో భయానికమైన , చీకటి రోజని దేశ విభజన గాయాన్ని ఎప్పటికీ మర్చి పోలేమని , బ్రిటిష్ వలస పాలకుల దుర్నీతి కారణంగా ప్రపంచంలోనే అతి పెద్ద హింసాత్మక , అర్థరహిత విభజనతో, క్రూరత్వంతో, దారుణాలతో మత ప్రాతిపదికన పాకిస్తాన్ అనే కొత్త దేశం ఏర్పడిందని , విభజన వల్ల జరిగిన హింస కారణంగా లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారని , ఎంతోమంది భరతమాత ముద్దుబిడ్డలు ప్రాణాలు కోల్పోయారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆగస్టు 14 విభజన గాయాల స్మృతి దినంను పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ నుండి బస్టాండ్ వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతి ఏటా ఆగస్టు 14న విభజన గాయాల సంస్మరణ దినం నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా విభజన సమయంలో ప్రజలు ఎన్నో కష్టనష్టాలు అనుభవించారని, ఎన్నో త్యాగాలు చేశారని వారందరిని గుర్తు చేసుకుంటూ 14న విభజన సంస్మరణ దినం జరుపుకుంటున్నామన్నారు. మతపరంగా విభజన కోరిన ముస్లింలు పాకిస్తాన్ స్వాతంత్ర దినోత్సవాన్ని ఆగస్టు 14న పాటిస్తున్నారన్నారు. శవాల విషాదాల పునాదిగా జరిగిన విభజన దేశ చరిత్రలో ఓ చీకటి రోజేనన్నారు. 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి లభించిన భారత స్వాతంత్రానికి సంబరాలు చేసుకోవాలో విభజన విష వలలో చిక్కిన అమాయక ప్రాణాలను చూసి దుఃఖించాలో తెలియని దుస్థితన్నారు. ప్రధానంగా దశాబ్దాల పాటు బ్రిటిష్ విదేశీ పాలనలో సర్వం కోల్పోయిన జాతిని మేల్కొని స్వాతంత్ర సాధించుకోవడం చారిత్రకమేనన్నారు. స్వరాజ్యం మాత్రం రక్తపుటడుగుల మీదనే వచ్చిందనేది సత్యమని , స్వాతంత్రం , దేశ విభజన రెండు ఏకకాలంలో జరిగాయని , విభజించి విచ్ఛిన్నం చేయాలనే దుర్బుద్ధితో అఖండ భారతాన్ని అశాస్త్రీయంగా భారత్, పాకిస్తాన్ గా విడగొట్టారని తెలిపారు. 1947 లో జరిగిన మన దేశ విభజన ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద హింసాత్మక , రక్తం ప్రవహించిన అర్థరహిత విభజనగా నిలిచిపోయిందన్నారు. మనం స్వాతంత్రం జరుపుకుంటున్నప్పటికీ భారతీయులందరి హృదయాల్లో ఇప్పటికీ గుచ్చుతున్న విభజన బాధను మనం మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లు బత్తుల లక్ష్మీనారాణ, మాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లు సియెచ్ నర్సింహరాజు ,రాపర్తి ప్రసాద్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, మహిళా మోర్చ అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , ఓబీసీ మోర్చ అధ్యక్షులు దులం కళ్యాణ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య ,మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ,జాడి బాల్ రెడ్డి ,కార్పొరేటర్ పవన్ కుమార్, కొలగని శ్రీనివాస్ ,, ఉప్పరపల్లి శ్రీనివాస్ , పొన్నాల రాము , కుమార్ , వరాల జ్యోతి , గాజుల స్వప్న తదితరులు పాల్గొన్నారు

# నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

-ప్రస్తుతం నీటి నిలువ, ఇన్ ఫ్లో తదితర అంశాలపై ఆరా

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 14



భారీ వర్ష సూచన నేపథ్యంలో గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టులో నీటి నిలువ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత ఉంది? అని నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం రెండు టీఎంసీలని ప్రస్తుతం 1.3 టీఎంసి నీళ్లు ఉన్నాయని ఎగువ నుంచి 400 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ఇలాగే కొనసాగితే పది రోజుల్లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుందని వారు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 13 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందని, ఎడమ కాలువ కింద 700 ఎకరాలు, కుడికాలువ కింద 12 వేలకు పైన ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు ఈ సందర్భంగా కలెక్టర్ డ్యామ్ గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమయంతో అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే ఎక్కువైన నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని సూచించారు ఇక్కడ జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈ ప్రశాంత్ కుమార్, నర్సింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com